
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 263, పేజీలు : 10+4 వెల : 8.00


ఇటలీ మొదటి మహిళా ప్రధానిగా జార్జియామెలోని
5లో
సునాక్‌కు 100 మంది ఎంపీల మద్దతు

## 75 వేల మందికి నియామక పత్రాలు



10 లక్షల పోస్టుల మేళాను ప్రారంభించిన ప్రధాని మోడీ

యువత ఉపాధికి చేపట్టిన చర్యల్లో ఇదొక మైలురాయి: ప్రధాని

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం 'రోజ్‌గార్ మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో భాగంగా 10లక్షల పోస్టులను భర్తీ చేస్తామని ప్రధాని ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 75 వేలమందికి ప్రధాని నియామక పత్రాలను ఎలక్ట్రానిక్ విధానంలో అందజేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రసంగించారు. ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో ఇదో కీలక మైలురాయి అని ప్రధాని అన్నారు. యువతకు అత్యధిక ఉద్యోగాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తోందని ప్రధాని అన్నారు. యువతను దేశానికి గొప్ప బలంగా తన ప్రభుత్వం భావిస్తుందన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించామని ప్రధాని తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద దేశంలోని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు పెద్ద కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రధాని గుర్తు చేశారు. కోటీ25 లక్షలమందికి స్కిల్ ఇండియా అభియాన్ కింద శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా స్వయం ఉపాధి కార్యక్రమాల్ని చేపట్టినట్లు ప్రధాని గుర్తు చేశారు. అంతర్జాతీయంగా పరిస్థితి ఏమాత్రం బాగా లేకున్నా, ఆ ప్రభావం మన దేశంపై పడకుండా పలు చర్యలు చేపట్టినట్లు ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామకపత్రాలు పంపించగా, ≫2



## నింగిలోకి మార్క్-3

ఒకేసారి 36 యుకె ఉపగ్రహాల ప్రయోగం

**ప్రపంచ అంతరిక్ష వాణిజ్యరంగంలోకి భారత్**

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

సాధారణంగా ఉదయం పూట సూర్యుడు ఉదయిస్తాడు. అయితే ఆదివారం అర్ధరాత్రి ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. భారత కాల మానం ప్రకారం 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు మన తెలుగునేల శ్రీహరికోట నుంచి అతి బరువైన ≫2

# నోటెత్తిన మునుగోడు!

మరో రూ. కోటి పట్టివేత

దీపావళి కోసం వచ్చిన వారిని పోలింగ్ దాకా నిలిపేస్తున్న నేతలు

ఇప్పటికే మద్యం, విందులతో ఆకర్షణ

నెలాఖరులో కెసిఆర్, నడ్డా సభలు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్22:** మునుగోడు ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రాజకీయ పార్టీలు ప్రత్యేక వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాయి. బూత్ స్థాయిలో ఓటర్లను ఆకర్శించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయి. ముఖ్య నాయకులతో సభలకుసన్నద్ధం కూడా అవుతున్నాయి. ఇప్పటికే మద్యం,డబ్బు,విందు వినోదాలతోమునుగోడు ఓటర్లను ఆకర్శించేందుకు కసరత్తు జరుగుతోంది. దీపావళి పండుగ తర్వాత పూర్తి స్థాయిలో హోరును పెంచనున్నారు. దీపావళి పండుగ కోసం ఇతర ప్రాంతాల నుంచి మునుగోడు నియోజకవర్గంలోని స్వగ్రామాలకు వచ్చే ప్రతి ఓటరును వీలైతే పోలింగ్ వరకు ఒక్కడే స్వగ్రామాల్లోనేఉండేలా ఒప్పించడం,కుదరకపోతే కచ్చితంగా పోలింగ్ రోజున వచ్చేలా అవసరమైన మొత్తాన్ని అందజేసి ఓటర్లను తమఆధీనంలోకి తెచ్చుకునేలక్ష్యంతో ప్రధాన పార్టీలు కదులుతున్నాయి. ఇప్పటికే కులాలవారీగా నియోజకవర్గం బయట, హైదరాబాద్‌లో ≫2

## నేటి నుంచి రాష్ట్రంలో రాహుల్ యాత్ర

375 కి.మీ. పర్యటన.. దీపావళి సందర్భంగా నాలుగు రోజులు బ్రేక్



**హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టి భారత్ జోడో యాత్ర ఆదివారం తెలంగాణలో అడుగుపెట్టనుంది. కర్నాటకలోకి రాయచూర్ నుంచి 23వ తేది ఉదయం తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా, గూడబెల్లూరులో అడుగుపెట్టనుంది. రాహుల్ భారత్ జోడో యాత్రను స్వాగతించేందుకు టిపిసిసి ఘనంగా ఏర్పాట్లు చేశారు. గూడబెల్లూరులో అల్పాహారం అనంతరం మధ్యాహ్నం బ్రేక్ తీసుకోనున్నారు. దీపావళి నిమిత్తం మూడు రోజులు పాటు ఈనెల 26వ తేది వరకు బ్రేక్ తీసుకున్నారు. అనంతరం 27వ తేది ఉదయం గూడబెల్లూరులో ప్రారంభం కానుంది. యాత్ర మక్తలు చేరుకుని తెలంగాణలో సుదీర్ఘంగా 16 రోజుల పాటు 19 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఏడు పార్లమెంటు స్థానాలలో పర్యటన సాగనుంది. 375 కిలోమీటర్ల మేరకు కొనసాగూతు నవంబర్ 7న మహారాష్ట్రంలోనప్రవేశిస్తుంది. 16 రోజుల యాత్రంలో దీపావళికి మూడు ≫2

# చేనేత జిఎస్టీ రద్దు చేయండి



ప్రధాన మంత్రికి కెటిఆర్ పోస్ట్ కార్డ్

అందరూ రాయాలని సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్22:** చేనేత కార్మికుల సమస్యలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకొచ్చేందుకు లక్షలాదిగా ఉత్తరాలు రాయాలని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో శనివారం తాను కూడా ప్రధాని నరేంద్రమోడీకి ఒక పోస్ట్ కార్డుని రాశారు. చేనేత కార్మికులకు సంబంధించిన పలు సమస్యలను తన పోస్ట్ కార్డులో ప్రస్తావించిన కెటిఆర్ ప్రధానంగా చేనేత వస్త్రాలు,చేనేత ఉత్పత్తులపై ఉన్న ≫2




# జీఎస్ఎల్వి మార్క్3 రాకెట్ ప్రయోగం ఎంతో ప్రత్యేకం

## భవిష్యత్‌లో భారత్ నుంచి మరిన్ని కమ్మర్షియల్ ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 22 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్ ప్రయోగం ఎంతో ప్రత్యేకత కలిగి ఉందని, ఇది ప్రతిష్టాత్మకమని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం అర్ధరాత్రి రాకెట్ ప్రయోగానికి ముందు సమీపంలోని సూళ్లూరుపేటలో ఉన్న శ్రీచెంగాళమ్మ ఆలయంలో ఆయన రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన అన్ని తరహా రాకెట్లలోనూ మార్క్3 అతిపెద్ద రాకెట్‌గా చెప్పారు. యూకేకు చెందిన వన్‌వెబ్ ఇండియా వారి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లనున్న జీఎస్ఎల్వీ మార్క్3ని ఎల్‌వీఎం3 ఎం2గా ప్రయోగిస్తున్నామన్నారు. ఈ తరహా రాకెట్‌ను 2004 నుంచి ఇస్రో అభివృద్ధి చేసిందని చెప్పారు. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ రాకెట్ల కన్నా భిన్నమైన మార్క్3 రాకెట్‌లో ఇప్పటికి జరిపిన నాలుగు ప్రయోగాలు సక్సెస్ సాధించాయని సోమనాథ్ గుర్తు చేశారు. అందులో చంద్రయాన్2 కూడా ఉందని ఆయన అన్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు జరిగే రాకెట్ ప్రయోగం ద్వారా ఒకేసారి 36 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నామని, ఇదే విధంగా మరో రాకెట్‌ను రూపొందించి వన్‌వెబ్ ఇండియా వారివే ఇంకో 36 ఉపగ్రహాలను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రయోగిస్తామని ఆయన చెప్పారు. కమర్షియల్ శాటిలైట్ల ప్రయోగాల వల్ల ఇస్రోకు ఏమాత్రం ఆదాయం వస్తోందని ప్రశ్నించగా, అది కమర్షియల్ అరేంజ్‌మెంట్ అంటూ నవ్వుతూ సమాధానం దాటవేశారు.

**వచ్చే నెలలోనే పీఎస్ఎల్వీ ప్రయోగం**

నవంబర్ నెలలో పీఎస్ఎల్వీ సీ-54 రాకెట్ ప్రయోగం షార్ నుంచి జరుపుతున్నామని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఈ రాకెట్ ద్వారా నావిగేషన్ అవసరాల కోసం ఓషన్ శాట్-3 ఉపగ్రహంతో పాటు భూటాన్, ఇస్రో సంయుక్తంగా తయారు చేసిన ఇంకో ఉపగ్రహం, మరో నాలుగు కమర్షియల్ శాటిలైట్లను ప్రయోగిస్తున్నట్లు ఆయన చెప్పారు. పీఎస్ఎల్వీ రాకెట్‌కు సంబంధించి షార్‌లో చివరి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్‌లో ఎస్ఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం ఉంటుందని సోమనాథ్ చెప్పారు. ఇటీవల ప్రయోగించిన తొలి ఎస్ఎస్ఎల్వీ ఆశించిన విధంగా విజయవంతం కాలేదని, ఇదే తరహా మరో రాకెట్‌ను రూపొందించి డిసెంబర్‌లో ప్రయోగిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో అతిపెద్ద ప్రయోగాలకు, కమర్షియల్ లాభాలకు జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్ ప్రయోగపడుతుందని, చంద్రయాన్-3, మానవ రహిత, మానవ సహిత గగన్‌యాన్‌ల ప్రయోగానికి ఈ తరహా రాకెట్లనే ఉపయోగిస్తామన్నారు. అయితే ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగానికి మాత్రం పీఎస్ఎల్వీ రాకెట్‌ను ఎంచుకున్నట్లు ఇస్రో ఛైర్మన్ తెలిపారు.



సూళ్లూరుపేటలో శ్రీచెంగాళమ్మకు పూజలు చేస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

## కాంగ్రెస్‌లో మళ్లీ కోమటిరెడ్డి
# వెంకటరెడ్డి కల్లోలం

### ఓడిపోయే సీటు ప్రచారం ఎందుకు?

### ఇక రాజకీయాలు చాలు అంటూ వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌లో ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యవహారం తలనొప్పిగా మారింది. స్టార్‌క్యాంపెయినర్‌గా ఉన్న ఆయన ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ పెద్దలకు తలనొప్పి వ్యవహారంగా మారింది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ప్రచారానికి వెళ్తారని ఆశించినప్పటికీ, ఆయన ప్రచారానికి వెళ్లకపోగా విదేశాలకు వెళ్లడం అక్కడ ఆయన వ్యాఖ్యలు మరోసారి పార్టీకి తలనొప్పిగా మారాయన్నారు. ఇప్పటికే శుక్రవారం ఎంపి కోమటిరెడ్డివెంకటరెడ్డి ఆడియోకలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఆడియో దూమారం చల్లారకుండానే ఆస్ట్రేలియాలో చేసిన వ్యాఖ్యలు మరోసారి వివాదాస్పదం అవుతున్నాయి. ఆస్ట్రేలియాలో ఎన్ఆర్ఐలతో వెంకటరెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు. మునుగోడులో నేను ప్రచారం చేస్తే ఓట్లు పెరుగుతాయి. కానీ కాంగ్రెస్ పార్టీ గెలవదు. ఓడిపోయే సీటుకు ప్రచారం ఎందుకు? పాదయాత్ర చేద్దామనుకున్నా కానీ పార్టీలో ఒక్కొక్కరిది ఒక్కో గ్రూప్. మునుగోడులో రెండు అధికార పార్టీలు కొట్లాడుతున్నప్పుడు మనమేం చేయగలం అన్నారు. నేను 25 యేళ్లుగా రాజకీయాల్లో ఉండి తెలంగాణ కోసం పోరాటం చేశానన్నారు. వరుసుగా వెంకటరెడ్డి చేస్తున్న పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ఈ విషయంపై పార్టీలో కొందరు నేతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తక్షణమే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# నోటెత్తిన మునుగోడు!

≫ ఉన్న కుటుంబాలకు దీపావళి క్రాకర్స్, ప్రత్యేక గిఫ్ట్ బాక్సులు వంటి తాయిలాలను అందిస్తున్నాయి. పండుగ తర్వాత ప్రత్యేక వ్యూహంతో బూత్ స్థాయిలోనే ఓటర్లను ఆకర్షించే విధంగా వ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. ప్రతి బూత్ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు. వారు ఎవరు చెబితే వింటారు. వారికి ఏం కావాలి. వారికున్న అవసరాలేంటీ? ఎలా తమ వైపునకు తిప్పుకోవాలన్న దానిపై ఇప్పటికే వ్యూహాలు సిద్ధం చేసుకున్నాయి. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో బూత్ స్థాయిలో మరింత పకడ్బందీ ప్రణాళికతో డబ్బు పంపిణీ చేసి తమ వైపు తిప్పుకునేలా స్కెచ్ వేస్తున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలకు చెందిన డబ్బు క్షేత్ర స్థాయికి చేరిపోయింది. ఇంకొంత డబ్బు ఎలా చేరవేయడం అన్న విషయలో ఆలోచనలు చేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రధాన పార్టీలు బూత్‌లవారీగా నియమితులైన ఇన్‌చార్జీలకే ఆ పనుల బాధ్యతలను అప్పగించాయి.

ఈ నెలాఖరులో బారీ ఎత్తున బహిరంగ సభలు, రోడ్‌షోల నిర్వహణకు అన్ని పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. ఈ నెల 30న సిఎం కెసిఆర్ బహిరంగ సభను నిర్వహించేలా టిఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే కెటిఆర్, హరీశ్‌రావుల రోడ్‌షోలను భారీగా నిర్వహించింది. బిజెపి కూడా ఈనెల 29వ తేదీన లేదంటే 31వ తేదీన అమిత్‌షా లేదా జేపీ నడ్డాతో బహిరంగ సభ నిర్వహించేలా కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ కూడా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వంటి నేతలతో బహిరంగ సభకు ప్లాన్ చేస్తోంది. మొత్తానికి అన్ని పార్టీలకు చెందిదిన ముఖ్య నాయకులు మొదలుకొని కింది స్థాయి నాయకులంతా మునుగోడులోనే మోహరించనున్నారు. కాగా, హైదరాబాద్ శివార్లలోని రోటరీ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. రెండు కార్లలో తరలిస్తున్న రూ.కోటీ నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నగదును పోలీసులు సీజ్ చేశారు. నగదును తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ నగదును మునుగోడు ఉప ఎన్నిక కోసం తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కోమటిరెడ్డి సుమంత్‌రెడ్డి, కోమటిరెడ్డి పవన్‌రెడ్డి వద్దకు డబ్బు తీసుకెళ్తున్నట్లు పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులు పేర్కొన్నారు. కోకాపేట వాసి సునీల్‌రెడ్డి నుంచి రూ.కోటీ తీసుకెళ్తున్నట్లు ఒప్పుకున్నారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ నియోజకవర్గానికి వెళ్లే దారుల్లో పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగదు తరలిస్తున్న వ్యక్తులను దేవరాజు, శ్రీకాంత్, విజయ్‌కుమార్, నాగేశ్, దాసరి లూథర్‌గా పోలీసులు గుర్తించారు.

# నేటి నుంచి రాష్ట్రంలో రాహుల్ యాత్ర

≫ రోజులు, నవంబర్ 4న ఒక రోజు సాధారణ బ్రేక్ తీసుకున్నారు. 12 రోజుల పాటు జనజీవన స్రవంతితో ముందుకు సాగనుంది. కొన్ని ప్రాంతాలల్లో కార్నర్ మీటింగ్, మరికొన్ని ప్రాంతాలలో ఉదయపు అల్పాహారం, మరికొన్ని ప్రాంతాలలో నైట్‌హాల్ట్‌లు చేస్తూ రాహుల్‌గాంధీ 20 నుంచి 25 కిలోమీటర్ల మేరకు పాదయాత్రతో ముందుకు సాగనున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో బోయినపల్లిలో ఒక రోజు నైట్ హాల్ట్ చేయనుండగా, నెక్లెస్ రోడ్డులో కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. తెలంగాణలో మక్తల్ అడుగుపెట్టి నారాయణఖేడ్, దేవకద్ర, మహబూబ్‌నగర్ మీదుగా చివరికి సంగారెడ్డి క్రాస్‌రోడ్డు, జోగిపేట, పెద్దశంకరంపేట, మద్నూర్‌లో తెలంగాణగా ముగియనుంది. ఈ యాత్రలో మేధావులు, వివిధ సంఘాల నాయకులు, మత పెద్దలు, ప్రముఖ రంగాల నిపుణులు భేట్టి కానున్నారు.

భారతజాతి సమైక్యత నినాదంతో తెలంగాణలో అడుగుపెడుతున్న రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు టిపిసిసి విస్తృత ఏర్పాట్లు చేయనుంది. పలు బృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కార్నర్ సమావేశాలతో పాటు పాదయాత్రలో అనుసరించాల్సిన విధి విధానాలతో పాటు రూట్ మ్యాప్‌పై పిసిస ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. సీనియర్ నేతలు సారధ్యం వహించనున్న ఈ 10 కమిటీలతో పాదయాత్ర పొడవునా యాత్రను సమన్వయం చేసుకుంటూ రాహుల్‌గాంధీతో కలిసి నడవనున్నారు. రాహుల్ కవాతును విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధం చేస్తున్నారు.

# జీఎస్టీ రద్దు చేయండి

≫ ఐదు శాతం జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తన స్వహస్తాలతో రాసిన ఈ పోస్టు కార్డును ప్రధానమంత్రి కార్యాలయానికి పంపనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ చేనేత కార్మికులకు సంబంధించిన పలు అంశాలను ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఇప్పటికే చేనేత కార్మికులకు సంబంధించిన సమస్యలను అనేక సందర్భాలలో వివిధ వేదికల ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లానన్న కెటిఆర్, వాటిపై కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సమస్యలపై ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు తాను పలుమార్లు ప్రధానమంత్రికి స్వయంగా ఉత్తరాలు రాసిన విషయాన్ని ఈ సందర్భంగా కెటిఆర్ ప్రస్తావించారు. చేనేత కార్మికులకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం, అవి చాలవన్నట్లు దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా చేనేత ఉత్పత్తులపై పన్ను వేసిందని విమర్శించారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో అత్యంత కీలక ఉద్యమ సాధనంగా జాతిని ఏకతాటిపై నడిపించిన చేనేత వస్త్రాలపై పన్ను వేసిన తొలి ప్రధాని మోడీనే అన్నారు. ఒకవైపు స్వదేశీ మంత్రం, ఆత్మ నిర్భర్ భారత్, గాంధీ మహాత్ముని సూత్రాలను వల్లే వేసే కేంద్ర ప్రభుత్వం... తన విధానాల్లో మాత్రం ఆ స్ఫూర్తికి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తుందన్నారు.

ఈ మేరకు ప్రగతి భవన్ నుంచి చేనేత కార్మికుల పక్షాన పోస్ట్ కార్డును రాశారు. రాష్ట్రంలో చేనేత కార్మికులు అందరితో పాటు చేనేత కార్మికులు వారి ఉత్పత్తులపట్ల ప్రేమకలిగిన ప్రతిఒక్కరూ ఈపోస్ట్‌కార్డు ఉద్యమంలో భాగస్వాములు కావాలని తద్వారా నోరులేని నేత కార్మికుల బాధల్ని ప్రధానమంత్రి కార్యాలయానికి తెలియజేయాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.




తెలంగాణ ఎంఎయుడి విభాగానికి గ్రీన్ చాంపియన్ అవార్డు ప్రదానం చేస్తున్న దృశ్యం

# నింగిలోకి మార్క్-3

≫ ఉపగ్రహ వాహక ప్రయోగ నౌక అంతరిక్షానికి దూసుకెళ్లింది. షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి శాస్త్రవేత్తలు దీన్ని ప్రయోగించారు. సరిగ్గా 24 గంటల కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా పూర్తి చేసుకుంది. ప్రపంచ వాణిజ్య తీరాలకు భారత్ విజయగర్వంతో మెరిసిపోయేలా ఈ రాకెట్ ప్రయాణం కొనసాగింది. భూమికి 601 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో లండన్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ వారి 36 కమ్యూనికేషన్ ఉపగ్రహాలను 20 నిమిషాల వ్యవధిలో ప్రవేశపెట్టింది. ఈ దృశ్యాలను హిందూ మహాసముద్రంలో మన శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ స్టేషన్లకు సంకేతాలు అందాయి. అక్కడి నుంచి ఈ ప్రయోగాన్ని ఉత్కంఠగా వీక్షించిన ఇస్రో పెద్దలకు సమాచారం అందించారు. దీనితో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అమెరికా, రష్యా, చైనా దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా సరికొత్త ఘటనలో మైలురాయిని చేరుకుంది.

బ్రిటన్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ ఇప్పటికి 13 ప్రయోగాలు వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాల ద్వారా చేపట్టింది. ఈ 14వ ప్రయోగం కోసం మన రాకెట్‌ను ఎంచుకుంది. శ్రీహరికోటలో గత కొన్నిరోజులుగా జీఎస్ఎల్వీ మార్క్3 రాకెట్ నిర్మాణం కోసం, ఉపగ్రహాల అనుసంధానం కోసం శాస్త్రవేత్తలు నిర్విరామంగా పనిచేశారు. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్‌తో ఇస్రోకు ఒప్పందం కుదిరిన తర్వాత వన్‌వెబ్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీతో ఉపగ్రహాలను ప్రయోగించడానికి చురుగ్గా వ్యవహరించి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ వన్‌వెబ్ కంపెనీతో భారత్‌కు చెందిన భారతి ఎంటర్‌ప్రైజస్ సంస్థకు సంబంధం ఉంది. మన దేశ వనరాలకు కూడా ఈ ఉపగ్రహాల కమ్యూనికేషన్ వ్యవస్థ ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. పైగా వచ్చే మూడు నెలల్లోనే ఇటువంటి మరో రాకెట్‌ను నిర్మించుకొని ఇదే రీతిలో కేయూ కేప బాండ్ల వ్యవస్థ కలిగిన మరో 36 ఉపగ్రహాలను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించడానికి అప్పుడే ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఈ ప్రయోగ విజయానికి ముందు ఇస్రో ఛైర్మన్, భారతి ఎంటర్‌ప్రైజస్ ఛైర్మన్, న్యూస్పేస్ ఇండియా ఛైర్మన్‌లు దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వీరంతా షార్‌లోనే ఉండి రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా వీక్షించారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రెండురోజులుగా శ్రీహరికోటలోనే ఉంది. జీఎస్ఎల్వీ మార్క్3 (ఎల్‌వీఎం3, ఎం-2) రాకెట్ ప్రయోగానికి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై శ్రీహరికోట నుంచి జరిగేవన్నీ ప్రతిష్టాత్మక ప్రయోగాలే అని, ఇస్రో వాణిజ్య ఒప్పందాలలో భాగంగా మరింత ముందుకు దూసుకుపోయే అవకాశం కలిగిందన్నారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో అర్ధరాత్రి దాకా మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు ఈసా శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్, వన్‌వెబ్ కంపెనీ నిర్వాహకులు రాకెట్ విజయాన్ని ఆకాంక్షించారు. ఉత్కంఠ భరితంగా దీని గమనాన్ని వీక్షించారు. అక్కడికి కొంచెం దూరంలోనే షార్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీక్షకుల గ్యాలరీ నుంచి వేలమంది చిన్నాపెద్దలు ఈ అతిపెద్ద రాకెట్ గమనాన్ని దగ్గరగా తిలకించారు. ఒకేసారి 400 టన్నుల ఘన ఇంధనంతో కూడిన రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు అంటుకొని రాకెట్ దట్టమైన చీకట్లను చీల్చుకుంటూ ఆకాశం వైపు దూసుకెళ్లిన ఘటన కనులారా వీక్షించారు. ఈ మొదటిదశ తర్వాత 110 టన్నుల బరువు ఉన్న ద్రవ ఇంధన దశ అంటుకుంది. ఆ తర్వాత 25 టన్నుల బరువు ఉన్న క్రయో ఇంధన దశ అంటుకొని రాకెట్‌ను దమ్యం వైపు నడిపించింది. మొదటి ఉపగ్రహం1185 సెకన్లకు అంతరిక్షంలో ప్రవేశించగా, అనంతరం వెనువెంటనే మరో 35 ఉపగ్రహాలు కక్ష్యను చేరాయి. ఈ రాకెట్ ప్రయోగాన్ని ఇస్రోకు చెందిన వివిధ కేంద్రాల డైరెక్టర్లు, రాకెట్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు మిషన్ డైరెక్టర్ వి.భాస్కర్, వెహికల్ డైరెక్టర్ నారాయణన్, వీఎస్ఎస్‌సీ డైరెక్టర్ కున్నికృష్ణన్ నాయర్, ఐపీఆర్‌సీ డైరెక్టర్ బద్రి నారాయణమూర్తి తదితరులతో పాటు జీఎస్ఎల్వీ మార్క్3 నిర్మాణంలో మొదటి నుంచి భాగం పంచుకున్న మాజీ ఇస్రో ఛైర్మన్లు డాక్టర్ కె.రాధాకృష్ణన్, ఎఎస్ కిరణ్‌కుమార్, కె.శివన్‌లు ప్రత్యేకంగా హాజరయ్యారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 486497
2nd Prize Rs.7000/- 66559
3rd Prize Rs.3500/-
12641 13833 21617 31091 59123
64662 73288 75433 77428 95083
4th Prize Rs.200/-
2450 2887 4026 4204 4311 4890 5196
7006 7957 8651
5th Prize Rs.100/-
1056 2314 5059 5451 5553 6281 6564
6874 8838 9373
6th Prize Rs.50/-
0034 2165 3397 4632 6518 8085 9339
0111 2194 3444 4718 6579 8092 9360
0157 2206 3587 4736 6585 8216 9393
0400 2350 3606 5133 6629 8277 9402
0420 2481 3614 5589 6787 8421 9429
0460 2540 3647 5851 7005 8501 9578
0893 2546 3662 5863 7046 8557 9599
0906 2551 3769 5882 7221 8562 9638
1183 2665 3809 5951 7365 8566 9662
1208 2687 3868 6122 7375 8704 9909
1291 2746 3948 6175 7538 8861
1584 2752 3954 6255 7665 8893
1732 2761 4059 6271 7762 8922
1754 2931 4260 6344 7988 9148
1973 3053 4417 6483 8063 9256

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 857271
2nd Prize Rs.7000/- 59748
3rd Prize Rs.3500/-
05365 33676 52871 68278 71718
81864 82837 84203 86292 88935
4th Prize Rs.200/-
0662 0809 1546 1673 4382 5010 5212
6139 7452 8640
5th Prize Rs.100/-
0700 1428 1801 2816 4196 6485 6631
8997 9083 9883
6th Prize Rs.50/-
0110 1637 2752 4287 5845 7734 9155
0144 1762 3112 4302 5854 7833 9370
0186 1825 3233 4587 6003 7871 9497
0266 1866 3235 4657 6121 7952 9592
0318 1902 3344 4804 6127 7956 9678
0325 1969 3520 4836 6387 8009 9701
0513 2072 3556 4915 6395 8150 9734
0581 2144 3607 4936 6439 8513 9835
0636 2255 3744 5554 6500 8525 9930
0644 2291 3910 5601 6608 8584 9964
0854 2295 3929 5649 6839 8714
0895 2308 3997 5687 6999 8772
1269 2458 4040 5770 7274 8815
1486 2578 4180 5784 7321 8854
1498 2715 4218 5797 7509 8877

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:22/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 173825
2nd Prize Rs.7000/- 36470
3rd Prize Rs.3500/-
03338 13429 22504 28241 47631
53418 58812 64370 73764 99815
4th Prize Rs.200/-
0175 1000 3377 4134 4360 4415 5839
7266 8154 8187
5th Prize Rs.100/-
0853 1452 4465 4574 5543 5637 6222
7018 8338 8550
6th Prize Rs.50/-
0049 1545 3096 4585 6216 7608 9161
0397 1653 3104 4704 6289 7693 9210
0422 1668 3230 4864 6318 7836 9211
0610 1777 3324 4903 6376 7918 9454
0650 1859 3348 5020 6416 7935 9472
0666 1883 3433 5034 6555 8181 9506
0729 1906 3518 5278 6609 8399 9774
0792 2178 3886 5286 6693 8554 9777
1011 2187 3905 5357 6909 8634 9787
1120 2212 3991 5423 7250 8765 9956
1140 2710 4096 5503 7325 8807
1301 2978 4163 5739 7366 8821
1460 2986 4221 5794 7428 8903
1505 3038 4225 5909 7472 8997
1507 3043 4305 5960 7587 9128

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 785184
2nd Prize Rs.7000/- 21782
3rd Prize Rs.3500/-
11304 16636 25663 37629 45204
48447 72300 76917 83334 90152
4th Prize Rs.200/-
0919 0974 1161 1675 2533 2887 6256
7497 9320 9683
5th Prize Rs.100/-
0523 1531 2468 5782 6446 7270 8216
8589 8647 9821
6th Prize Rs.50/-
0010 2231 3722 5021 5999 7463 9326
0034 2305 3808 5066 6074 7480 9415
0119 2408 3813 5077 6080 7518 9541
0183 2530 4069 5109 6264 7775 9568
0411 2692 4323 5170 6335 7919 9779
0469 2858 4424 5207 6363 8206 9791
0554 2999 4475 5345 6412 8304 9806
0941 3130 4505 5362 6435 8306 9923
1087 3219 4606 5457 6477 8324 9960
1212 3550 4607 5475 6574 8488 9991
1325 3555 4755 5527 6867 8588
1363 3598 4756 5538 7032 8854
1648 3642 4789 5748 7156 8911
1660 3652 4858 5844 7356 8975
1818 3657 4960 5992 7362 9322

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 375346
2nd Prize Rs.7000/- 12738
3rd Prize Rs.3500/-
04023 05590 10181 37080 44002
47141 68286 73375 79020 85738
4th Prize Rs.200/-
0037 2509 3398 4336 4631 5113 5290
7943 8273 8287
5th Prize Rs.100/-
0259 0696 1880 2361 3353 4379 4856
6035 6942 9175
6th Prize Rs.50/-
0097 1048 2529 4637 6509 8099 9468
0177 1117 2583 4640 6590 8261 9500
0211 1136 2612 5093 6600 8514 9513
0224 1289 2623 5196 6761 8516 9555
0257 1510 2805 5304 6915 8655 9580
0287 1535 2825 5311 6928 8664 9589
0339 1576 2971 5549 7061 8758 9678
0382 1610 3126 5825 7158 8931 9684
0479 1656 3531 5860 7210 9058 9924
0525 1709 3660 6114 7257 9060 9926
0723 1992 3663 6127 7469 9070
0799 2107 3847 6266 7490 9264
0880 2196 3938 6386 7909 9273
0913 2225 4141 6436 8002 9323
0988 2380 4542 6474 8088 9390

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 299568
2nd Prize Rs.7000/- 25275
3rd Prize Rs.3500/-
07987 22679 23995 29526 36039
36323 51493 55593 60670 77271
4th Prize Rs.200/-
0362 0455 0813 1926 3068 5342 6558
8049 8863 9941
5th Prize Rs.100/-
0027 1741 2157 2786 5132 6327 7258
8184 8729 8797
6th Prize Rs.50/-
0074 1419 2858 4634 5933 7024 9166
0136 1453 2967 4771 5982 7176 9275
0137 1745 3006 4991 6062 7246 9573
0253 1760 3024 5058 6088 8155 9681
0416 1829 3033 5102 6197 8156 9774
0488 1954 3113 5141 6199 8541 9777
0506 2006 3145 5276 6259 8573 9840
0566 2185 3217 5389 6271 8650 9916
0580 2374 3259 5423 6288 8652 9967
0680 2414 3659 5459 6333 8671 9981
0839 2436 3708 5515 6512 8759
0965 2440 3959 5541 6534 8858
0991 2478 4243 5587 6680 8915
1128 2534 4250 5888 6779 9053
1351 2678 4302 5891 6829 9063

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 252316
2nd Prize Rs.7000/- 31014
3rd Prize Rs.3500/-
15138 16421 19476 33223 35209
37093 49826 54256 67023 99951
4th Prize Rs.200/-
1314 2397 3308 5595 6508 6962 7478
8009 9699 9865
5th Prize Rs.100/-
0429 0982 2259 3402 7168 7980 8386
8698 8734 9507
6th Prize Rs.50/-
0050 1619 3013 4792 6023 7737 9165
0292 1630 3062 4793 6110 7743 9176
0358 1665 3158 4806 6240 7787 9244
0921 1821 3207 4819 6521 7850 9247
0929 1887 3438 4897 6530 8439 9253
0956 2002 3625 4924 6578 8556 9526
1036 2012 3835 4943 6642 8661 9628
1099 2115 3948 5030 6948 8665 9696
1294 2337 4147 5218 6983 8779 9703
1351 2434 4175 5224 7199 8807 9750
1383 2471 4272 5282 7237 8891
1445 2522 4338 5483 7396 8960
1488 2528 4591 5519 7490 8993
1504 2635 4727 5525 7557 9044
1537 2993 4751 5723 7584 9139

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 751411
2nd Prize Rs.7000/- 63955
3rd Prize Rs.3500/-
06933 13456 33419 36696 56237
59860 67107 70013 78659 89508
4th Prize Rs.200/-
2148 2622 3927 4397 5745 6233 6794
7134 8477 9043
5th Prize Rs.100/-
0322 0810 1521 1605 1925 2175 4184
7353 7729 9053
6th Prize Rs.50/-
0214 1742 3401 4329 5758 6839 9064
0543 2030 3487 4367 5819 6863 9127
0678 2058 3489 4399 5884 6874 9175
0701 2425 3528 4556 5979 7069 9250
0725 2591 3608 4584 6292 7106 9328
0819 2780 3663 4646 6317 7295 9489
0868 2795 3673 4647 6335 7640 9728
0970 2921 3688 4771 6392 7891 9795
0992 3007 3824 5080 6442 8344 9825
1036 3009 3946 5092 6447 8412 9968
1064 3024 4090 5118 6517 8588
1071 3084 4210 5426 6617 8597
1210 3128 4279 5432 6618 8705
1548 3190 4302 5565 6619 8938
1568 3196 4322 5597 6754 8975

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 384838
2nd Prize Rs.7000/- 74604
3rd Prize Rs.3500/-
02688 09481 17781 25449 30882
37016 91181 92239 94572 98397
4th Prize Rs.200/-
1246 2487 2598 3165 4057 4619 5141
5290 6159 6861
5th Prize Rs.100/-
0381 1015 1335 1369 2633 4531 4728
5206 6851 7536
6th Prize Rs.50/-
0096 2294 3880 4864 6617 7520 8967
0165 2438 4019 4924 6658 7676 9061
0349 2509 4080 5171 6689 7844 9284
0355 2596 4084 5202 6782 7852 9313
0471 2609 4143 5240 6901 7880 9489
0520 2641 4230 5241 6908 7914 9495
1030 2950 4254 5666 7061 8058 9809
1324 3085 4284 5679 7116 8106 9816
1381 3261 4297 5730 7153 8113 9838
1450 3422 4425 5931 7323 8293 9977
1597 3570 4495 6104 7338 8302
1718 3610 4516 6140 7433 8357
1823 3776 4655 6436 7441 8364
1964 3838 4662 6505 7446 8486
2217 3861 4666 6587 7455 8857

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 936729
2nd Prize Rs.7000/- 67946
3rd Prize Rs.3500/-
05406 10400 16908 29645 35199
49433 58378 66015 81224 98965
4th Prize Rs.200/-
0018 0269 1280 2641 4260 5707 5763
6150 7110 9126
5th Prize Rs.100/-
4099 4191 5272 5661 6145 6680 7710
8357 8598 9599
6th Prize Rs.50/-
0030 1818 3366 4588 5828 7319 9047
0036 1827 3389 4594 5972 7575 9129
0159 1902 3450 4612 6055 7599 9161
1036 2123 3498 4681 6212 7717 9602
1065 2455 3556 4843 6230 7747 9635
1112 2462 3695 4879 6284 7837 9646
1143 2618 3791 4884 6395 7941 9844
1164 2650 3868 5045 6477 7961 9859
1273 2663 3941 5159 6560 8122 9909
1308 2753 3971 5242 6876 8160 9924
1321 2899 4043 5288 6906 8334
1518 2940 4108 5364 7146 8728
1599 3108 4185 5407 7197 8753
1627 3162 4306 5541 7232 8781
1811 3268 4495 5557 7259 8801

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 281302
2nd Prize Rs.7000/- 46801
3rd Prize Rs.3500/-
13433 24309 24800 35962 46330
57670 68620 79436 81740 92229
4th Prize Rs.200/-
0029 0120 0809 1143 1608 1770 4632
5530 5661 6420
5th Prize Rs.100/-
0383 1141 4061 4577 5295 5971 7456
7750 7877 9882
6th Prize Rs.50/-
0060 1995 3667 4587 5574 7631 9116
0222 2201 3717 4673 5586 7778 9166
0239 2303 3718 4687 5611 7950 9237
0240 2445 3743 4698 5866 7964 9426
0244 2488 3746 4772 6023 8082 9613
0373 2540 3755 5043 6084 8221 9614
0553 2593 3784 5078 6115 8461 9673
0612 2641 3841 5145 6222 8560 9798
0831 2822 4034 5172 6229 8594 9867
0845 2917 4105 5292 6522 8655 9912
1411 2997 4164 5310 6561 8758
1499 3282 4197 5317 6703 8763
1628 3307 4202 5371 6862 8848
1808 3475 4215 5448 6989 8865
1872 3609 4585 5567 7491 9000

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 256720
2nd Prize Rs.7000/- 91210
3rd Prize Rs.3500/-
12990 23795 34437 45530 56277
67175 67735 67930 78968 89450
4th Prize Rs.200/-
0486 1211 1691 2947 3327 5109 5600
6201 6860 7258
5th Prize Rs.100/-
0171 1720 1978 2212 3437 3723 4588
5576 6847 9809
6th Prize Rs.50/-
0173 1529 2935 4386 6389 8128 9071
0267 1660 3057 4416 6401 8137 9077
0599 1686 3138 4946 6533 8143 9082
0618 1727 3190 5093 6539 8169 9087
0674 1983 3228 5210 6619 8231 9125
0761 2121 3320 5247 6673 8306 9274
0877 2402 3333 5525 6696 8576 9495
0901 2442 3441 5713 6890 8598 9501
0950 2548 3447 5758 7050 8679 9843
1071 2549 3497 5897 7073 8846 9992
1337 2591 3515 5910 7265 8933
1367 2690 3604 6156 7828 9024
1370 2732 3712 6175 7861 9026
1477 2840 3848 6255 8068 9047
1478 2923 4351 6312 8094 9061

## వారం - వర్జ్యం

23-10-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
త్రయోదశి సా.04-17; ఉత్తర మ.01-53
వర్జ్యం రా.10-32 ల 12-10
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**వృషభం:** ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**కన్య:** శుభ వార్తలు వింటారు. ముఖ్య నిర్ణయాలు అమలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్త్రీలకు శుభ యోగం. స్థిరాస్తులు లభిస్తాయి.

**వృశ్చికం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. చిరు వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** విద్యార్థులకు విదేశీయాన యోగం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కుంభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** కళాకారులకు సన్మాన యోగం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 78

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్22:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 78 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,571 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 8122 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,60,883మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,917 మంది కోలుకోగా (99.45 శాతం) శనివారం 78 మంది కోలుకున్నారు. మొత్తంయాక్టీవ్ కేసుల సంఖ్య 543కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో44కరోనా కేసులు నమోదయ్యాయి.

# నియామక పత్రాలు

≫ వాటిని మంత్రులు, ఎంపీలు అందజేశారు. ఇప్పుడు కొత్తగా నియమితులైన 75 వేలమంది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 38 మంత్రిత్వ విభాగాల్లో చేరనున్నారు. కరోనా మహమ్మారి వల్ల వందేళ్లలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ప్రపంచంఎదుర్కొన్నదని ప్రధాని గుర్తు చేస్తూ.. ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఏమీ బాగాలేదన్నారు. మహమ్మారి ప్రభావం ప్రపంచమంతటా ఉన్నదని, పెద్దపెద్ద ఆర్థిక వ్యవస్థలు కూడా సతమతమయ్యాయన్నారు. కరోనా ప్రభావం వల్ల చాలాదేశాల్లో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గరిష్ఠాలకు చేరుకున్నాయన్నారు. ఇలాంటి సమస్యలను కేవలం100 రోజుల్లో పరిష్కరించలేమన్నారు. అందుకోసం కొన్ని సాహసాలు చేయ కతప్పదన్నారు. అడ్డంకులు ఎదురైనా ప్రజల సహకారంతో దేశాన్ని ఆర్థికంగా కాపాడుకోగలుగుతున్నామన్నారు. గత ఎనిమిదేళ్లలో చేపట్టిన సంస్కరణల వల్ల మన దేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో 10వ స్థానం నుంచి ఐదో స్థానానికి ఎగబాకిందని ప్రధాని తెలిపారు.

# ఉక్రెయిన్‌పై రష్యా భీకర క్షిపణి దాడులు

**కీవ్:** ఉక్రెయిన్ పశ్చిమ ప్రాంతంలోని ఇంధన వనరులే లక్ష్యంగా రష్యా శనివారం క్షిపణులతో విరుచుకుపడింది. దాంతో, రాజధాని కీవ్‌తో పాటు వోలిన్, ఖ్మెల్నిట్స్కి, రివ్నే, ఒడెస్సా, చెర్కాసీ, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని ఉక్రెయిన్ జాతీయ ఇంధన సంస్థ ఉక్రెనెర్గో తెలిపింది. వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు పేర్కొన్నది. యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ మిస్సైల్స్‌తో రష్యా ప్రయోగించిన 18 క్రూయిజ్ క్షిపణులను కూల్చేశామని ఉక్రెయిన్ సైన్యం తెలిపింది. నల్ల సముద్రం నుంచి కాలిబర్ క్రూయిజ్ క్షిపణులను కూడా రష్యా తమ నగరాలపై ప్రయోగించిందని ఉక్రెయిన్ తెలిపింది.


BIS HALLMARK JEWELLERY
CMR JEWELLERS TELANGANA
ఈ రోజు మా షోరూమ్స్ అన్నీ ఉదయం 8-30 ని॥లకు తెరువబడును
ధనత్రయోదశి వేడుకలు
అత్యుత్తమ డిజైన్లు... అన్‌లిమిటెడ్ ఆఫర్లు ఈ ధనత్రయోదశి స్పెషల్ !!
5 DECADES
Quality.. Variety.. Legacy
పాత బంగారం మార్పిడిపై ₹100 అధికంగా పొందండి
బంగారు ఆభరణాల తరుగుపై 50% వరకు తగ్గింపు
వెండి వస్తువులపై తరుగు మజూరి లేదు
ఎంత బంగారం కొంటే.. అంత వెండి ఉచితం (సమాన బరువు)
* T&C Apply
www.cmrtelangana.com
888 188 1193 WHATSAPP SHOPPING
ప్యాట్నీసెంటర్ సికింద్రాబాద్ 27804733
మల్కాజ్‌గిరి సికింద్రాబాద్ 27060600
దిల్‌సుఖ్‌నగర్ హైదరాబాద్ 24068999
సోమాజిగూడ హైదరాబాద్ 23404440
కూకట్‌పల్లి (KPHB) హైదరాబాద్ 23153033
చింతల్ హైదరాబాద్ 23085555
నిజాంపేట హైదరాబాద్ 23899990
సిద్దిపేట పాత బస్టాండ్ ప్రక్కన 222299
మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ సర్కిల్ 220999
మంచిర్యాల బస్టాండ్ ఎదురుగా Ph : 254888, 255888



CHANDANA BROS
అత్యుత్తమ డిజైన్లు... అన్‌లిమిటెడ్ ఆఫర్లు ఈ ధనత్రయోదశి స్పెషల్ !!
బంగారు ఆభరణాల తరుగుపై 50% వరకు తగ్గింపు
ఎంత బంగారం కొంటే.. అంత వెండి ఉచితం (సమాన బరువు)
వెండి వస్తువులపై తరుగు మజూరి లేదు
ధంతేరస్ వేడుకలు అక్టోబర్ 14 నుండి
పాత బంగారం మార్పిడిపై ₹100 అధికంగా పొందండి
ప్యాట్నీసెంటర్
చందన బ్రదర్స్ జ్యూయలరీ & టెక్స్‌టైల్స్ సికింద్రాబాద్
ఈ రోజు మా షోరూమ్ ఉదయం 8-30 ని॥లకు తెరువబడును
Cloth : 27892525 Gold : 27892828
* T&C Apply
www.chandanapatny.com
888 188 1194 WHATSAPP SHOPPING

రాష్ట్రంలో మెడికల్ ఫీజులను వచ్చే ఏడాది ఖరారు చేయనున్నారు. గతంలో బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి 2019-20 నుంచి 2022-23 వరకు నిర్ణయించారు. వాటిలో కన్వీనర్ కోటా కాకుండా బీ కేటగిరి మేనేజ్‌మెంట్‌సీట్లకు ప్రైవేటు కాలేజీల్లో రూ. 11.55 లక్షలుగా నిర్ణయించారు. మైనారిటీ కాలేజీల్లోని బీ కేటగిరి సీట్లకు రూ.4.20 లక్షలుగా నిర్ణయించారు. అయితే రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటాలో కోట్లలో ఫీజులను వసూలుచేస్తున్నారని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఏ ఒక్క ప్రైవేటు కాలేజ్ గానీ, మైనారిటీ కాలేజ్ గానీ ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను వసూలు చేయడం లేదంటున్నారు. పీజీ మెడికల్ సీటు అయితే మరీ కొనలేనంతగా ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యవిద్యను కోట్లుపెట్టి కొనుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కన్వీనర్ కోటాలో సీట్లు వస్తేనే మెడికల్ విద్యను అభ్యసించే పరిస్థితి ఉంది. కన్వీనర్ కోటాలో ఉన్న సీట్లకు పోటీ విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. ఇంజినీరింగ్‌లో ఉన్నట్లుగా సీట్ల సంఖ్య వైద్య విద్యలో లేవు. పైగా మేనేజ్‌మెంట్ కోటా సీట్లలో కూడా ఇంజినీరింగ్‌లో కేవలం మొత్తం సీట్లలో 30శాతంసీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో ఉండగా.. మెడికల్ సీట్లలో 50 శాతం కన్వీనర్ కోటా సీట్లు కాగా మరో 50శాతం సీట్లను మేనేజ్‌మెంట్ కోటాకి అనుమతించారు. దీంతో వైద్య విద్యకు విపరీతమైన పోటీ నెలకొంది. ఇంజినీరింగ్ సీట్లు కొన్ని కాలేజీల్లో మిగిలిపోతున్నాయి. కానీ మెడికల్ సీట్లు అలా కాదు. వైద్య విద్యను అభ్యసించడానికి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నారు. కోచింగ్ సమయంలోనే లక్షలు ఖర్చు పెడుతున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా 8 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రావడంతో కొంతమేరకు సీట్లసంఖ్య పెరిగింది. కొత్త మెడికల్ కాలేజీల మూలంగా రాష్ట్రంలో 1000కిపైగా కొత్త సీట్లు వచ్చాయి. దీంతో మరికొంత మందికి అదనంగా ఈఏడాది ఎంబీబీఎస్‌లో సీట్లు పొందే అవకాశం ఏర్పడింది.

# భారీగా పెరిగిన ఫీజులు

**పల్లాపు నాగమణీంద్ర**

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెరిగాయి. ఇంజినీరింగ్‌లో బీటెక్ ఫీజులతోపాటు ఎంటెక్ ఫీజులు పెరిగాయి. వీటికితోడు ఎంబీఏ, ఎంసీఏ ఫీజులను కూడా పెంచారు. ఇక మెడికల్ కోర్సుల్లో అయితే మేనేజ్‌మెంట్ కోటా సీట్లు ఏకంగా కోట్లు పలుకుతున్నాయి. గత రెండేళ్లుగా కరోనాతో విలవిలలాడిన ప్రజలు ఇప్పుడు ఫీజుల పెంపుతో కుదేలవుతున్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్‌కు అర్హతలేని మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ పిల్లలను ఇంజినీరింగ్ విద్యను చదివించాలంటే అప్పులు చేయాల్సి వస్తుంది.. అదే వైద్య విద్యను చదివించాలంటే మాత్రం ఆస్తులను అమ్ముకోవాల్సిన పరిస్థితులున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, మెడికల్, ఇతర వృత్తి విద్య కాలేజీల్లోని ఉన్నత విద్యకోర్సులను చదవడానికి రాష్ట్ర ప్రభుత్వమే ఫీజులను నిర్ణయిస్తుంది. అయితే ఇలా ఫీజులను నిర్ణయించడానికి ప్రత్యేకంగా తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ)ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఫీజులను ప్రతిపాదిస్తుంది. టీఏఎఫ్ఆర్‌సీ ప్రతిపాదించిన ఫీజుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేస్తుంది. ఇది ప్రతి మద్దేళ్లకొకసారి జరుగుతుంది. దీనిని బ్లాక్ పీరియడ్‌గా పిలుస్తారు. అలాగే గత బ్లాక్ పీరియడ్ అంటే 2018-19 నుంచి 2021-22 విద్యా సంవత్సరం వరకు ఫీజులను నిర్ణయించారు. ఇప్పుడు కొత్తగా 2022-23 నుంచి 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించిన బ్లాక్‌పీరియడ్ ఫీజుల్లో భాగంగా ఇంజినీరింగ్ బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల ఫీజుల ప్రతిపాదనలను టీఏఎఫ్ఆర్‌సీ ప్రభుత్వానికి సమర్పించగా ఈ నెల19న బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు ఫీజులను ఖరారు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ఇంజినీరింగ్ బీటెక్ మినిమమ్ ఫీజునుకాస్త రూ.35,000 నుంచి రూ. 45,000కు పెంచారు. మినిమమ్ ఫీజు పెరగడమేకాకుండా.. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఫీజులు పెరిగాయి. పెరిగిన ఫీజులతో రాష్ట్రంలో 40కాలేజీల ఫీజులు లక్ష దాటింది. అత్యధిక ఫీజు రూ.1.60 లక్షలుగా నిర్ణయించారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 2022-23 నుంచి 2024-25 బ్లాక్ పిరియడ్‌కు సంబంధించిన బీటెక్ ఫీజులను పెంచుతూ అందుకు సంబంధించిన ఫీజుల ఉత్త ర్వులను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జారీ చేసింది. రాష్ట్రం లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు ఇంజినీరింగ్ బీటెక్ కోర్సుకు సంబంధించిన ఫీజులను నిర్ణయించడం కోసం



తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) కాలేజీలతో ముఖాముఖి చర్చలు జరిపి ఆయా కాలేజీలకు నిర్ణయించిన ఫీజులను,ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 159 కాలేజీలకు ఫీజులను నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. టీఏఎఫ్ఆర్‌సీ 173 కాలేజీలకు ఫీజులను నిర్ణయించి ప్రభుత్వానికి సమర్పించగా వాటిలో 159 కాలేజీలకు మాత్రమే ప్రభుత్వం ఫీజులను నిర్ణయిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ.10,000పెంచారు. గత బ్లాక్‌పిరియడ్‌లోరూ.35,000గా ఉన్న మినిమమ్ ఫీజు కాస్త రూ. 45,000గా నిర్ణయించారు. ఒక కాలేజీకి అత్యధికంగా రూ. 1.60లక్షలుగా ఫీజును నిర్ణయించారు.ప్రభుత్వం జారీచేసిన ఈ ఫీజులు 2022-23 నుంచి 2024-25బ్లాక్ పిరియడ్‌కు కొనసాగనున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో 40 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలకు రూ.లక్షకుపైగా ఫీజు ఉంది. 9 కాలేజీలకు మినిమమ్ ఫీజు రూ. 45,000 ఉండగా ఒక కాలేజీకి రూ.45,600,మరొక కాలేజీకి రూ.47000 ఫీజును నిర్ణయించారు.అయితే గత బ్లాక్ పిరియడ్ 2019-21 కంటే కొన్ని కాలేజీలకు ఫీజులు పెరగగా కొన్ని కాలేజీలకు ఫీజు తగ్గింది.

గత బ్లాక్ పిరియడ్‌లో ఒక మహిళాఇంజినీరింగ్ కాలేజీకి రూ. 1,22,000 ఫీజు ఉండగా ఈ బ్లాక్ పిరియడ్‌లో రూ. 1,00,000గా నిర్ణయించారు. ఈ కాలేజీకి రూ.22,000 తగ్గింది. అత్యధికంగా ఫీజు రూ. 1.60 లక్షలు ఉన్న కాలేజీకి గత బ్లాక్ పిరియడ్ కంటే ఈ బ్లాక్ పిరియడ్‌లో ఏకంగా రూ. 52,000 పెంచారు. ఈ కాలేజీకి 48 శాతం మేరకు ఫీజును పెంచా రు. గత బ్లాక్ పిరియడ్‌లో ఒక కాలేజీకి రూ. 90,000 ఫీజు ఉండగా ఇపుడు రూ. 1,20,000 పెంచారు. 2019 బ్లాక్ పిరియడ్‌లో ఒక కాలేజీ ఫీజు రూ. 1,15,000 ఉండగా ఈ బ్లాక్ పిరియడ్‌లో 1,50,000 చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్ బీటెక్ ఫీజులను పెంచడంతో విద్యార్థులపై పెనుభారం పడనుంది. పెంచిన ఫీజులను చెల్లించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బం దులు పడనున్నారు. సాధారణంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇస్తున్నాయి. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే వారి మీద భారం పడదు.కానీ రాష్ట్రంలోని 10వేలకంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులపై భారం పడనుంది. అలాగే రిజర్వేషన్లు వర్తించనివారిపై ఈ భారం మరీ ఎక్కువగా పడనుంది. ఇలా చూసినప్పుడు గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఇంజినీరింగ్‌లో సుమారు 60వేలమంది వరకు విద్యార్థులు చేరుతున్నారు. వీరిలో ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ ద్వారా రిజర్వేషన్ల ద్వారా సీట్లు పొందే వారు సుమారు 18వేల నుంచి 20వేల వరకు ఉంటారు. వీరు కాకుండా మిగిలిన విద్యార్థులందరూ ఫీజును చెల్లించాల్సిన వారే. రాష్ట్రంలో గత రెండేళ్లుగా కరోనా పరిస్థితులు ఉండటంతో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బాగా ఇబ్బందులు పడ్డారు. కరోనా నుంచి కోలుకుంటున్న ఈ తరుణంలో వెంటనే ఫీజుల భారం పడటంతో పేద, మధ్యతరగతి వారు ఇంకా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొ న్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నందున ప్రభుత్వంపై కూడా భారం పడనుంది. 2019-22 బ్లాక్ పిరియడ్‌లో మినిమమ్ ఫీజు రూ. 35,000గా ఉన్నది. అదికాస్త ఇప్పుడు రూ. 45,000లకు పెంచారు. దీంతో రిజర్వేషన్లు పొందుతున్న వారిలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సుమారు 12వేల మంది ఉంటారు. వారు కాకుండా బీసీ, డీబ్ల్యూఎస్, 10వేల ర్యాంక్‌లోపు ఉన్నవారికి కూడా ప్రభుత్వం పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది. ఇటువంటి వారు సుమారు 6వేల మంది వరకు ఉంటారు. ఇలా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్న సుమారు 18వేల మంది విద్యార్థులకు ఇచ్చే రీయింబర్స్‌మెంట్ మూలంగా ప్రభుత్వంపై అదనంగా సుమారు రూ.200 కోట్ల వరకు భారం పడనుంది. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం బీటెక్ కోర్సులతోపాటు ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల ఫీజులను కూడా ఖరారు చేసింది. వీటిలో కూడా గతం కంటే ఫీజులను పెంచింది. ఎంటెక్ కోర్సుకు మినిమమ్ ఫీజును రూ. 57,000గా నిర్ణయించగా అత్యధికంగా రూ.1,51,600గా నిర్ణయించింది. మొత్తం 76 కాలేజీలకు ఫీజులను నిర్ణయించింది. ఇందుకు సంబంధిం చిన జీవో ఎంఎస్ నంబర్38ని విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ విడుదల చేశారు. ఎంబీఏ కోర్సుకు మినిమమ్ ఫీజును రూ.27,000గా నిర్ణయించగా అత్యధికంగా రూ.1.10 లక్షలుగా నిర్ణయించారు. మొత్తం 238 కాలేజీలకు ఫీజులను ఖరారు చేశారు. మినిమమ్ ఫీజు రూ.27,000 ఫీజు 10 కాలేజీలకు ఉండగా ఒక కాలేజీకి రూ. 27,500గా నిర్ణయించారు. ఇక ఎంసీఏ కోర్సుకు 26 కాలేజీలకు ఫీజులను నిర్ణయిం చారు. మినిమమ్ ఫీజు రూ.27,000 కాగా అత్యధికంగా రూ. 80,000గా నిర్ణయించారు. ●

---

తమిళనాడు

# అసలేం జరిగింది?

**ఎ.వి.వి ప్రసాద్**

పురట్చితలైవి జయలలిత అప్పుడూ సంచలనమే, ఇప్పటికీ సంచలనమే. ఆమె గురించిన ఎటువంటి వార్త వెలుగులోకి వచ్చినా, అదిఎంతో ఆసక్తిని కలిగిస్తుంది. ఆమె మరణించి ఆరు సంవత్సరాలవుతున్నా, ఆమె చివరిరోజులపై ఇంకా ఎన్నెన్నో సందేహాలు అందరిలో ముసురుతూనే ఉన్నాయి. వాటిచుట్టూ అనేకానేక కథనాలు వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఆమె నెచ్చెలిగా ప్రకటించుకున్న శశికళ వ్యవహారంపై ఎన్నెన్నో విమర్శలు, వివాదాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. జయలలిత, శశికళ పేరు అవినాభావంగా వినిపించిన రోజుల నుంచి తర్వాత వారిద్దరి మధ్య తలెత్తిన విభేదాల నుంచి, ఆ తర్వాత కుదిరిన సయోధ్యగురించి రకరకాల కథనాలు అయితేతాజాగా విడుదలైన జస్టిస్ ఎ. ఆర్ముగస్వామి కమిషన్‌నివేదిక జయలలిత, శశికళకు మధ్య విభేదాల గురించి, ఆకారణంగా శశికళ ఆమెకుచేసిన అపకారం గురించి కొన్ని కొత్త విషయాలు వెలుగులోకి తెచ్చింది. జయలలిత మరణం, వైద్యం విషయంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ముగస్వామి కమిషన్ ఈ నివేదికలో పలు అనుమానాలు వ్యక్తం చేయడమేగాక, ఓ 8మందిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కూడా సిఫారసు చేసింది. ఆ ఎనిమిది మందిలో మొదటి పేరు శశికళ. ఆమె వ్యవహారశైలిపై పూర్తిస్థాయి విచారణ జరిగితే జయలలిత చివరి దశలో అంతటి యాతన ఎందుకు అనుభవించవలసి వచ్చిందో,ఆమె మరణానికి కారణమేమిటో తెలుస్తుందని కూడా కమిషన్ అభిప్రాయపడింది.గత మంగళవారం (18,అక్టోబరు) తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌స్వయంగా ఈనివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఆక్షణం నుంచి మళ్లీగగ్గోలు మొదలయింది. జయలలిత, శశికళలకు అనుకూలంగా, వ్యతిరేకంగా మళ్లీ పెద్దఎత్తున వాదప్రతివాదాలు మొదలయ్యాయి. ఇప్పుడు ఏ నలుగురి మధ్య చర్చ జరిగినా ఈ నివేదిక గురించే కావడం విశేషం. జయలలిత మరణానికి కారణాలేమిటి? అనే ప్రశ్నకు ఈ ఆరేళ్లుగా ఎవరి సమాధానంవారు చెబుతున్నారు. అయితే ఎక్కువమంది ఆమెది సహజమరణం కాదనీ, ఏదో కుట్ర జరిగిందనీ సందేహిస్తున్నారు. ఇప్పుడు కమిషన్ నివేదిక కూడా అదే నిర్ధారణ చేస్తుండడంతో జయలలిత మరణం ఉదంతం మళ్లీ సంచలనం సృష్టిస్తోంది.జయలలిత మరణించేనాటికి ఒ.పన్నీర్ సెల్వం ముఖ్యమంత్రిగా ఉన్నారు. జయలలితకు ఆయన అత్యంత విశ్వాసపాత్రునిగా చెప్పుకొనేవారు. అన్నాడిఎంకెలోని మరోవర్గం నాయకుడైన పళని స్వామితో సయోధ్యకు వచ్చిన పన్నీర్‌తర్వాత అధికారంఆయనకు అప్ప గించారు.ఆ వెంటనే పళనిస్వామి జస్టిస్ ఆర్ముగస్వామి కమిషన్‌ను ఏర్పాటుచేసి జయలలిత మరణానికి దారితీసిన పరిస్థితులపై దర్యాప్తు జరపమన్నారు. అప్పటి నుంచి విచారణ జరిపినకమిషన్ రెండునెలల క్రితం ఆగస్టులో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దానిని 'క్షుణ్ణంగా' పరిశీలించిన



జయలలిత

ప్రభుత్వం గతవారం అసెంబ్లీకి సమర్పించడంతో ఇప్పుడది కొత్త దుమారం రేపుతోంది. జయలలిత 2016డిసెంబరు4వ తేదీ మధ్యాహ్నామే మృతి చెందారనీ,అయినా 5వ తేదీఅర్థరాత్రి మాత్రమే అధికారికంగా ప్రకటించారనీ మీడియాలో అప్పట్లోనే అనుమానాలు వ్యక్తమయ్యాయి.అదేంలేదు, ఆమె5వ తేదీ అర్థరాత్రి మరణించారంటూ ఆరోజురాత్రి అపోలో ఆస్పత్రి చైర్మన్ కూడా ఒక ప్రకటన చేశారు. కానీ ఆ ప్రకటనలో అపోలో ఆస్పత్రిచెప్పిన విషయం అసత్యమని కమిషన్ స్పష్టంచేసింది. మీడియా అనుమానించినట్లు 4వ తేదీ మధ్యాహ్నామే జయలలిత మరణించారనీ, కానీ ఏకారణాలవల్లనో 5వ తేదీ అర్థరాత్రి దాకా ఆస్పత్రివర్గాలు ప్రకటించలేదనీ, ఈలోగా చాలా వ్యవహారం జరిగిందనీ, అది వాస్తవంగా వెలుగులోకి రావాలంటే శశికళసహా ఎనిమిది మందిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలనీ కమిషన్ పేర్కొంది.ఇక ఈ డొంక కదలాలంటే ఆ ఎనిమిది మందిపై విడివిడిగా సమగ్ర దర్యాప్తు జరగాల్సి ఉంది.జయలలిత వ్యక్తిగత వైద్యుడు కెఎస్ శివకుమార్ శశికళ బంధువే కావడం గమనించవలసిన అంశం. వారిద్దరితోపాటు అప్పటి ఆరోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ జె.రాధాకృష్ణన్, ఆరోగ్యమంత్రి సి. విజయభాస్కర్, అప్పటి ముఖ్యకార్యదర్శి రామ్మోహన్ రావు,అపోలో చైర్మన్‌డా.ప్రతాప్ సి.రెడ్డి, అపోలో వైద్యులు డా. వైవిసి రెడ్డి, డా.బాబూ అబ్రహాంలను పూర్తిగా విచారిస్తే అన్నివిషయాలు బయటకు వస్తాయని కమిషన్ అభిప్రాయపడింది.వారితీరు అనుమానాస్పదంగా ఉన్నదనీ, కొన్నికీలక ఆధారాలు దొరికినందున తాము ఈ సిఫారసు చేస్తున్నామనీ కమిషన్ తెలిపింది. జయలలితకు అందించిన వైద్యం పూర్తిగా శశికళ కనుసన్నల్లో జరిగిందనీ,చివరి ఆ73 రోజులు, ముఖ్యంగా చివరి ఆ 31గంటలు ఏంజరిగిందో శశికళకు మాత్రమేపూర్తిగా తెలుసుననీ కమిషన్ స్పష్టం చేసింది.జయలలితకు ఆమెనివాసం పొయెస్‌గార్డెన్‌లో కొందరు వ్యతిరేకులున్నట్లు ఈనివేదికద్వారా తెలుస్తోంది.ఆమెకు స్లోపాయిజన్ ఏదో జరుగుతున్నదనే అనుమానాలు కూడా అప్పట్లోనేవచ్చాయి.70 రోజులుపైగా జయలలితకు ఏంచికిత్స చేశారు?అసలు చేశారా,లేదా? లేక ఆమె మరణించడానికే మందులు వేశారా?గుండె ఆగినట్లు తెలిసిన తర్వాత 31 గంటల పాటు నడిచిన డ్రామాఏమిటి?సూత్రధారులెవరు?అనేప్రశ్నలకు సమాధానాలు తెలిస్తే ఇద్దరు, ముగ్గురికి కచ్చితంగా ఉరిశిక్ష కూడా పడవచ్చు. ఎందుకంటే అంతటి ఘోరమైన నేరంఅది.బలవంతంగా జయలలితను బలితీసుకొన్నారనేది ఆర్ముగస్వామి కమిషన్ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. తదుపరి విచారణ నిష్పాక్షికంగా జరిగితే అసలు దోషులు కూడా బయటపడతారు. కమిషన్ పేర్కొనని పన్నీర్‌సెల్వం పాత్ర ఏమిటో కూడా తెలుస్తుంది.కమిషన్ రిపోర్ట్ ఇప్పుడు డిఎంకె నాయకత్వం చేతిలో ఉన్నది గనుక ఆ విచారణ కూడా జరుగుతుందనీ, దోషులు ఎవరో తెలుస్తుందనే భావించాలి.●

---

పాకిస్థాన్

# ప్రతిష్టకు చేటు తెస్తున్న 'అనర్హత వేటు'!

**గన్ని మోహన్**

అధికారం ఉంది కదా అని ఇష్టారీతిన అవినీతికి పాల్పడటం, పాలనలో తన పట్టుకోల్పోకుండా రాజ్యాంగం పొందుపరిచిన నిబంధనలను సైతం ఉల్లంఘించి ముందుకు పోయినా చట్టం కళ్లుకప్పి ఎవ్వరూ ముందుకుపోలేరనడానికి పాకిస్థాన్‌లో పాలకుల నిత్యకృత్యాలే కారణం అని చెప్పవచ్చు. ఇమ్రాన్ హయాంలో నవాజ్‌షరీఫ్‌పై అవినీతి కేసులు, అక్రమసంపాదనలు వంటి వాటిపై అభియోగాలుమోపి ఆయనకు జైలుశిక్షపడేలా చేయడం,ఆపై ఆయన జైలు జీవితం నుంచి మినహాయింపు పొంది చికిత్సల కోసం బ్రిటన్‌కు వెళుతుండటం, ఇప్పటికీ ఆయన బ్రిటన్‌లోనే కొనసాగుతుండటం వంటివి మనం చూస్తూనేఉన్నాం. తీరా ఎన్నికలు జరిగాక ఇపుడు పాకిస్థాన్‌లోఒకప్పుడు చక్రం తిప్పిన ఇమ్రాన్‌ఖాన్ ఇపుడు అనర్హత వేటుకు గురయ్యారు. అందులోనూ ప్రధాని హోదాను దుర్వినియోగం చేసారని, విదేశీశక్తులతో కలిసారని కాదు, వందల వేల కోట్లు సంపాదించేసారని కాదు, కేవలం ప్రధానిగా తనకు వచ్చిన విదేశీబహుమతులను భద్రపరచకుండా తక్కువ రేటుకు తానే కొనుగోలుచేసి తిరిగి వాటిని అత్యధిక ధరలకు అమ్ముకున్నారన్నది అభియోగాలు. దీనిపై నలుగురు సభ్యులున్న పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ ఆయనపై వేటు వేసింది. ప్రజాప్రతినిధిగా ఆయన ఎన్నికల్లో పాల్గొనేందుకు వీలులేకుండా ఐదేళ్లపాటు అనర్హత వేటువేసింది. పాక్ నేషనల్ అసెంబ్లీలో ఇక ఇమ్రాన్ ఐదేళ్ల అడుగుపెట్టే వీలు లేకుండా ఉంది.ఇది కేవలం తన స్వలాభం, వ్యక్తిగత స్వార్థం వంటి వాటికే ఆయన ఈ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందన్నది నిర్వివాదాంశం. విదేశీ నేతల నుంచి వచ్చిన ఖరీదైన బహుమతులను పొందిన ఆయన అధికారులను తప్పుదారిపట్టించారన్నది ఎన్నికల కమిషన్ వాదన. ఇప్పటికే ఆయన అనేక న్యాయపరమైన వివాదాల్లో ఉన్నారు. అనేక కేసులను ఆయనపై బనాయిస్తే మరికొన్ని ప్రతిగా ఆయన సవాలు చేస్తూ దాఖలు చేసినవి మరికొన్ని.వాస్తవానికి ఇమ్రాన్ విపక్ష కూటమి లేవనెత్తిన అవిశ్వాస తీర్మానంతో ఆయన గద్దెదిగిపోయి న్యాయస్థానంలో సవాల్ చేసారు. ఏప్రిల్‌లో జరిగిన ఈపరిణామాలతో ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్‌సాఫ్‌కు ప్రస్తుతం ఉన్న సంకీర్ణ కూటమి ప్రభుత్వంతో గడ్డుసమస్యలే ఎదుర్కొంటున్నదని చెప్పాలి. ఇమ్రాన్‌పై నిర్ణయానికి కోపోద్రిక్తులైన ఆయన మద్దతుదారులు వాహనాలను సైతం దగ్ధంచేసారు. ఇమ్రాన్ అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు రుజువయ్యాయని పేర్కొంటూ పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ ఐదేళ్లపాటు ఆయనపై అనర్హతవేటు వేయడంతో పాటు అవినీతి నిరోధక చట్టాలపరిధిలో ఆయనపై చర్యలు తీసుకోవాలని కూడా సిఫారసులు చేసింది. వాస్తవానికి పాకిస్థాన్ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై నమోదయిన వ్యాజ్యాలను విచారించేందుకు సుదీర్ఘకాలం పడుతుంది. అంతేకాకుండా ఇపుడు ఎన్నికల కమిషన్ జారీచేసిన రూలింగ్‌తో పాక్‌లోని ప్రజాప్రతినిధులందరూ తమ ఆస్తిపాస్తులను వెల్లడించిన తర్వాతనే పోటీచేసే పరిస్థితి తలెత్తింది.



ఇమ్రాన్‌ఖాన్

ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన మొఘల్ రాజుల కాలం నాటి తోషాఖానా విభాగానికి ప్రధానమంత్రిగా ఎవరున్నా విదేశీ పర్యటనల్లో వచ్చిన విలువైన బహుమతులను అక్కడ భద్రపరుస్తారు. రాజులు,రాజ్యాలు, రాజరిక వ్యవస్థల్లోను, మొఘల్‌చక్రవర్తులు, ఇప్పటికీ అరబ్‌రాజుల రాజ్యాల్లో ఈ సాంప్రదాయం కొనసాగుతోంది. ప్రభుత్వ అధికారులు అన్ని బహుమతులను ప్రకటించాలి. అంతేకాకుండా ఎవరైనా వాటిని తీసుకోవాలనుకుంటే నిర్దిష్టమైన విలువలకు తగ్గకుండా కొనుగోలు చేసుకునే సదుపాయం ఉంది. అయితే ఇమ్రాన్‌ఖాన్‌పరంగా ఆయన అతి తక్కువ విలువలకు వాటిని స్వీకరించి అత్యంత గరిష్ట ధరలకు అరబ్ వ్యాపారులకు విక్రయించారన్నది ప్రధాన ఆరోపణ. అయితే బహుమతిగ్రహీతలు తమకు వచ్చినవాటిలో 50శాతం విలువను జమచేసి తీసుకోవచ్చు. అయితే ఇమ్రాన్ అధికారంలో ఉన్నపుడు తనకు వచ్చిన బహుమతులను కేవలం 20శాతానికే విలువలు చెల్లించి తనసొంతం చేసుకున్నారని అభియోగాలు నమోదయ్యాయి. అలాగే మరికొన్ని బహుమతులను జాతీయ భద్రత దృష్ట్యా బయటకు వెల్లడించలేదని కూడా ఆయన వాదనలు వినిపించారు. సుమారు లక్ష డాలర్ల విలువైన బహుమతులు ఆయన సొంతం చేసుకుని అంతకు రెండు రెట్లు ధరలకు ఆయన విక్రయించారని అప్పటి విపక్షం ప్రస్తుత పాలకపక్ష నేతలు ఫిర్యాదులు చేసారు. న్యాయస్థానాల్లో పిటిషన్లు వేసారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదులుచేసి అనర్హత వేటువేయాలని డిమాండ్ చేసారు. కోర్టులు ఈ ఉత్తర్వులను కొట్టివేస్తే తప్ప ఇపుడు ఇమ్రాన్‌కు రాజకీయాల్లో కొనసాగే అవకాశం లేకుండాపోతోంది. వాస్తవానికి వచ్చే అక్టోబరులో నేషనల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈలోపే ఇమ్రాన్‌కు ఈ చిక్కు సమస్యలు ఎదురయ్యాయి. ఇందుకోసం ఇమ్రాన్ ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేస్తామని ప్రకటించారు. ఈలోపు తన బల నిరూపణ చేసుకునేందుకు పిటిఐ కేడర్‌ను మొత్తం వీధుల్లో మోహరింపచేసారు. కొందరు ఆగ్రహావేశాలతో రగిలిపోయారు. వాహనాలు దగ్ధంచేసారు. అంతేకాకుండా పిటిఐ సభ్యులు మొత్తం నేషనల్ అసెంబ్లీ అంటే పాక్ పార్లమెంటు నుంచి వైదొలిగి ఉప ఎన్నికలకు డిమాండ్ చేయాలన్న ప్రణాళికలు కూడా ఇపుడు కనిపిస్తున్నాయి. ఏదిఎలా ఉన్నా క్రికెట్ రంగం నుంచి ప్రత్యేకపార్టీని స్థాపించి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రధాని పదవిని చేపట్టిన ఇమ్రాన్‌ఖాన్ ఇపుడు తనకున్న సంకుచిత వైఖరి కారణంగానే మరో గడ్డ సమస్యను ఎదుర్కొన్నారని స్పష్టం అవుతోంది. పాక్ మాజీ ప్రధానికి ఇపుడు న్యాయవ్యవస్థ మినహా మరే ఇతర వ్యవస్థలు రక్షించలేవని స్పష్టం కావడంతో ఇపుడు ఇతర కేసులతో పాటు ఈ కేసును కూడా ఎదుర్కొనాల్సివస్తోంది. ●


---

# దేశ పురోగతికి రాజ్యాంగం అవసరమే

దేశంలోని ప్రగతిశీల, ప్రజాస్వామ్య శక్తులన్నీ రాజ్యాంగ రక్షణ ఒక ముఖ్యమైన కర్తవ్యంగా భావిస్తున్నాయి. దేశ పురోగతికి రాజ్యాంగం అవసరమే తప్ప ఆటంకం కాదని గుర్తించాయి. గతంలో వామపక్ష పార్టీలు రాజ్యాంగం గురించి పెద్దగా పట్టించుకోకపోవచ్చు. సరిగ్గా రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురాగలిగితే తాము కోరే ప్రజాతంత్ర విప్లవ దశను పూర్తి చేయొచ్చని ఇప్పుడు దాదాపు అన్ని వామపక్షాలు గుర్తించాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబ్కేదర్ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ముందు ప్రవేశపెడుతూ రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ దాన్ని అమలుచేసే పాలకులు మంచివారు కాకపోతే ఆ రాజ్యాంగం చెడ్డదిగా నిరూపించబడుతుందన్న విషయాన్ని గమనించారు. నేటి నుండిమనం వైరుధ్య భరిత జీవితంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయాలలో సమానత్వం పొందినా సామాజిక, ఆర్థిక హక్కుల విషయంలో సమానత్వం రాలేదు.ఈ వైరుధ్యాన్ని ఎంతకాలం కొనసాగించాలి. సామాజిక, ఆర్థిక జీవితాల్లో సమానత్వాన్ని ఎంతకాలం తిరస్కరించాలి. మనం ఎంతకాలం తిరస్కరిస్తే మన రాజకీయ ప్రజాస్వామ్యం అంత ప్రమాదంలో పడిపోతుంది. అందువలన ఈ వైరుధ్యాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి. లేకుంటే అసమానతలతో బాధపడేవారు ఈ రాజ్యాంగ అసెంబ్లీ చాలా శ్రమతో నిర్మించి రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని కూల్చేస్తారని హెచ్చరించారు. ఆ హెచ్చరిక నేడు వాస్తవ రూపం ధరించిందనే అవగాహన అభ్యుదయ శక్తులన్నింటికి వచ్చి అంబేద్కర్ హెచ్చరికను ఏకీభవించాయి. నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం నేడు మన భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలపైన దాడిని వివిధ రూపాలలో తీవ్రతరం చేస్తున్నది. పరోక్షంగాను, కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా కూడా మనుధర్మశాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చొప్పించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. నిజానికి భారత రాజ్యాంగం రూపుదిద్దుకుంటున్న నాటి నుండే దానిపై హిందుత్వశక్తులు దాడి ప్రారంభించాయి. వేదాల తరువాత మనుస్మృతి హిందూజాతికి అత్యంత పూజనీయమైనది. పురాతన కాలం నుండి మన సంస్కృతీసంప్రదాయాలు, ఆలోచనలు ఆచరణ వీటన్నింటికీ మనుస్మృతే భూమిక. ఇది శతాబ్దాల నుండి మన జాతి ఆధ్యాత్మిక జీవన గమ్యం. నేటికీ కోటానుకోట్ల హిందువులు మనుస్మృతి నియమాలు పాటిస్తున్నారు. అందువలన మనుస్మృతి హిందూ చట్టమే రాజ్యాంగం అని ప్రకటించాడు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆవిష్కరించబడితే 30వ తేదీనే ఆర్ఎస్ఎస్ పత్రిక ఆర్గనైజర్ మన రాజ్యాంగంలో పురాతన భారతంలోని తిరుగులేని రాజ్యాంగ పరిణామ ప్రస్తావన లేదు, మనుధర్మ శాస్త్రం అత్యంత పురాతనమైనది. అందులోని ప్రతి అంశం నేటికీ యావత్ ప్రపంచ మన్ననలను అందుకుంటున్నది. ఇప్పటి మన రాజ్యాంగం పాశ్చాత్య దేశాల రాజ్యాంగాల నుండి వివిధ అధికరణలను అరువు తెచ్చి భారీగా జాతుల కలగూరగంపగా రూపొందించబడినది. ఇందులో మనది అని చెప్పుకోవడానికి ఏమీలేదని ప్రకటించారు. ఈ విధంగా అవకాశం దొరికినప్పుడల్లా భారత రాజ్యాంగంపై దాడి చూస్తూనే వస్తున్నారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య, విద్యుత్ వంటి రంగాలలో నేడు నిరంకుశంగా చొరబడి చేస్తున్న చట్టాలు రాష్ట్రాల హక్కులను ఒకదాని తరువాత ఒకటి కాలరాస్తూ భారత రాజ్యాంగం ఫెడరల్ స్వభావాన్ని అంతం చేస్తున్న ప్రయత్నాలను చూస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. స్వాతంత్ర్యోద్యమం ముందుకు తెచ్చిన లౌకికతత్వం,

**నాదెండ్ల శ్రీనివాస్**

ఫెడరలిజం, సామాజిక న్యాయం వంటి ఉన్నత విలువలకు చెల్లుచీటీ ఇచ్చి రాజ్యాంగాన్ని మనుధర్మశాస్త్రం ఆధారంగా నడిపించే దేశంగా మార్చనున్నారు. అయితే ఇప్పుడిది కొత్తేమీకాదు. సంఘ్ పరివార్‌శక్తులు అవకాశం దొరికినప్పుడల్లా రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికే ప్రయత్నించాయి. 1998లో బిజెపి నాయకత్వంలోని




*రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబ్కేదర్ భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ముందు ప్రవేశపెడుతూ రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ దాన్ని అమలుచేసే పాలకులు మంచివారు కాకపోతే ఆ రాజ్యాంగం చెడ్డదిగా నిరూపించబడుతుందన్న విషయాన్ని గమనించారు. నేటి నుండి మనం వైరుధ్యభరిత జీవితంలోకి ప్రవేశించబో తున్నాం. రాజకీయాలలో సమానత్వం పొందినా సామాజిక, ఆర్థిక హక్కుల విషయంలో సమానత్వం రాలేదు. ఈ వైరుధ్యాన్ని ఎంతకాలం కొనసాగించాలి. సామాజిక, ఆర్థిక జీవితాల్లో సమానత్వాన్ని ఎంతకాలం తిరస్కరించాలి. మనం ఎంతకాలం తిరస్కరిస్తే మన రాజకీయ ప్రజాస్వామ్యం అంత ప్రమాదంలో పడిపోతుంది. అందువలన ఈ వైరుధ్యాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి. లేకుంటే అసమానతలతో బాధపడేవారు ఈ రాజ్యాంగ అసెంబ్లీ చాలా శ్రమతో నిర్మించిన రాజకీయ ప్రజాస్వామ్య నిర్మాణాన్ని కూల్చేస్తారని హెచ్చరించారు.*

ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని సమీక్షించడానికి వెంకట్రామయ్య కమిషన్‌ను నియమించింది. 2014లో మోడీ అధికారంలోకి వచ్చినతర్వాత రాజ్యాంగ పీఠికలో ఉన్న లౌకిక,సోషలిస్ట్ అన్న పదాలు లేకుండా 2015 రిపబ్లిక్ డే నాడు ప్రభుత్వ వాణిజ్య ప్రకటన వెలువడింది. 2019లో మోడీ రెండవసారి అధికారం చేపట్టిన తర్వాత ఇప్పుడు రాజ్యాంగంపై మరింత తీవ్రమైన దాడి జరుగుతున్నది. పౌరసత్వాన్ని మత ప్రాతిపదికన సవరించే పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చింది. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం మతస్వేచ్ఛకు సంబంధించిన అధికరణ 25, మైనారిటీలకు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకోవడం గురించి ఉన్న అధికరణం 30 లాంటి ముఖ్యమైన వాటిని కూడా సవరించి రద్దు చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దేశానికి అధ్యక్ష తరహా పాలన కావాలనే తన భావనను ముందుకు తీసుకొచ్చి ఇక ఇప్పుడు ఏక సమయంలో పార్లమెంట్, అసెంబ్లీలకు ఎన్నికలు జరపాలనే తన ప్రతిపాదనకు మద్దతు సమీకరించేందుకు ప్రయత్నిస్తున్నది. ఇకపోతే న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్, సిబిఐ, ఇడి, ఆర్‌బిఐ మొదలైన రాజ్యాంగ అధికార వ్యవస్థలు కూడా హిందూత్వ ఎజెండాకు అనుగుణంగా వ్యవహరించాలన్న ఒత్తిడికి నేడు గురవుతున్నాయి. ప్రజాస్వామ్యం ప్రకారం పని చేయడానికి ప్రస్తుతం రాజ్యాంగం కల్పించే అవకాశాన్ని వినియోగించుకొని హిందూ రాజ్యాన్ని తీసుకురావడమే లక్ష్యంగా సంఘ్‌పరివార్ పనిచేస్తున్నది. సంఘ్ పరివార్ మెజారిటీ వాదాన్నే ప్రజాస్వా మ్యంగా పరిగణిస్తుంది. నాయకుడి ప్రాతిపదికన నియంతృత్వ ప్రభుత్వం ఉండాలని అది కోరుకుంటుంది. ప్రజాస్వామ్యం అనేది పాశ్చాత్య భావన అని, అది భారతదేశానికి తగనది కాదని ఆర్ఎస్ఎస్ విశ్వసిస్తుంది. హిందూ రాజ్యం నిస్వార్థపరులైన, ఆత్మత్యాగం చేయగలిగిన బృందంచే న్యాయబద్ధంగా పరిపాలింప బడాలని గోల్వాల్కర్ రాశాడు. బిజెపి విధానాలను ఏమాత్రం విమర్శించినా వారిని జాతి వ్యతిరేకులుగాను, పాకిస్థాన్ అనుకూల వ్యక్తులగాను, చైనా అనుకూల శక్తులుగాను, ముద్రవేస్తున్నారు. ఇప్పుడు భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేసే వారిపై రాజద్రోహ నేరాన్ని మోపడం సర్వసాధారణం అయిపోయింది. బిజెపి పాలిత రాష్ట్రాలలోను, ఢిల్లీలోని విశ్వవిద్యాలయ విద్యార్థులపై, సిఎఎకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన వారిపైన అణచివేత చర్యలు బిజెపి నిరంకుశ, ప్రజాతంత్ర వ్యతిరేక స్వభావాన్ని బట్టబయలు చేస్తున్నాయి.ఒక్కరాజకీయ రంగంలోనే కాకుండా సామాజిక, సాంస్కృతిక రంగాలలో కూడా నియంతృత్వానికి రంగం సిద్ధం చేయబడుతున్నది. పశుమాంస భక్షణపై నిషేధం, నైతిక పోలీసింగ్, కళాకారులను, సాంస్కృతిక ఉత్పత్తులను హిందూ వ్యతిరేకమైనవని తెగనాడటం, ఉన్నత విద్యాసంస్థలపై దాడులు చేయడం, హిందూత్వ విలువలకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేయడం, కళలను సెన్సార్‌షిప్‌కు గురిచేయడం, కళాకారులను బెదిరించడం ఇవన్నీ కూడా నియంతృత్వదాడులకు ఉదాహరణలుగా ఉన్నాయి. రామ జన్మభూమి, ఆవు లాంటి చిహ్నాలను మతపరమైన సమీకరణ కోసం సంఘ్‌పరివార్ వినియోగించుకుంటున్నది. ఇంత బహిరంగ పక్షపాతాన్ని మతతత్వ ప్రభుత్వాలను అటు కేంద్రంలోగానీ, ఇటు బిజెపి నాయకత్వంలో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలనుగానీ ఇంతకు ముందెన్నడూ ఈ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ఎరుగదు. భారతరాజ్యాంగంలోని మౌలికసూత్రాలకు ఇవన్నీ భిన్నం. అందుకే ఒక పథకం ప్రకారం ప్రస్తుత రాజ్యాంగాన్ని నిర్వీర్యపర్చి మనుధర్మ స్ఫూర్తితో రాజ్యాంగం తీసుకురావడానికి పెద్ద కుట్ర జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం కానీ, దాని నాయకుడు నరేంద్రమోడీ చెప్పే సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అన్న నినాదమే పచ్చి అబద్ధం. కాబట్టి ప్రగతిశీల, ప్రజాస్వామిక శక్తులన్నీ ఈ కుట్రలను తిప్పికొట్టి ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, భిన్నత్వంలో ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 2112, మృతులు 4

### దేశంలో మొత్తం బాధితులు 4,46,40,748

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్21:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2112 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,40,748కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,87,748మంది కోలుకోగా 25,037మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,957కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 81,29,507కి చేరగా,79,78,562మంది వరకు కోలుకున్నారు.1,48,378 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,19,123కి చేరింది. అందులో 67,43,611మంది కోలుకున్నారు.71,342మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,67,592కి చేరింది.అందులో 40,24,873మంది కోలుకున్నారు. 40,295మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 35,90,238కి చేరింది. అందులో 35,48,686 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.




## సునాక్‌కు 100 మంది ఎంపిల మద్దతు

### ప్రధాని పదవి పోటీకి సిద్ధమవుతున్న మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్

**లండన్, అక్టోబరు22:** కొత్త ప్రధానమంత్రిని ఎన్నుకునేందుకు బ్రిటన్‌లో అధికార కన్జర్వేటివ్ పార్టీ ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతోన్న వేళ అక్కడి రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రధాని రేసులో మాజీ ఆర్థిక మంత్రి రిషీ సునాక్ పేరు మరోసారి బలంగా వినిపిస్తోంది. ఆయనకు 100 మంది ఎంపిలు మద్దతిస్తున్నట్లు సునాక్ మద్దతుదారులు తాజాగా వెల్లడించారు. కొత్త నిబంధనల ప్రకారం కన్జర్వేటివ్ పార్టీ అధ్యక్ష పదవికి, తద్వారా ప్రధానమంత్రి పదవికి పోటీ చేసే అభ్యర్థులకు కనీసం 100 మంది పార్టీ ఎంపిల మద్దతు ఉండాలి. ఈ క్రమంలోనే సునాక్‌కు వంద మంది ఎంపిలు మద్దతిస్తున్నారని ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. ఆయన పోటీ చేయనున్నట్లు తెలిపారు. అయితే దీనిపై సునాక్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా ప్రధాని పదవికి పోటీ చేసేందుకు మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. తన భార్యాపిల్లలతో ప్రస్తుతం విహారయాత్రలో ఉన్న జాన్సన్ హుటాహుటినయూకే చేరుకున్నారు. కన్జర్వేటివ్ ఎంపిల మద్దతు కూడగట్టుకునేందుకు ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 45 మంది ఎంపిలు జాన్సన్‌కు మద్దతుగా ఉండగా సోమవారానికి ఈ సంఖ్య 100కు చేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీంతోఆయన కూడా పోటీలో ఉండే అవకాశముంది. అయితే ప్రధానిపదవికి పోటీపై జాన్సన్ ఇంతవరకు ప్రకటన చేయలేదు. కానీ ఈసారి పోటీలోకి దిగొద్దని, తనకు అవకాశం కల్పించాలని బోరిస్ జాన్సన్ రిషి సునాక్‌ను కోరినట్లు బ్రిటిష్ మీడియాలో వార్తలువచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రధాని పదవిరేసులో ఎవరు ఉంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## సైబర్ ఉగ్రవాద నేరంపై కంప్యూటర్ ఇంజినీరుకు జీవితఖైదు



**ముంబయి, అక్టోబరు 22:** నగరంలోని ఒక అంతర్జాతీయ స్కూలులో విదేశీయులను చంపేందుకు కుట్రచేసినట్లు అభియోగాలునమోదయిన కంప్యూటర్ ఇంజనీర్‌కు యావజ్జీవఖైదు శిక్ష విధిస్తూ ముంబయి సిటి సివిల్ సెషన్స్ కోర్టు తీర్పు చెప్పింది. అదనపు జడ్జి ఎఎ జోగ్లేకర్ తన తీర్పులో నిందితుడు అన్సారి అధికారికంగా కేటాయించిన కంప్యూటర్లను దుర్వినియోగంచేసారని, భారత సార్వభౌమత్వానికి మచ్చతెచ్చారని, సైబర్ ఉగ్రవాదచర్యలకు పాల్పడినట్లు నమోదయిన అభియోగాలు రుజువయ్యాయని పేర్కొన్నారు. మెస్సర్స్ హెయిర్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముంబయిలోని అంధేరి సీప్జ్ ప్రాంతంలో ఉంది.సంస్థలో అన్సారి అసోసియేట్ జియోగ్రాఫిక్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు. కంపెనీ లాప్‌టాప్‌ను వినియోగించి బోగస్ ఫేస్‌బుక్ ఖాతాను ఉగ్రవాది లోగాన్ పేరుతో తెరిచి 2011నుంచి 2014 వరకు ఉగ్రవాద కర సమాచారం మొత్తం డౌన్‌లోడ్‌చేసారు. ఇస్లామిక్‌స్టేట్ తోడ్పాటు ఉందని, ముంబయిలో విదేశీయులను హతమార్చేందుకు అంతర్జాతీయ స్కూలును దృష్టిపెట్టారని, ఓమర్ ఎల్హాజ్‌కూడా ఆతనికి తోడున్నట్లు అధికారులు గుర్తించారు. థెరమైట్‌బాంబు తయారీకి గల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో కొనుగోలుచేస్తున్నట్లు కూడా సైబర్ అధికారులు గుర్తించారు. 2018 మార్చిలోనే అరెస్టుచేసారు. ఇస్లామిక్‌స్టేట్‌సిద్ధాంతాలను ఉన్నట్లు ఓమర్‌ను అనుమానించి భారత సమైక్యతకు భంగం కలిగించేవిధంగా పాల్పడుతున్నట్లు గుర్తించి అరెస్టుచేసారు. ఈకేసులో అన్సారి అధికారిక కంప్యూటర్లను దుర్వినియోగం చేసారని దీనివల్లభారత సార్వభౌమత్వానికి దెబ్బతగులుతోందన్నారు. 32 ఏళ్ల అన్సారి నిందితుడిగా నిర్ధారించారు. ఐపిసి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాలపరిధిలో లోగాన్‌తో జరిపిన చర్చలను కూడా పరిశీలించిన అధికారులు ఉగ్రవాదులకు దోహదంచేసేవిగా ఉన్నట్లు నిర్ధారించి కేసులనమోదుచేసారు. 40 పేజీల తీర్పులో నిందితుడిచర్యలు భారత సమగ్రత, భద్రతకు ముప్పుతెచ్చేవిగా ఉన్నాయని పేర్కొంటూ యావజ్జీవ ఖైదు విధించారు. భారత్‌లో సైబర్ ఉగ్రవాద నేరంకింద మొట్టమొదటి యావజ్జీవఖైదుపడిన కేసుగా ముంబయి కేసు ముద్రపడింది.

## కిడ్నాపైన ఇద్దరు భారతీయుల హత్య

### కెన్యా అధ్యక్షుడి సలహాదారు వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** కెన్యాలో సుమారు మూడునెలలుగా తప్పిపోయిన ఇద్దరు భారతీయులు పోలీసుల కొత్తకెన్యాప్రభుత్వం రద్దుచేసిన ప్రత్యేక దళాల బృందం హత్యచేసిందని దేశ అధ్యక్షుడు విలియం రూటో సలహాదారు వెల్లడించారు. కొంతకాలం క్రితమే వీరిని ఈ రద్దుచేసిన యూనిట్ కిడ్నాప్‌చేసి హత్యచేసిందని అన్నారు. స్పెషల్ సర్వీస్ యూనిట్ ఈ దళాన్ని ఇండిపెండెంట్ జైబుని ... వీరు కెన్యా అధ్యక్షుడు విలియం రూటోకు రాజకీయ ప్రచారంలో సోషల్‌మీడియా బృందాన్ని పర్యవేక్షించారని తెలిసింది. బాలాజీ టెలిఫిల్మ్స్ మాజీ సిఇఒ జుల్ఫికర్ అహ్మద్‌ఖాన్, ఆతని స్నేహితుడు మహ్మద్ జైద్ సమీ కిద్వాయ్ అదృశ్యమయ్యారు. కెన్యా అధ్యక్షుడి సోషల్‌మీడియా విభాగంలో పనిచేసారు. బాలాజీ టెలిఫిల్మ్స్ సిఇఒగానే కాకుండా అంతకుముందు ఒటిటి వేదిక హూక్ ఎండీగా కూడా పనిచేసారు. ఈరోస్‌నౌకు బిజినెస్ హెడ్, చీఫ్ రెవెన్యూ ఆఫీసర్‌గా పనిచేసారు. స్టార్ ఇండియాతో తన కెరీర్‌ను ప్రారంభించి సీనియర్‌వైస్‌ప్రెసిడెంట్ గా ఎదిగారు. సన్నిహితుల సమాచారం మేరకు ఏడాది బాలాజీ టెలిఫిల్మ్స్‌ను వీడి వేసవిలో కెన్యాకు వెళ్లిపోయారు. ఈనెల తొలివారంలోనే అధ్యక్షుడు రూటో డైరెక్టరేట్ ఆఫ్‌క్రిమినల్ ఇన్వెస్టిగేషన్స్‌కింద ఎస్ఎస్‌యూను రద్దుచేసారు. రెండుదశాబ్దాలక్రితం ఏర్పాటుచేసిన ఈ సంస్థపైన అనేక హత్యలు, బలవంతంగా గల్లంతుచేసే ఆరోపణలు వచ్చాయి. మాజీ ప్రధాని రైలా ఒడింగాను ఓడించి అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో విజయం సాధించిన మిస్టర్‌రూటో తన పాలనలో ఎస్ఎస్‌యూను రద్దుచేయడం మొట్టమొదట కీలకపదవిని అని చెబుతారు. బాధితుల ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎస్ఎస్‌యూ వాహనాలు నిలిపి కారుడ్రైవర్‌తోపాటు వారిని ఈడ్చుకెళ్లినట్లు సిసిటివిఫుటేజిలో తేలిందని ఇటీవలి ఫేస్‌బుక్‌పోస్ట్‌లో తెలిపారు. వారిని మూడురోజులపాటుకంటైనర్లో ఉంచి కెన్యారాజధాని నైరోబి సమీపంలోని అబెర్‌డేర్ పర్వతశ్రేణికి తరలించారు. అయితే వీరిద్దరినీ ఎందుకు టార్గెట్‌చేసారన్న అంశంపై విచారణచేస్తున్నట్లు రూటో సలహాదారు ఇటుబలి తెలిపారు. ఆఫ్రికాలోని మానవహక్కులసంఘాలు సైతం ఎస్ఎస్‌యూను వ్యతిరేకిస్తారు. గడచిన రెండుదశాబ్దాలుగా ఈ సంస్థ వందలాదిమందిని బలవంతంగా గల్లంతు చేసిందని ఆరోపణలున్నాయి. హత్యకు గురయిన వ్యక్తుల శవాలు యాలా నదిలో తేలుతూ కనిపిస్తారని ఎస్ఎస్‌యూను రద్దుచేసినా సరిపోదని యూనిట్ కమాండర్లను ప్రాసిక్యూటుచేయాలన్న వాదనలు కూడా కెన్యాలో పెరిగాయి.

# గుజరాత్ అభ్యర్థులపై కసరత్తు



### 26న బాధ్యతలు స్వీకరించగానే పార్టీ ఎన్నికల కమిటీతో కాంగ్రెస్ అధ్యక్షుడు భేటీ

### రాహుల్ పాదయాత్ర ప్రభావం ఉంటుంది: ఖర్గే

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ఎఐసిసి నూతన అధ్యక్షుడుగా ఈనెల 26వ తేదీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే అధ్యక్ష హోదాలో మల్లిఖార్జున్ ఖర్గే తొలిసారి కేంద్ర ఎన్నికల కమిటీతో సమావేశం అవుతారు. అంతేకాకుండా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు అర్హులైన అభ్యర్థుల జాబితాలపై కసరత్తులుచేసి క్రోడీకరించిన జాబితాను రూపొందించేందుకు చర్చలు జరుపుతారు. ఇప్పటికే గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ ప్రచారంలో దూసుకుపోతుండగా కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికీ ప్రచారంలో లేనేలేదు. అందువల్లనే ఇక గుజరాత్ అసెంబ్లీపై ఫోకస్ పెట్టాలని హైకమాండ్ నిర్ణయించింది. రాహుల్‌గాంధీ ఇప్పటికే భారత్ జోడోయాత్రనుంచి తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చి ఖర్గే బాధ్యతల స్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. గుజరాత్ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రచారం తప్పకుండా ఉంటుందని, అందుకోసం ఒక ప్లాన్‌రూపొందిస్తున్నట్లు ఖర్గే అన్నారు. అంతేకాకుండా నిర్దిష్టమైన వ్యవధిలో పాదయాత్ర రూపంలోనే ఎక్కువ ప్రాంతాలు కవర్ చేసేటట్లు చూస్తున్నట్లు సీనియర్ నాయకుడు ఒకరు తెలిపారు. ఈలోపు గుజరాత్ ఎన్నికలకు అర్హులైన అభ్యర్థుల జాబితాను రూపొందిస్తామని తెలిపారు. ఇప్పటికే స్క్రీనింగ్ ప్యానెల్ ఆరువిడతలుగా సమావేశాలు నిర్వహించి నియోజకవర్గాల వారీగా అభ్యర్థులను ఎంపికచేసింది. సంస్థాగత ఎన్నికల అనంతరం ఎఐసిసి ఇపుడు గుజరాత్ఎన్నికలపై ఫోకస్‌పెట్టింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఆధ్వర్యంలోనే 2017 అసెంబ్లీ ఎన్నికల్లో మంచి పనితీరు చూపించి 77 స్థానాలు గెలుపొందింది. బిజెపిని కేవలం 99 స్థానాలకే పరిమితంచేసింది. అక్కడే గెహ్లోత్ రెండురోజులపాటు క్షేత్రస్థాయినుంచి అధ్యయనంచేసేందుకు అక్కడే మకాం వేసారు. ఇపుడు పార్టీ వ్యూహం మొత్తం గ్రామీణ ప్రాంతాలపై పడింది. 182 గుజరాత్ అసెంబ్లీస్థానాల్లో కాంగ్రెస్‌కు బలహీనంగా ఉన్న 55 స్థానాలున్నాయి. అవిఅర్బన్‌ప్రాంతంలోనే ఉన్నాయి.

2017 అసెంబ్లీఎన్నికల్లో బిజెపి పట్టణప్రాంతాల్లో దూసుకుపోయింది. 46 అర్బన్‌స్థానాలు గెలిచింది. అందువల్లనే ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీ రెండువైపులా చొచ్చుకు వస్తుండటంతో ఇపుడు బిజెపితోపాటు ఆప్‌ను కూడా కాంగ్రెస్ సరిచేసుకోవాల్సి వస్తోంది. ఢిల్లీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎఐసిసి గుజరాత్ ఇన్‌ఛార్జి రఘుశర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపికి కూడా గడ్డుపరిస్థితులే ఉన్నాయన్నారు. ప్రధాని, హోంమంత్రి ఇటీవలికాలంలో తరచూ చేసిన పర్యటనలే ఇందుకు దోహదంచేస్తున్నాయని, వారి స్వస్థలంలో బిజెపికి మంచిరోజులులేవని తెలుస్తోందని శర్మ పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, కొవిడ్ నిర్వహణ పర్యవేక్షణలో పాలు, గిరిజన ప్రాంతాల్లో నిరసనలు వంటివి బిజెపికి ప్రతికూలం అవుతున్నాయని ఈసారి ఎన్నికల్లో తాము ఖచ్చితంగా 125 స్థానాల వరకూ గెలుచుకుని ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని రఘుశర్మ చెపుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను చీల్చేందుకు ఆమ్ ఆద్మీపార్టీ బిజెపికి బీటీమ్‌గా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు.

# చివరి రోజుల్లో నరకయాతన!

### తమిళనాడు మాజీ సిఎం జయలలిత పరిస్థితిని వెల్లడించిన జస్టిస్ ఆర్ముగస్వామి నివేదిక

**చెన్నై, అక్టోబరు 22:** తమిళనాడు ముఖ్య మంత్రిగా కొనసాగుతున్న సమయంలో జయలలిత తన చివరి రోజుల్లో ఆసుపత్రిలో బాధాకర స్థితిలో ఉన్నట్లు తేలింది. ఆమె ఆరోగ్యం తీవ్రంగా క్షీణించినట్లు జస్టిస్ ఆరుముగస్వామి కమిషన్ నివేదికలో వెల్లడయింది. ఆమె ఆసుపత్రిలో ఉన్న 75 రోజుల్లో ఆమె ఆరోగ్య పరిస్థితి ఎలా మారిందో వివరంగా ఇచ్చారు. 2016 సెప్టెంబరు 22న రాత్రి 10.25 గంటలకు స్పృహలేని స్థితిలో ఆసుపత్రిలో చేరారు. అప్పటికే జ్వరం, హైపర్‌టెన్షన్, హైపోథైరాయిడ్, మధుమేహం, పేగు సమస్యలకు చికిత్సలు అందించారు. స్టెరాయిడ్స్ ఇచ్చారు. కమ్యూనిటీ అక్వైర్డ్ నిమోనియా, ఎడమ జఠరిక లోపాలున్నట్లు అదేరోజు బయటపడ్డాయి. సెప్టెంబరు 24న రాత్రి 7.30 ప్రాంతంలో ఛాతీ భాగంలో నొప్పిగా ఉన్నట్లు జయలలిత భావించారు. 26న నాన్‌ఇన్‌వాసివ్ వెంటిలేషన్‌పై నిద్రలేకుండా ఇబ్బంది పడ్డారు. తనకు ఇబ్బందిగా ఉందని వైద్యులకు తెలిపారు. ఇసిజి తీస్తామంటే ఒప్పుకోలేదు. ఆ తర్వాత గుండె కవాటంలో ఇబ్బంది ఉన్నట్లు టిటిఇలో తేలింది. గతంతో పోల్చితే ఈ సమస్య పెరిగినట్లుగా గుర్తించారు. 28న ఆమెకు నిద్రలేదు. ఊపిరి సరిగా ఆడక, తీవ్రంగా దగ్గుతూ కనిపించారు.



ఆమె కోలుకోగానే కవాట సంబంధ సర్జరీ చేయాలని అదే రోజు సాయంత్రం వైద్యుడు సోమన్ తెలిపారు. అప్పటికి సెప్సిస్ లక్షణాలు లేవని, కానీ ఎవాట, ఊపిరితిత్తుల సమస్యలున్నాయని, కవాట సర్జరీ ముందస్తుగా చేయాలని డాక్టర్ రామ్‌గోపాలకృష్ణన్ 29న తెలిపారు. రెండురోజులపాటు ఊపిరితిత్తుల భాగంలో ప్రమాదకర ద్రవాన్ని తీసే ప్లూరనల్ ఫ్లూయిడ్ ఆస్పిరేషన్ నిర్వహించారు. నవంబరు 1న ఆమె సుమారు 12 నిమిషాల పాటు కూర్చున్నారు. శ్వాస ఇబ్బంది ఉండటంతో 2న మాస్క్‌బ్రీతింగ్, వెంటిలేటర్ సాయం అందించారు. 25న జయ కుటుంబీకుల ఆహ్వానంమేరకు యుఎస్ఎ నుంచి గుండెజబ్బు వైద్యనిపుణులు సమిన్ శర్మ వచ్చారు. డాక్టర్ రిచర్డ్‌తో మాట్లాడాక నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఇదే విషయాన్ని కుటుంబీకులు, ప్రభుత్వాధికారులకు తెలిపారు. 29న రాత్రి ఆమెకు గుండె కొట్టుకోవడంలో సమతుల్యత లోపించింది. ఛాతీలో తీవ్ర నొప్పిగా ఉందని ఆమె వైద్యులకు చెప్పారు. స్వల్ప గుండెపోటు వచ్చినట్లు తేలింది. డిసెంబరు 3న తీవ్ర దగ్గు బాధించింది. ఉదయం 11 గంటలకు కార్న్‌ఫ్లేక్స్‌తో పాలు తాగారు. మధ్యాహ్నం భోజనం చేయలేదు. సాయంత్రానికి శ్వాస ఇబ్బందిగా ఉందని చెప్పారు. గుర్రుమన్న శబ్దం శ్వాసలో కనిపించింది. అది తీవ్రమవుతూ వచ్చింది. ఆమెను సాధారణస్థితికి తేవడానికి సిపిఆర్ పద్ధతి అనుసరించారు. మూడు సార్లు షాక్ ఇచ్చారు. మరోపక్క చికిత్స ఇస్తూనే ఉన్నారు. వెంటనే ఎక్మో బృందాన్ని అప్రమత్తం చేశారు. స్పృహలో లేకుండా కళ్లు కదుపుతున్న లక్షణాలు కనిపించాయి. సాయంత్రానికి డయాలసిస్ కూడా చేశారు. ఇసిజిలో గుండెకొట్టుకోవడం కనిపించలేదు. మరుసటిరోజు అర్ధరాత్రి దాటే వరకు అదే కొనసాగింది. 5న ఎయిమ్స్ వైద్యుల సలహా మేరకు మెదడు సంబంధ పరీక్షలకు ప్రతిపాదించారు. ఆ రోజు రాత్రి 11 గంటలకు ఎక్మో కొనసాగించేలా ఆదేశించారు. ఏవి ఫలించలేదు. ఆమె మరణించినట్లు రాత్రి 11.30 గంటలకు ప్రకటించారు.

# 63.25కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు

### 65.81 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, అక్టోబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. చిన్న దేశాల్లో అయితే పెరుగుతున్న కేసులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి మొత్తం 63.25 కోట్లమందికి కరోనా సోకితే వారిలో 65.81 లక్షలమంది చనిపోయారు. మరో 38,608 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.13కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.36 లక్షలమంది చనిపోయారు. మరో 9906 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.51 కోట్ల మందికిపైగా నమోదు కాగా మరో 59.41 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.74 కోట్లమందికికరోనాసోకితే వారిలో 15.49 లక్షలమంది చనిపోయారు. 7891 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.28 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 31.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.25 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9581 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.62 లక్షలమంది పరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో 6.43కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.32 లక్షలమంది చనిపోయారు. మరో 10,137 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.26కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 2,57,766 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4.06 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.25 కోట్లమందికి కరోనాసోకి 21,434 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,09,613 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

## ఇటలీలో మొదటి మహిళాప్రధానిగా జార్జియా మెలోని ప్రమాణ స్వీకారం

**రోమ్, అక్టోబరు 22:** అతివాదకూటమికి చెందిన జార్జియా మెలోని ఇటలీ మొట్టమొదటి మహిళాప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. రెండోప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత మొట్టమొదటిసారి ఇటలీలో అతివాద కూటమికి చెందిన మహిళానేత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 45 ఏళ్ల మెలోని అధ్యక్షుడు సెర్గియో మాట్టరెల్లా సమక్షంలో ప్రధానిగా ప్రమాణస్వీకారంచేసారు. అంతకుముందురోజే ఆమెను ప్రభుత్వం ఏర్పాటుచేయాలని అధ్యక్షుడు ఆహ్వానించారు. 2012లో ఆమెస్థాపించిన బ్రదర్స్ ఆఫ్ ఇటలీపార్టీ, ఫోర్జా ఇటాలియా పార్టీ, మాట్టియో సాల్వినికి చెందిన అతివాద సిద్ధాంతాలపార్టీలు ఇటీవలి ఎన్నికల్లో ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. 24 మంది మంత్రులు ఆమెతోపాటే ప్రమాణస్వీకారంచేసారు. వీరిలో సాంకేతిక నిపుణులు ఐదుగురున్నారు. వీరు ఏపార్టీకి ప్రాతినిధ్యం వహించడంలేదు. మరో ఆరుగురు మహిళలున్నారు. సెప్టెంబరులో జరిగిన ఎన్నికల ప్రచారంలో మెలోని యూరోపియన్ యూనియన్ విధానాలవల్ల జాతీయ భద్రత ముఖ్యమని, యూరోపియన్ యూనియన్ గుత్తాధిపత్యాన్ని తరచూ ఆమె విమర్శిస్తూ ప్రచారంచేయడం ఆమెకు కలిసివచ్చింది. సాల్విని రైట్‌వింగ్ లీగ్‌పార్టీ మాత్రం అందుకు వ్యతిరేకం కాకపోయినా తటస్థంగా వ్యవహరిస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ తమకు స్ఫూర్తినేతగా భావిస్తూవచ్చింది. రష్యాపై యూరోపియన్ కూటమి ఆంక్షలను కూడా సాల్విని తరచూ ప్రశ్నిస్తూ వచ్చారు. అలాగే ఉక్రెయిన్‌పై దండయాత్రపరంగా రష్యాపై ఆంక్షలు విధించే అధికారాలెక్కడున్నాయంటూ ప్రశ్నించారు. దీనివల్ల ఇటలీ వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తున్నట్లు వాదించారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాం డర్‌లేయెన్ ఇటలీ ప్రధాని బాధ్యతలుచేపట్టిన మెలోనికి శుభాకాంక్షలు తెలియజేసారు. మెలోని ప్రభుత్వం మాజీ యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడుగాపనిచేసిన మారియోడ్రాగి ప్రభుత్వాని దించి ఆమె అధికారంలోకి వచ్చారు. 2021లో ఇటలీ అధ్యక్షుడు మ్యాటరెల్లా డ్రాగినీ నియమించారు. ఆనాటి కూటమి ప్రభుత్వంలో చేరేందుకు మెలోని నిష్కర్షగా తిరస్కరించారు. ప్రభుత్వాలు ఏర్పాటు అనేదిప్రజలే నిర్ణయిస్తారని ఆమె చెప్పారు. మహిళల ప్రగతికి ఆటంకంగా ఉన్న అద్దాలను తన విజయం బద్దలుకొడుతుందని తన ప్రచారంలో ప్రముఖంగా వినిపించిన మెలోని అనుకున్న ట్లుగానే తన లక్ష్యం సాధించి ప్రధానిగా బాధ్యతలుచేపట్టారు.



## ఇడి కేసులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఊరట

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ప్రముఖ బాలివుడ్‌నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఢిల్లీలోని పాటియాలా హౌస్‌కోర్టులో ఊరట లభించింది. ఆమె బెయిల్‌ను వచ్చేనెల పదవ తేదీవరకూ పొడిగించింది. సుఖేశ్‌చంద్రశేకర్ అనే వ్యక్తినుంచి జాక్వెలిన్ ఏడు కోట్ల విలువైన వస్తువులను బహుమతులుగా అందుకున్నారన్న కేసులో ఆమె విచారణను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె తాత్కాలిక బెయిల్‌పైఉన్నారు. బెయిల్ ముగుస్తున్న క్రమంలో ఆమె తన లాయర్‌ప్రశాంత్‌పాటిల్‌తోకలిసి కోర్టుకు హాజరయ్యారు. పిటిషన్‌ను విచారించిన కోర్టు రెగ్యులర్ బెయిల్‌పిటిషన్‌ను వచ్చేనెల 10వ తేదీ విచారిస్తామని అప్పటివరకూ తాత్కాలిక బెయిల్‌ను పొడిగిస్తున్నట్లు కోర్టు తెలిపింది. దీనితో ఆమెకు ఊరటకలిగినట్లయింది. 200 కోట్ల దోపిడీ కేసులకు సంబంధించి లగ్జరీ నిందితుడు సుఖేష్ చంద్రశేఖర్‌ను అరెస్టుచేసిన కేసులో ఇడిఅధికారులు జాక్వెలిన్‌పైనా కేసులునమోదుచేసారు. అంతకుముందు కోర్టులో ఇడి అధికారులు ఆమెకు బెయిల్‌మంజూరుచేసేందుకు వీలులేదని, జాక్వెలిన్ సాక్ష్యాలు తారుమారుచేసారని మొబైల్‌ఫోన్‌నుంచి మొత్తం డేటాను తొలగించారని ఆరోపించింది. విచారణకు జాక్వెలిన్ సహకరించడంలేదని, భారత్‌నుంచి వెళ్లిపోవాలని చూస్తోందని ఆమెపేరు లుకౌట్ సర్క్యులర్‌లో ఉన్నందున ఆమె అలా చేయలేకపోయిందని ఇడి తెలిపింది. ముఖాముఖి విచారణలో ఫెర్నాండెజ్ సహకరించలేదనిఇడి వాదించింది. విచారణకు ఆమె వైఖరి ఎంతమాత్రం తోడ్పాడునివ్వలేదన్నారు. ఢిల్లీలో జైలులో ఉన్న సుకేష్ చంద్రశేఖర్ అనేక మందిని మోసం చేసినట్లు ఇడి గుర్తించింది. ఫోర్టిస్ హెల్త్‌కేర్‌ప్రమోటర్ సివిందర్ మోహన్‌సింగ్ సతీమణి అదితిసింగ్‌ను కూడా మోసంచేసినట్లు ఇడి అభియోగాలునమోదుచేసింది. ఫెర్నాండెజ్‌తోపాటు మరో బాలివుడ్ నటి నోరా ఫతేహీకూడా సుఖేష్‌నుంచి లగ్జరీ కార్లు, ఖరీదైన బహుమతులు పొందారని ఇడి అభియోగాలునమోదుచేసిన సంగతి తెలిసిందే. సుఖేష్‌కు సంబంధించిన అన్ని నేరాల గురించి జాక్వెలిన్‌కు తెలుసుకునని ఆతనికి పెళ్లయిందని తెలిసి కూడా ఫెర్నాండెజ్ ఆతనితో ఆర్థిక లావాదేవీలు నడిపారని ఆరోపించారు.

## ఐదు వారాల్లో పదవి నుంచి వైదొలగుతా..

### పాక్ ఆర్మీచీఫ్ జనరల్ కమర్ జావేద్ బజ్వా



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ బాధ్యతల నుంచి వైదొలుగుతానని జనరల్ కమర్ జావేద్ బజ్వా తెలిపారు. మరో ఐదువారాలపాటు మాత్రమే తాను పదవి లో కొనసాగుతానన్నారు. 62ఏళ్ల బజ్వా మరోసారి తన పదవిని పొడిగించుకోనని తెలిపారు. గతంలో ఓసారి బజ్వా పదవీకాలాన్ని పొడిగించగా అది నవంబర్ 29తో ముగియనుంది. దేశ రాజకీయాల్లో సైన్యం ఎలాంటి పాత్ర పోషించబోదని బజ్వా అన్నారు. బజ్వా అనంతరం ఆర్మీ చీఫ్ ఎవరవుతారన్న దానిపై ఆసక్తి నెలకొన్నది. ఆర్మీ చీఫ్ రేసులో లెఫ్టినెంట్ జనరల్ షహిర్ షంషాద్ మీర్జా,లెఫ్టినెంట్ జనరల్ అజర్ అబ్బాస్, లెఫ్టినెంట్ జనరల్ నుమాన్ మహమూద్ రజా, లెఫ్టినెంట్ జనరల్ ఫయాజ్ అహ్మద్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఒక్కసారిగా 12మంది మేజర్ జనరల్స్‌కు బజ్వా పదోన్నతులు కల్పించారు. 2016లో బాధ్యతలు చేపట్టిన బజ్వా పదవీకాలం 2019లో ముగియగా, అప్పటి ఆ దేశ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ 2019వరకూ పొడిగించారు. ఇమ్రాన్‌ఖాన్‌పై ఐదేళ్లపాటు రాజకీయ పదవులు చేపట్టకుండా ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేసిన నేపథ్యంలో బజ్వా ప్రకటన రావడం గమనార్హం.

## పాత పింఛన్‌ను పునరుద్ధరిస్తామన్న పంజాబ్ సర్కార్



**చండీగఢ్ :** దీపావళి సందర్భంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ ఆ రాష్ట్ర ఉద్యోగులకు శుభవార్త చెప్పారు. ఆ రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న సిపిఎస్ పింఛన్ విధానం స్థానంలో పాత పింఛన్ పథకాన్ని(ఒపిఎస్) పునరుద్ధరిస్తామని తెలిపారు. కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేబినెట్ సమావేశంలో దీనిపై సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నాం. దీంతో, లక్షలాది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుం దని మాన్ చెప్పారు. సిపిఎస్‌ను రద్దుచేయాలని గత కొన్నేళ్లుగా ఆ రాష్ట్ర ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాత పింఛన్ తీసుకొస్తామని ఆమ్ ఆద్మీపార్టీతోపాటు కాంగ్రెస్‌కూడా హామీ ఇచ్చింది. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా ఆ రాష్ట్రంలో ఎన్నికలప్రచారం సందర్భంగా పాతపింఛన్‌పై హామీ ఇచ్చారు. దీని వల్ల ఆ రాష్ట్రంలో 2004 తర్వాత ప్రభుత్వఉద్యోగాల్లో చేరిన లక్షా 60వేల మందికి లబ్ధి చేకూరనున్నది.

### గుజరాత్‌లో వాహనదారులకు బంపర్ ఆఫర్

## వారంరోజులపాటు ట్రాఫిక్ జరిమానాల తొలగింపు



**గాంధీనగర్:** దీపావళి పండుగ సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని వాహనదారులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈ నెల 21 నుంచి 27వరకు వాహ నదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా, ఆ రాష్ట్ర పోలీసులు ఎలాంటి జరిమానా విధించరు. హెల్మెట్ ధరించకపోయినా, లైసెన్స్ లేకపోయినా ఫైన్‌కట్టాల్సిన అవసరంలేదు. అయితే,ఫైన్ విధించరు కదా..అని ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వెళ్లాలనుకోవద్దని ఆ రాష్ట్ర హోంమంత్రి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సూచించారు.నిబంధనలు పాటించాలని వాహనదారులకు పోలీసులు సూచిస్తారని కూడా ఆయన తెలిపారు. ఓవేళ పొర పాటున ఉల్లంఘిస్తే ఈ వారం రోజులపాటు ఫైన్ విధించరని ఆయన తెలిపారు. ఈ ఆఫర్‌ను నెటిజన్లు, రాజకీయ నేతలు తప్పుపడుతున్నారు. ఇదొక ఎన్నికల ఎత్తుగడ అని విమర్శిస్తున్నారు. ఎన్నికల లబ్ధి కోసం వాహనదారుల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నారని మండిపడుతున్నారు.

## ఎన్నికలతో సంబంధం ఉన్నవారి బదలీలపై ఇసిఐ సీరియస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు నేరుగా సంబంధం ఉన్న అధికారుల బదలీలపై తాము అడిగిన నివేదికలపై ఎందుకు స్పందించలేదని గుజరాత్‌ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపిలపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఇందుకు సంబంధించి వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఎన్నికలకు వస్తున్న తరుణంలో హడావుడిగా అధికారుల బదిలీలు ఎందుకుచేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. ఎన్నికలతో నేరుగా సంబంధం ఉన్న అధికారులు సిబ్బందిని వారి సొంత జిల్లాల్లో నియమించడానికి వీలులేదు. అందుకు నిబంధనలు కూడా అంగీకరించవు. సొంతజిల్లాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన వారిని కూడా అనుమతించరు. ఆగస్టు 1వ తేదీనే ఇందుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం లేఖలు రాసింది. సెప్టెంబరు 30వ తేదీలోగా వివరణ ఇవ్వాలనికోరింది. ఆగస్టు 1వ తేదీ మరోసారి గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ ప్రధాన కార్యదర్శులు, సిఇఒలకు లేఖలురాసి ఎలాంటి అధికారుల బదిలీలు చేయవద్దని ఆదేశించింది. అందులోనూ ఎన్నికలప్రక్రియతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవారిని ప్రస్తుతం వారు పనిచేస్తున్న ప్రాంతాల్లోనే కొనసాగించాలని సూచించింది. అలాగే సొంతజిల్లాల్లో మూడేళ్లకుపైబడి పనిచేసినవారిని అక్కడినుంచి బదలీచేయాలనిసూచించింది.2023 జనవరి 31, హిమాచల్‌ప్రదేశ్‌లోను, గుజరాత్‌కు 2023 ఫిబ్రవరి 28వ తేదీనాటికి మూడేళ్ల పూర్తికాని వారిని బదిలీలు చేయకూడదు. అయితే సొంతజిల్లాల్లో సుదీర్ఘకాలంపనిచేసినవారిని ఆప్రాంతాలనుంచి బదలీచేయవచ్చని కూడా సూచించింది.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
జిల్లా అటవీ అధికారి కార్యాలయం, మెదక్
స్వల్పకాలిక టెండర్ నోటీసు
లేఖ సంఖ్య. 1118/2018/S4 తేది: 20.10.2022
తెలియచేయునది ఏమనగా నర్సరీల కోసం Gusseted పాలిథీన్ బ్యాగులు (6"x8" (300 గేజ్/75 Microns), 9"x11" (400 గేజ్/100 Microns), 14"x15" (450 గేజ్), మరియు 18"x18" (600 గేజ్) (పారదర్శక) సంచులు సరఫరా కోసం సీల్ట్ టెండర్లు కోరనైనది. ఆసక్తి గల టెండరుదారులు టెండర్ షెడ్యూలును, నిబంధనలు మరియు షరతులు గల ఫారంలు అటవీ శాఖ కార్యాలయం, మెదక్ నుండి ప్రభుత్వ ఆఫీసు వేళలలో 22.10.2022 నుండి 26.10.2022 మధ్యాహ్నం 1.00 గంటలలోపు, రూ.1000=00 నగదు రూపములో చెల్లించి పొందగలరు మరియు ఈకార్యాలయము నుండి తీసుకొన్న టెండరు ఫారములు మాత్రమే ఉపయోగించవలెను. తేది: 26.10.2022 సాయంత్రం 4.00 గంటలలోపు టెండరు ఫారములు జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయములో టెండరు బాక్సులో వేయగలరు. మరియు తేది: 27.10.2022 రోజు ఉదయం 11.00 గంటలకు ...
DIPR.No.1995-PP/CL/Advt/1/2022-23 తేది: 22.10.2022 సం/- జిల్లా అటవీ అధికారి, మెదక్.

hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
7వ అంతస్తు, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA చట్టం, 2008 విభాగము 15(3) క్రింద ప్రజానోటిఫికేషన్
(ప్రభుత్వ మెమో నం. 1096/Plg.I(1)/2022, తేది: 26.08.2022)
DIPR.No.8152-PP/CL/Advt/1/2022-23, తేది: 22.10.2022 సం/- మెట్రోపాలిటన్ కమీషనర్ తరఫున, HMDA

ఈశాన్య రైల్వే
రైల్వే ఉద్యోగ నియామక సెల్
స్పోర్ట్స్ మరియు గైడ్స్ కోటాను బట్టి 2022-23
సంవత్సరానికి ఉద్యోగ నియామకం
ఎంప్లాయిమెంట్ ప్రకటన నం.NER/RRC/SG/2022-23 తేది:22.10.2022,
దరఖాస్తు చివరి తేది: 21.11.2022
విపులమైన సమాచారానికి 22.10.2022 తేదీ గల ఎంప్లాయిమెంట్ న్యూస్ మరియు N.E. రైల్వే యొక్క వెబ్‌సైట్ www.ner.indianrailways.gov.in ను దయచేసి చూడండి.
CPRO/RRC-04
రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్, గోరఖ్‌పూర్
ఏ ప్రయాణ సంబంధిత సమాచారాన్ని మొబైల్ నెం.09794845955కు SMS పంపండి.
"రైలులో మండించే ప్రమాద వస్తువులతో ప్రయాణం చేయవద్దు"

## టిఎస్ఐఐసి కార్యాలయంలో లక్ష్మీపూజ

### చైర్మన్ గ్యాదరి బాలమల్లు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో సుభిక్షంగా ఉండాలని టిఎస్ఐఐసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు అన్నారు. ఇందుకు శక్తి స్వరూపిని అయిన లక్ష్మీదేవి అమ్మవారు కెసిఆర్‌కు అన్ని విధాలా అండగా నిలవాలని వేడుకున్నారు. శనివారం టిఎస్ఐఐసి కార్యాలయంలో ఎండి నర్సింహారెడ్డితోపాటు ఇతర అధికారులతో కలిసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణతోపాటు భారతదేశం కెసిఆర్ పాలనలో అన్ని రంగాలలో పురోగమించే వేలా అమ్మవారు శక్తిని ఇవ్వాలని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, టిఆర్ఎస్ నాయకులు గుడాల భాస్కర్, సీక చంద్రశేఖర్, రోషం బాలు, వడ్ల నందు, ఆంజనేయ సునీల్‌కుమార్, బుక్యరవి నాయక్, నాగరాజు, టిఎస్ఐఐసి జిఎం రేవతిబాయి, దేవల్ల శ్రీనివాస్‌లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కళ్లజోడు లేకుండా చదవలేకపోతున్నా



### మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** జీవం చేసుకోవడం కొంచెం కష్టమే అయినా, కళ్ల జోడు లేకుండా నేను ఇప్పుడు చదవలేకపోతున్నానని, అధికారికంగానే వయస్సు మీరుతుందని మంత్రి కెటిఆర్ అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ రాజీనామాను ఉద్దేశించి ట్వీట్ చేశారు. ఆర్థిక విధానాల్లో విఫలమైన బ్రిటన్ ప్రధాని లిజ్ కేవలం 45 రోజుల్లో తన పదవికి రాజీనామా చేశారన్నారు. భారత్‌లో మాత్రం 30 సంవత్సరాలలో లేనంత నిరుద్యోగం, 45 ఏళ్లలో లేనంత ద్రవ్యోల్బణం, ప్రపంచంలోనే అతి ఎక్కువ ఎల్పిజి ధరలు, అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోవడం వంటి వాటిని మన ప్రధాని ఇచ్చారన్నారు.

## 25 నుంచి 28 వరకు దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్

### 28న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 29న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 పేరుతో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి 28 వరకు రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి మాత్రమేనని స్పష్టం చేశారు. 26 నుంచి 28 వరకు వెబ్ ఆప్షన్ల అవకాశం కల్పించారు. 28న స్పెషల్ కేటగిరి అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. ఈ నెల 29న సీట్ల కేటాయింపు చేస్తారు. సీట్లు పొందిన వారు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ నెల 29 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. సెల్ఫ్ రిపోర్ట్ చేసిన వారు 31న నేరుగా కాలేజీలో చేరాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## డిఏవి స్కూల్‌ను ప్రభుత్వమే నడిపించాలి

### యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలి

### సిపిఎం, తెలంగాణ పేరెంట్స్ కమిటీ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని దయానంద్ ఆంగ్లో వేదిక్(డీఏవీ) పబ్లిక్ స్కూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తానే నడిపించాలని సీపీఎం హైదరాబాద్ నగర కమిటీ, తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్(టీపీఏ) డిమాండ్ చేసింది. డీఏవీ స్కూల్‌లో చిన్నారిపై అఘాయిత్యం ఘటనపై లోతైన విచారణ జరిపి.. స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని నగర కార్యదర్శి ఎం శ్రీనివాస్, టీపీఏ నాయకులు పద్మారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఘటనకు కారణమైన డ్రైవర్‌ను కఠినంగా శిక్షించాలని.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్కూల్ వ్యవహారశైలిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాలికలకు తగిన రక్షణ కల్పించే వ్యవస్థల ఏర్పాటుపై తగిన చర్యలు చేపట్టాలన్నారు. స్కూల్ గుర్తింపు రద్దు చేయాలన్నా ప్రభుత్వం నిర్ణయం సరైందే అయినప్పటికీ పేరెంట్స్‌కు భారంగా మారే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే డొనేషన్లు, ఫీజులు చెల్లించినందున మళ్లీ ఇతర స్కూల్స్‌లో చెల్లించే పరిస్థితి ఏర్పడవచ్చున్నారు. పేరెంట్స్‌పై భారం పడకుండా విద్యార్థులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. డీఏవీ స్కూల్‌ను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నడిపించాలని వారు డిమాండ్ చేశారు.

## సిసిఎస్‌కు చిక్కిన వాహనాల దొంగలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** నగర సిసిఎస్ పోలీసులు ముగ్గురు వాహనాల దొంగలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి రెండు కార్లు ఒక మోటార్ సైకిల్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ మీడియాకు వెల్లడించారు. శివార్లలోని బాలా పూర్‌కు చెం దిన సయ్యద్ అహ్మద్ (30) ఓ ఆటో డ్రైవర్. అయితే కొన్నేళ్ల క్రితమే ఇతను దారితప్పి దొంగగా మారాడు. ఇతని సహచరుడు కాలాపత్తర్‌కు చెందిన సయ్యద్ ఒమర్ (22) కూడా ఆటో డ్రైవర్‌గా వున్నాడు. ఇతను కూడా దొంగతనాలలో ఆరితేలాడు. వీరితోపాటు శాలిబండకు చెందిన షేక్ అమీర్ (21) కూడా దొంగతనాలు చేయడం లో దిట్టగా పేరొందాడు. ఈ ముగ్గురు పాత నేరగాళ్లు కావడం గమనార్హం. వీరిని గతంలో పలుమార్లు అరెస్టు చేశారు. జైలు నుంచి బెయిలుపై విడుదలయ్యాక కూడా వీరి ప్రవర్తనలో మార్పురాలేదు. తాజాగా చందానగర్, అత్తాపూర్‌లో రెండు కార్లు, బాలానగర్‌లో ఒక పల్సర్ వాహనాన్ని వీరు దొంగిలించారు. వీరిపై నిఘా వుంచగా ముగ్గురు దొరికిపోయారు. నిందితుల వద్ద నుంచి రెండు కార్లతో పాటు ఒక పల్సర్ మోటార్ సైకిల్‌ను జప్తు చేశారు. నిందితులను రిమాండుకు తరలించారు.

# రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు అందజేత

### ● సికిందరాబాద్‌లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (మెట్టుగూడ), అక్టోబరు 22, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విడియో కాన్ఫరెన్స్ ద్వార జాతీయ స్థాయిలో 10లక్షల మంది సిబ్బందికి రోజ్‌గార్ మేళా రిక్రూట్ మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం సకింద్రాబాద్ రైల్ కళారంగ్ హాల్లో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఎంపికైనా అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందించి మాట్లాడుతూ దేశంలో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రధాని నరేంద్రమోది అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్రమోది డిజిటల్ ఇండియా, స్మార్ట్ సిటి మిషన్, పునరుజ్జీవనం, అటల్ మిషన్‌తో కార్యక్రమాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. మౌళిక సదుపాయాల కల్పన అభివృద్ధి కోసం పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం, విక్రాంత్ వంటి యుద్ధ నౌకల తయారీని దేశీయంగా ప్రోత్సహిస్తోందన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికోసం కేంద్రం రూ.1,20,000 కోట్లను కేటాయించిందన్నారు. రూ.650 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని చెప్పారు.



అభ్యర్థికి నియామక పత్రాన్ని అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో ఎంపిలు బండి సంజయ్, డా. లక్ష్మణ్, జిఎం అరుణ్‌కుమార్ జైన్

చర్లపల్లి రైల్వే శాటిలైట్ టెర్మినల్ పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. దమరైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ జాతి పునర్నిర్మాణంలో యువతకు ఉపాధి అవకాశాలు కొత్త ఆవిర్భావానికి నాంది కలికే ఇలాంటి కార్యక్రమంలో జోన్‌లో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మ ణ్, కరీంనగర్ ఎంపి బండి సంజయ్, సికిం ద్రాబాద్ డివిజనల్ మేనేజర్ ఎ.కె గుప్తాతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## డిఎస్సీ-2008 మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలివ్వాలి

### హైకోర్టు తీర్పును అమలు చేయాలి

### సిఎం కెసిఆర్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** డీఎస్సీ-2008లో మెరిట్ సాధించిన బీఈడీ అభ్యర్థులకు హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఉద్యోగాలు కల్పించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు లేఖ రాశారు. డీఎస్సీ-2008లో సెకండరీ గ్రేడ్ టీచర్ ఉపాధ్యాయుల నియామకం కోసం బీఈడీ, డీఈడీ వారికి సమాన అవకాశాలు కల్పిస్తూ డిసెంబర్ 6, 2008లో నోటిఫికేషన్‌ను విడుదల చేశారని కూనంనేని సీఎంకి రాసిన లేఖలో గుర్తు చేశారు. అయితే నోటిఫికేషన్ వచ్చిన తరువాత డీఈడీ అభ్యర్థులకు 30 శాతం రిజర్వేషన్ కల్పించడం వలన బీఈడీ అభ్యర్థులు తమ ఉద్యోగావకాశాలు కోల్పోయరాని అన్నారు. ఇందుకుగానూ నష్టపోయిన బీఈడీ మెరిట్ అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 8 వారాల్లో ఉద్యోగాల్లోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సెప్టెంబర్ 27, 2022న హైకోర్టు ఆదేశించిందని గుర్తు చేశారు. 2016లో డీఎస్సీ-2008 మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలిస్తామని వరంగల్‌లో హామీ కూడా ఇచ్చారని కూనంనేని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీఈడీ మెరిట్ అభ్యర్థులకు ఇటీవల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం నేటికి ఆ ప్రక్రియ పూర్తికాకపోవడంతో మెరిట్ అభ్యర్థు ల్లో నిరుత్సా హం పెరిగిపోతుందన్నారు. కాబట్టి డీఎస్సీ-2008 బీఈడీ మెరిట్ అభ్యర్థులకు హైకోర్టు తీర్పును అనుసరించి ఉద్యోగాలు వెంటనే కల్పించాల్సిం దిగా కోరుతున్నట్టు కూనంనేని సాంబశివరావు సీఎం కేసీఆర్‌కి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## ఇంటర్ ఒకేషనల్‌లో 100 శాతం సిలబస్

### ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిట్టల్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో 100 శాతం సిలబస్‌ను కొనసాగించాలని నిర్ణయించిన నేపథ్యంలో.. రాష్ట్రంలోని ఇంటర్ ఒకేషన్ కోర్సు ల(22కోర్సు లు)కు కూడా 100 శాతం సిలబస్‌నే కొనసాగించనున్నట్టు ఇంటర్ విద్య కమిషనర్ నవీన్ మిత్తల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 2022లో జరిగే ఇంటర్ ఒకేషనల్ వార్షిక పరీక్షలకు.. అలాగే 2023లో జరిగే ఇంటర్ ఒకేషనల్ అడ్వాన్స్‌డ్‌సప్లిమెంటరీ పరీక్షలు కూడా 100 శాతం సిలబస్‌తోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులకు అందజేస్తున్న ఇంటర్మీడియట్ పాఠ్య పుస్తకాల్లో వెనుక భాగంలో పరీక్షా పత్రాల మోడల్ పేపర్లను ప్రచురించామని వాటిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు.

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ గ్రేడ్ 2 సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులకు పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. సూపర్‌వైజర్ పోస్టుల భర్తీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ ఏడాది జనవరి నెల 2వ తేదీన అంగన్వాడీ గ్రేడ్ 2 సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి సంబంధించి పరీక్ష నిర్వహిస్తే ఇంత వరకూ తుది ఎంపిక ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన పలువురు కమిషనర్ దివ్య లేకపోవడంతో ఇతర అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

## నవంబర్ 1 నుంచి 10 వరకు ఓపెన్ స్కూళ్లలో ఇంటెన్సివ్ అడ్మిషన్ డ్రైవ్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నవంబర్ 1 నుంచి 10 వరకు ఇంటెన్సివ్ అడ్మిషన్ డ్రైవ్‌ను కొనసాగించాలని ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఇంటెన్సివ్ అడ్మిషన్ డ్రైవ్ ఎలా కొనసాగించాలనే ప్రణాళిక ప్రొసీడింగ్స్‌ను ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారుల(డీఈవో)కు పంపించారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడి యట్‌లో అడ్మిషన్లకు ఇదే చివరి అవకాశం కాబట్టి అన్ని శాఖలతో కోఆర్డినేట్ చేసుకొని అడ్మిషన్లన ప్రక్రియను కొనసాగించేలా డిఇఒలు చర్యలు తీసుకోవాలని సొసైటీ డైరెక్టర్ సూచించారు.

## మునుగోడులో గెలిచేది కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతే

### ఎవరేం మాట్లాడినా అధిష్ఠానం చూసుకుంటుంది: ఎంపి ఉత్తమ్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న మునుగోడు ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలవబోతున్నారని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కోదాడలో నూతన రైల్వేలైన్ కోసం అనేకసార్లు ప్రయత్నం చేసినట్లు తెలిపారు. చాలామంది కేంద్రమంత్రులతో కలిసి విజ్ఞప్తి చేసానన్నారు. కోదాడ, హుజుర్‌నగర్ ప్రాంతాలు అన్ని రకాల ఉత్పత్తుల సామర్థ్యం ఎక్కువ ఉంటుందన్నారు. మెరుగైన ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీ ఉండే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. డోర్నకల్, మిర్యాలగూడ మధ్యలో కొత్తరైల్వే లైన్ సాంక్షన్ అయిందన్నారు. హుజుర్‌నగర్, కోదాడ మీదుగా ఈ లైన్ వెళ్తుందన్నారు. 93 కిలోమీటర్లు ఉండే ఈ లైన్‌కు రూ.1294 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. నాలుగు సంవత్సరాలలోపు ప్రాజెక్టు పూర్తవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై నేను మాట్లాడను అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏం మాట్లాడిన అధిష్ఠానం చూసుకుంటుందన్నారు. ఇది ఏఐసిసి విషయం అన్నారు. ఓవైపు మునుగోడు బై పోల్స్, మరోవైపు రాహుల్‌గాంధీ పాదయాత్ర ఉన్నాయని, ఈ సమయంలో కాంట్ర వర్సీ విషయాలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయనని అన్నారు. తనది నల్గొండ జిల్లా అయినంత మాత్రాన స్పందించాల్సిన అవసరం లేదన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలవబోతున్నారని, ఆ విషయంలో గురించి మాట్లాడదామని అన్నారు. ఎవరు ఏం మాట్లాడిని మునుగోడు ప్రజలు పట్టించుకోరు అన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు మునుగోడు ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు. మునుగోడు ప్రజలు ఈ సారి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# మునుగోడు ఉపఎన్నిక కృత్రిమ ఎన్నిక

### ● ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** మునుగోడు ఉపఎన్నిక కృతమ ఎన్నిక అని తుంగతుర్తి టిఆర్ఎస్ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ వ్యాఖ్యానించారు. ఉప ఎన్నిక ప్రచారానికి వస్తున్న ప్రతిపక్ష నాయకులు మునుగోడు నియోజకవర్గానికి ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేస్తారో మాత్రం చెప్పడం లేదని మండిపడ్డారు. బిజెపి నాయకులను మునుగోడు ప్రజలు తరిమి కొడుతారని పేర్కొన్నారు. శనివారం టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ఆయన ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, ఎన్.భాస్కరరావులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా మునుగోడులో బిజెపి నేతలు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని తప్పుపట్టారు. రాచకొండకు రూ.1000 కోట్లు కేటాయించే దమ్ము కిషన్‌రెడ్డికి ఉందా? ఒక దొంగను రక్షించేందుకు బిజెపి నేతలు మునుగోడు మీద పడుతున్నారని దుయ్యబట్టారు. మునుగోడులో బిజెపి నేతలను తరిమి కొడతారని పేర్కొన్నారు.

ఉప ఎన్నిక సందర్భంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు చీకటి ఒప్పందా లను కుదుర్చుకున్నాయని ఆరోపించారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అది స్పష్టమైందని, ఎందుకు వెంకరెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఎందుకు చర్యలు తీసుకోదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులు అంతా మళ్లీ టిఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. రాజగోపాల్‌రెడ్డి పైసలతో అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నాడని, ఆయన రాజగోపాల్‌రెడ్డి కాదు, రాజగప్పాల్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. కెసిఆర్ గురించి ఇష్టా రాజ్యంగా మాట్లాడితే నాలుక చీరేస్తామన్నారు. సైదిరెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉపఎన్నిక వచ్చిన ఎన్నిక కాదని, తెచ్చిన ఎన్నిక మాత్రమేనని తెలిపారు. సొంత లాభం కోసమే బిజెపి ఉప ఎన్నిక తీసుకొచ్చిందన్నారు. చిన్నపిల్లల్ని ప్రచారానికి వాడుకొని ఓటర్లు మా వైపు ఉన్నారని చెప్తున్నారన్నారు. మునుగోడు గాని, రాష్ట్రానికి గాను ఒక్క పైసా పని చేశారా? ఒక్కనాడైనా నియోజకవర్గంలో రాజగోపాల్ రాత్రి నిద్ర చేశాడా? అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రజల మీద ఆధార పడితే, బిజెపి మాత్రం గుర్తులు, ఇడిల మీద ఆధారపడుతుందని పేర్కొన్నారు.

## పెంచిన ఇంజినీరింగ్ కామన్ ఫీజులను ప్రభుత్వమే భరించాలి

### ● బిసి సంక్షేమ శాఖ కార్యదర్శికి జాజుల శ్రీనివాస్‌గౌడ్ వినతి



బూర వెంకటేశంకు వినతిపత్రం ఇస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** ఈ విద్యాసంవత్సరంలో ఇంజినీరింగ్ చదివలే విద్యార్థుల కామన్ ఫీజులను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఆ ఫీజును ప్రభుత్వమే భరించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి బూర వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదివే విద్యార్థుల ఫీజులను పెంచుతూ ఉన్నత విద్యాశాఖ తెచ్చిన జీవో 37ప్రకారం గతంలో ఉన్న కామన్ ఫీజును 35వేల నుంచి 45వేలకు పెంచిందని, ఫీజులు ఎంతశాతం పెంచినా అంతశాతం ఇచ్చేఅవకాశం బిసి విద్యార్థులు ప్రస్తుతం లేదన్నారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 10వేల ర్యాంకులోపు వచ్చిన వారికి మొత్తం ఫీజులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని 10వేల పైబడి వచ్చిన బిసి విద్యార్థులకు కేవలం కామన్‌ఫీజు కింద 35వేలు మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు.

పెంచిన కామన్‌ఫీజు రియంబర్స్‌మెంట్‌ను 45వేలకు పెంచుతూ జీవో చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కేంద్రకమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్‌గౌడ్, బిసి యువజన సంఘం కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో డబ్బు కలకలం

### కారులో 64.30 లక్షల నగదు లభ్యం

### సీజ్‌చేసి కోర్టుకు అప్పగించిన పోలీసులు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త, అక్టోబరు 22:** ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివవారం డబ్బు కలకలం సృష్టించింది. పోలీసుల తనిఖీల్లో ఓ కారులో 64.30 లక్షల నగదు పట్టుపడింది. ఇబ్రహీంపట్నం సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలో కొత్తపేట్ గ్రామానికి చెందిన కమటాల వేణుగోపాల్, ఆయన కుమారుడు కళ్యాణ్‌కృష్ణ టీఎస్07జిఏ8786 గల ఎస్‌క్రాస్ కారులో శనివారం మధ్యాహ్నం ఇబ్రహీంపట్నం ప్రాంతానికి వచ్చారు. కాగా తహసీల్దారు కార్యాలయం సమీపంలో ఎస్ఐ మారయ్య సిబ్బందిలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా డబ్బు పట్టుపడింది. కాగా ఈ డబ్బు మునుగోడు ఎన్నికల ప్రచారానికి తరలి స్తున్నారని అనుమానిస్తున్నామని ఆయన చెప్పారు. కాగా ఈ డబ్బు ఓ ప్లాటుకు సంబంధించినదని రిజిస్ట్రేషన్ నిమిత్తం డబ్బును తీసుకొచ్చినట్లు వేణుగోపాల్ చెప్తున్నారు. సరైన పత్రాలు చూపని కారణంగా ఈ డబ్బును సీజ్‌చేసి కోర్టుకు అప్పగించినట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.

## అదనపుకట్నం వేధింపులు తట్టుకోలేక కూతురుసహా బావిలోదూకి తల్లి ఆత్మహత్య

**జహీరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మరో మూడు రోజుల్లో కూతరు మొదటి సంవత్సరం పుట్టినరోజు జరుపుకోవాల్సి ఉండగా కన్న కూతురుని తీసుకుని బావిలో దూకి తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన మొగుడంపల్లిలో చోటు చేసుకుంది. డిఎస్‌పి రఘు కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో శుక్రవారం సాయంత్రం సంఘటన చోటు చేసుకుంది. కర్ణాటకలోకి చించోలి తాలుకా ఎంపల్లి గ్రామానికి చెందిన జైపాల్, కవితి దంపతుల కూతురు అంబిక (23)ను మొగుడంపల్లి గ్రామానికి చెందిన కిష్టయ్యగౌడ్ కుమారుడు సతీష్‌గౌడ్‌తో రెండు సంవత్సరాల క్రితం వైభవంగా వివాహం జరిపించారు. పెళ్లయిన మొదట్లో ఆనందంగా సాగిన వీరి సంసారంలో అదనపు కట్నం కోసం వేదింపులు ప్రారంభం అయ్యాయి. అత్తింటి వారు అడిగినప్పుడల్లా కూతరు సంతోషం కోసం జైపాల్ డబ్బులు ఇస్తూ వచ్చాడు. అదే అదునుగా భావించిన అత్తింటి వారు అంబిక గర్భవతిగా ఉన్నప్పుడు 3 లక్షలు, డోలారోహణ కార్యక్రమం అప్పుడు 15వేలు అందచేస్తూ వచ్చినా అంబిపై అత్తింటి వేదింపులు ఆగలేదు. మరో మూడు రోజుల్లో పాప నక్షత్ర మొదటి పుట్టిన రోజు వేడుకలు జరగాల్సి ఉండగా 20వేల రూపాయల తేవాలని అంబికపై అత్తింటి వేదింపులు అధికం అయ్యాయి. అత్తింటి వేదింపులు తట్టుకోలేక, పుట్టింటి వారిని ఇబ్బందులకు గురిచేయలేక జీవితంపై విరక్తి చెందిన అంబిన తన ఏడాది పసిపాపతో గ్రామ శివారులోని లాల్‌సాబ్ బావిలోదూకి ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న చిరాగ్‌పల్లి పోలీసులు బావిలో నుంచి ఇరువురి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అంబిక తండ్రి జైపాల్ ఫిర్యాదు మేరకు కేసు చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి రఘు వివరించారు.



## ధాన్యం కొనుగోళ్లు వాయిదా

### ఇంకా ప్రారంభం కాని కేంద్రాలు

### వర్షాల భయంతో ముమ్మరంగా వరి కోతలు

### మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు

### ధాన్యం అమ్మేందుకు రైతుల ఎదురుచూపులు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు నెల రోజులు అవుతున్నా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగానికి ఆదిలోనే ఆటంకాలు ఎదురవుతున్నాయి. తుపానులు, అల్పపీడనాలు, ఆవర్తనాల ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉందున తెలంగాణలో వానకాలం ధాన్యం మార్కెట్లోకి వెల్లువెత్తే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వరి చేలు కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఈ నెల 22వ తేదీన ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తామని ప్రకటించినా అది వాయిదాపడింది. మళ్లీ ఎప్పుడు ప్రారంభించాలనేదానిపై అధికారుల్లో స్పష్టత లేకుండా పోయింది. వానాకాలం సీజను ముగిసి, యాసంగి సాగు ప్రారంభమైనా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖలు తీవ్ర ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని కల్లాలు, రోడ్ల మీదే రాశులుగా పోసి ఎదురు చూపులు చూస్తున్నారు. ఈ వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే 154 శాతంతో వరి అగ్రస్థానంలో నిలిచింది. వరి సాధారణ విస్తీర్ణం 42.04 లక్షల ఎకరాలకు గాను 64.55 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. తద్వారా 1.51 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, ఖమ్మం, కామారెడ్డి, నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్, కరీంనగర్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ముందస్తుగా వరి సాగు చేయడంతో ఇప్పుడు జోరుగా చేలను కోస్తున్నారు. ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రం మొత్తం మీద దాదాపు 7,000 ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవసరం అవుతాయని అంచనా. ఇందుకు గోనె సంచులు, తేమ కొలిచే పరికరాలు, తూకం తూసే యంత్రాలు తదితర వాటిని సమకూర్చాల్సి ఉంటుంది. ఇవి ఏ మేరకు అవసరం అవుతాయనేదానిపై ఇప్పటి వరకూ అధికారులు ఒక స్పష్టతకు రాకపోవడం విశేషం. కాగా ధాన్యం మద్దతు ధర ఏ గ్రేడ్‌కు క్వింటాల్‌కు 2,060 రూపాయలు, సాధారణ రకానికి 2,040 రూపాయలు చొప్పున కేంద్ర ధరల నిర్ణయక కమిటీ నిర్ణయించింది. దెబ్బతిన్న, రంగు మారినా, మొలకలు, పురుగు పట్టిన ధాన్యం5 శాతం లోపు, మిశ్రమం 6 శాతం, అపరిపక్వత, కుంచించుకుపోయిన ధాన్యాం 3 శాతం, తేమ 13 నుండి 14 శాతం మించకుండా ఉండాలనేది కేంద్రం మార్గదర్శకాల్లో పేర్కొంది. అయితే ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు వర్షాలు పడతాయోనన్న భయంతో బిక్కుబిక్కు మంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు.



ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

## భారత న్యాయవ్యవస్థలో అత్యంత గౌరవనీయులు జస్టిస్ చిన్నప్పరెడ్డి

### సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 22, ప్రభాతవార్త:** మానవ హక్కులపై చారిత్రాత్మకమైన తీర్పులను వెలువరించిన గొప్ప న్యాయమూర్తి జస్టిస్ ఓ.చిన్నప్పరెడ్డి అని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భారత ప్రజాన్యాయవాదుల సంఘం(ఐఏపీఎల్) ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఓ.చిన్నప్పరెడ్డి నూరేళ్ళ నివాళి' పేరుతో సభ ఐఏపీఎల్ ఉపాధ్యక్షుడు ఎం.వెంకన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పేదల పక్షపాతి అని కీర్తించారు. ఆధునిక భారత రాజ్యాంగంగా నిర్వచించబడిన అనేక అంశాలు, మరుక్షణ తీర్పులను ఆయన వెలువరించారని, ఆయన గొప్ప మానవతావాది అని అన్నారు. భారతీయ న్యాయవ్యవస్థలో అత్యంత గౌరవనీయమైన సభ్యుల్లో ఒకరు జస్టిస్ చిన్నప్పరెడ్డి అని అన్నారు. ఎన్నో గొప్ప తీర్పులిచ్చినా సామాన్య జీవితాన్ని గడిపారని, తెలుగు సమాజం సగర్వంగా స్మరించుకునే గొప్పవ్యక్తుల్లో చిన్నప్పరెడ్డి ఒకరన్నారు. 1971లో విప్లవ రచయితలైన చెరబండరాజు, నిఖిలేశ్వర్, జ్వాలాముఖులపై రెచ్చగొట్టే ఉపన్యాసాలు, ప్రభుత్వాలను పడగొట్టే రచనలు చేశారంటూ వారిపై పెట్టిన పీడీ ఏక్ట్ డిటెన్షన్ ఆర్డర్ తప్పని నిరూపించి రద్దు చేసి వారి విడుదలకు ఆదేశించారని గుర్తుచేశారు. కవులు, రచయితలు సృజనలు,ఆలోచనలు, ఆదర్శాలు ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ హక్కుల వినియోగమే అంటూ ప్రజా ఉద్యమాలను అణచివేసే నాసా, జాతీయ భద్రతా చట్టాన్ని ప్రజా ఉద్యమకారులపై ప్రయోగించడాన్ని అడ్డుకున్నారని వివరించారు. ఎన్నో తీర్పులను ఇటు హైకోర్టు న్యాయమూర్తిగా, అటు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా చారిత్రాత్మకమైన తీర్పులను వెలువరించారని అన్నారు. ఈ సభలో సహాయ కార్యదర్శి డి.సురేశ్‌కుమార్, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం డాక్టర్ డాక్టర్ మురళి కర్ణం తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండగ వేళ బాణాసంచా దుకాణాల హంగామా

### ఎక్కడా కానరాని భద్రతా ఏర్పాట్లు
### జాగ్రత్తలు, సూచనలతో సరిపెడుతున్న
### పోలీసు, అగ్నిమాపక విభాగాలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా దీపావళి పండగ సందడి మొదలయ్యింది. ఈ ఏడాది సూర్య గ్రహణం కారణంగా ఒక్కరోజు ముందుగానే దీపావళి పండగ జరుపుకుంటుండడం తెలిసిందే. వాస్తవానికి ఆశ్వయుజ మాస అమావాస్య మంగళవారం కాగా అదే రోజున దీపావళి జరుపుకోవాల్సి వుంది. పంచాంగం ప్రకారం, క్యాలెండర్‌లో ముందుగా తెలిపిన వివరాల ప్రకారం మంగళవారమే దీపావళి పండగ. కానీ ఆ రోజున సూర్య గ్రహణం వుండడం, సూతకాలం 12 గంటల పాటు వుండడంతో దీపావళి పండగను ఒక రోజు ముందుగా అంటే సోమవారం జరుపుకోవాలని ఆగమన పండితులు చెప్పడంతో దేశ వ్యాప్తంగా అదే రోజు జన పండగను జరుపుకోనున్నారు. సోమవారం నాడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాయి కూడా. దీంతో దీపావళి పండగ ఈ ఏడాది ఒకరోజు ముందుగా వచ్చేసిందని చెప్పాలి. దీపావళి పండగ విషయం ఇలావుంటే పండగకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే మొదలయ్యాయని చెప్పాలి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల బాణాసంచా దుకాణాలు పెద్ద సంఖ్యలో ఏర్పాటు కాగా ఇదే సమయంలో హోల్ సేల్ దుకాణాల నిర్వాహకులు కూడా తమవంతుగా వ్యాపారాలు సాగించసాగారు. ఇదే సమయంలో బస్తీలు, గ్రామాల్లో చిన్నపాటి టపాసుల దుకాణాలు వెలిశాయి. దీపావళి పండ గకు గడువు సమీపిస్తుండడంతో బాణాసంచా వ్యాపారులు తమ సరుకును విక్రయించేపనిలో పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే టపాకాయల ధాం....ధాం....లు పేలుతున్నాయి. ఇదంతా ఇలావుంటే రాష్ట్రంలోని అనేకచోట్ల బాణా స ంచా దుకాణాల వద్ద భద్రతా ఏర్పాట్లు పెద్దగా లేవని ఆయా ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులు చెబుతున్నాయి. నిబంధనల ప్రకారం బాణాసంచా దుకాణాలు బహిరంగ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలలోనే ఏర్పాటు చేయాల్సి వుండగా హైదరాబాద్ సహా రాష్ట్రంలో అనేకచోట్ల జనావాసాల మధ్యనే పెద్ద సంఖ్యలో ఇవి వెలియడం చెప్పుకోదగ్గ అంశం. ఇదే సమయంలో బాణాసంచాలకు సంబంధించిన గోదాములు సైతం జనావాసాల మధ్యనే వుండడం గమనార్హం. రహదారుల పక్కన, జనం ఎక్కువగా వుండే మురికివాడల్లో ఇరుకురోడ్ల పక్కన కూడా బాణాసంచా దుకాణాలు వెలియడం మరో విశేషం. దీనివల్ల ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే జరిగే ఘోరాలకు ఎ వరు బాధ్యత వహిస్తారో...? అగ్నిమాపక, పోలీసు విభాగాలకే తెలియాలి. హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో 2002లో శాంతి ఫైర్ వర్క్స్‌లో సంభవించిన అగ్ని ప్ర మాదం అదే భవనం పై భాగంలో వున్న లాడ్జిలో నిద్రిస్తున్న ఏడుగురి ప్రాణాలను హరించిన విషయం ఇప్పటికీ పీడకలలా వెంటాడుతూనే వుంది. ఈ ఘటన తరువాత బేగంబజార్‌లో పరిస్థితి ఏ మాత్రం మారలేదు సరికదా బాణాసంచా దుకాణాలు మరిన్ని ఈ ప్రాంతంలో వెలిశాయి. శాంతి ఫైర్ వర్క్స్ దుర్ఘటన తరువాత ఇదే ప్రా ంతంలో గల రెండు బాణాసంచా దుకాణాల్లో భారీ అగ్ని ప్రమాదాలు సంభవించినా భారీ ఆస్తినష్టం తప్ప అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణహాని తలెత్తలేదు. అయితే వ రిస్థితి ఎప్పుడు ఒకేలా వుండదని ఆయా ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు. శాంతి ఫైర్ వర్క్స్ తరువాత 2008లో పా ఇనాయత్ గంజ్ పరిధిలో గల జోషివాడిలో చాటుమాటుగా బాణాసంచా తయారు చేసే ఓ ఇంట్లో సంభవించిన పేలుడులో 12 మంది బాలలు మరణించడం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటన ఆ ప్రుట్లో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి, దొంగచాటుగా బాణాసంచా తయారు చేసేవారిపై



కఠినంగా వ్యవహరించడంలో సర్కారు సఫలమైనా నా ఇదే బాణాసంచా దుకాణాల ఏర్పాటు విషయంలో కఠినంగా వ్యవహరించలేక పోయిందనే విమర్శలు వున్నాయి. నగరంలోని పలుచోట్ల బాణాసంచా దుకాణాల వ ద్ద దీపావళి పండగ రోజున చిన్నపాటి ప్రమాదాలు అనేకం జరిగి పలువురు మరణించిన ఉదంతాలు కూడా వున్నాయి. ఈ ఘటనలకు అక్కడ భద్రతా ఏర్పాట్లు సవ్యం గా లేక పోవడం కారణంగా తేలింది. ఈ ఘటనల తరువాత కూడా అగ్నిమాపక, పోలీసు విభాగాలు పాఠాలు నేర్వలేదని చెప్పాలి. కొన్ని నియమాలు విధించి దుకా ణాలకు అనుమతులు ఇస్తున్న అధికారులు అవి సక్రమంగా అమలవుతున్నాయా...? లేదా అనేది చూడడం లేదని చెప్పాలి. ఈ క్రమంలోనే ఏదైనా ప్రమాదాలు సంభవి స్తే అగ్నిమాపక యంత్రాలు వచ్చేసరికే ఘోరాలు జరిగిపోతున్నాయి. ఇక బాణాసంచా దుకాణాల నిర్వాహకులతో పాటు వీటిని కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచనలు చేయసాగారు.

## దేశంలోనే అతిపెద్ద స్కాం 'కాళేశ్వరం'

### ఆ ప్రాజెక్టులో రూ.70వేల కోట్ల అవినీతి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దేశంలోనే అతిపెద్ద స్కాం కాళేశ్వరం ప్రాజెక్టు అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నా మెదడు, నా రక్తం, నా చెమట అని కెసిఆర్ అన్నాడని, అందుకే మూడు సంవత్సరాలలో మునిగిపోయిందని వ్యాఖ్యానించారు. శనివారం పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆమె మాట్లాడుతూ కాళేశ్వరం అద్భుతమైన ప్రాజెక్టు మోసం అంటూ చేశారని, కాళేశ్వరంలో రూ.70వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నప్పుడు రూ.38వేల కోట్ల ప్రాజెక్టు వ్యయంతో 16లక్షల 40వేల ఎకరాలకు నీళ్లివ్వాలని ప్లాన్ చేస్తే కెసిఆర్ కమిషన్ల కోసం రీ డిజైన్ పేరుతో రూ.1.20లక్షల కోట్లకు పెంచారని ఆరోపించారు. ప్రాజెక్టు కాస్టు మూడింతలు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ అదనపు టిఎంసి అంటున్నారు, ఇదెక్కడి లాజిక్ అంటూ ప్రశ్నించారు. రెండు టిఎంసిలు పెంచి 18 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పారన్నారు. ఇస్తామన్న నీటికి, ఇచ్చిన నీటికి పొంతన ఉందా అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు తీసుకున్న లోన్‌కే 2023 సంవత్సరం నుంచి రూ.13వేల కోట్ల అప్పు కట్టాలన్నారు. ఇంకా ప్రాజెక్టు ఖర్చు పెంచుతూనే పోతున్నారన్నారు. ఇది దేశంలోనే అతి పెద్ద స్కాం అని, ఈ ప్రాజెక్టు 2జికి ఏమీ తీసుపోని స్కాం అన్నారు. మన రాష్ట్రానికే కాదు దేశానికి సంబంధించిన ప్రతి టాక్స్ పేయర్ డబ్బు అన్నారు. రేవంత్‌రెడ్డి, బండి సంజయ్ జీతగాళ్లు అంటూ ఎద్దేవా చేశారు. తాము ఢిల్లీకి వెళ్లి సిబిఐకి, కాగ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కానీ పాలన మీద నమ్మకం లేక డబ్బులు పెట్టి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అశ్వత్థామరెడ్డి తదితరులు

## ఎన్నికల కోసమే ఆర్టీసి కార్మికులకు డిఎ ప్రకటన

### ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** మునుగోడు ఎన్నికల నేపథ్యంలో ఆర్టీసి కార్మికులకు డిఏ ప్రకటన చేశారని ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ మండిపడింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ నేతల అశ్వత్థామరెడ్డి, తిరుపతి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు రావాల్సి న పే రివిజన్, బాండ్ల డబ్బులు, సిసిఎస్ బకాయిలు, ఉద్యోగ భద్రత లాంటి అంశాలను పక్కన పెట్టి కంటితుడుపు చర్యగా మూడు డిఏలు అని ప్రచారం చేసుకుని ఇచ్చింది మాత్రం కేవలం రెండు డిఏలేనన్నారు. మొదటి నుంచి ఆర్టీసి కార్మికుల పట్ల ముఖ్యమంత్రి వైఖరి సరిగా లేదని విమర్శించారు. తెలంగాణ కోసం జరిగిన సకలజనుల సమ్మెకు సంబంధించిన బకాయిలు ఇప్పటివరకు చెల్లించని ప్రభుత్వం ఎన్నికలవేళ తప్పుడు ప్రచారాలు చేసుకుంటుందని అన్నారు. ఆర్టీసి సంస్థలు కారుణ్య నియామకాలు రెగ్యూలర్‌గా జరపడంతోపాటు 2013బాండ్ల డబ్బులు చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. కంటి తుడుపు చర్యలతో మభ్యపెట్టాలని చూస్తే కార్మికులు అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## రాజకీయ ప్రయోజనాలకే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా

- అభద్రతా భావంతో వణికిపోతున్న బిజెపి నేతలు
- ఆ భయంతోనే ప్రాంతీయ పార్టీలను అస్థిరపరిచే కుయుక్తులు
- మీట్ ది ప్రెస్‌లో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాజీయ ప్రయోజనాల కోసమే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, మునుగోడుకు ఉప ఎన్నిక తీసుకువచ్చారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మునుగోడులో బిజెపి గెలువదు అని తేల్చి చెప్పారు. కేంద్రంలో మోదీ ఇమేజ్ కూడా రోజురోజుకు తగ్గుతుందన్నారు. బిజెపికి కెసిఆర్ భయం పట్టుకుందని ప్రతిపక్షాలు లేకుండా మూడోసారి కూడా గెలవాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్‌ద ప్రెస్‌కార్యక్రమానికి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు.తెలంగాణకు కెసిఆర్‌ను పరిమితం చేసేలా కుట్రలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రాల రైతులు తమ గ్రామాలను తెలంగాణలో కంపాలని కోరుతున్నారన్నారు. గత ప్రభుత్వాలు మునుగోడు ఫ్లోరోసిస్ సమస్యకు పరిష్కారం చూపలేదని తెలంగాణ ప్రభుత్వం ఆరేండ్లలో మిషన్ భగీరథనీళ్లతో ఫ్లోరోసిస్‌కు చెప్ పెట్టిందన్నారు. నల్గొండ కాంగ్రెస్ నేతలు ఎదిగారు తప్ప అక్కడి సమస్యలు మాత్రం తీర్చలేదన్నారు. గత ఉప ఎన్నికల్లో వ్యక్తుల ప్రాబల్యంతోనే గెలిచారని బిజెపి పార్టీ వల్ల కాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టి ఆస్థానంలోకి రావాలని బిజెపి ప్రత్నిస్తుందని ఒక పార్టీలో ఉండి ఇంకో పార్టీతో టచ్‌లో ఉన్నానని చెప్పడం దిగజారుడుతనమని నిప్పులు చెరిగారు. ఒకవ్యక్తిని కొనటానికి మోదీ రూ.18వేలకోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారని .. రూ.18వేల కోట్ల కాంట్రాక్టు వచ్చిన తర్వాత రాజగోపాల్‌రెడ్డి బలమైన అభ్యర్థనని ..ప్రజల్లో మాత్రం బలహీనఅభ్యర్థి అని విమర్శించారు. మునుగోడులో ఉన్న సమస్యలు తీర్చింది కెసిఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. దేశంలో మనువాదం తీసుకువచ్చి వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు బిజెపి యత్నిస్తుందన్నారు. బిజెపిని ఓడగొట్టేందుకు టిఆర్ఎస్ పోరాడుతుందని మంత్రి ఉద్ఘాటించారు. అందుకే కమ్యూనిస్టులు మాతో కలిసి వస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లోనూ మాతో కలిసి పనిచేస్తారని మంత్రి స్పష్టం చేశారు. రాజీనామాతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్మడం లేదని ప్రజాస్వామ్యంలో ఎన్నికలే గీటురాయన్నారు ఫలితం రాబోయే సాధారణ ఎన్నికలపై తప్పక పడుతుందన్నారు. మునుగోడులో ఓడిపోతే పదవి నుంచి తీసివేస్తారనే భయం రేవంత్‌రెడ్డికి పట్టుకుందని కాంగ్రెస్ వారిని ఓడగొట్టడానికి వేరే పార్టీవారు అవసరం లేదని వారినేతలే చాలన్నారు. బిఆర్ఎస్‌తో తెలంగాణ అస్తిత్వానికి ఏం ప్రమాదం లేదు. మేము ఉద్యమంలో తెచ్చిన ఉప ఎన్నికలకు మునుగోడు ఉప ఎన్నికను పోల్చుకోవద్దు అని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సూచించారు.



## విద్యుత్ కొనుగోలు బకాయిలు చెల్లించాల్సిదే

### ఇఆర్సీ కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** సౌర విద్యుత్‌ను సరఫరా చేసిన కంపెనీలకు పడిన బకాయిల చెల్పింపులకు సంబంధించి విద్యుత్ నియంత్రణా మండలి (ఈఆర్సీ) కీలక నిర్ణయం తీసుకుంది. సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసిన సందర్భంగా సంబంధిత కంపెనీలకు బకాయిలు పడిన మొత్తాలను చెల్లించాల్సిందేనని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు (టిఎస్ డిస్కంలు) తెలంగాణ విద్యుత్ నియంత్రణా మండలి స్పష్టం చేసింది. తెలంగాణ డిస్కంలు దాదాపు 5 వేల మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు సౌర విద్యుత్ కేంద్రాల డెవలపర్లతో గతంలో ఒప్పందం చేసుకున్నాయి. సోలార్ విద్యుత్ సంస్థలతో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రకారం ఇక నుండి ఏ నెలకు ఆ నెలే చెల్లింపులు చేయాలని తేల్చిచెప్పింది. అంతేకాకుండా 45 రోజుల్లోగా ఇప్పటి వరకూ ఆయా సౌర విద్యుత్ సంస్థలకు బకాయిలు ఉన్న మొత్తాన్ని ఆలస్య రుసుముతో సహా చెల్లించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో దాదాపు 1,550 కోట్ల రూపాయలకు పైగా బకాయిలను చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.

## పాన్‌షాపు యజమానిని తుపాకీతో బెదరించిన యువకుడు అరెస్ట్

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 22, ప్రభాతవార్త :** పాన్ షాపు యజమానిని కంట్రీమెడ్ తుపాకీతో బెదిరించిన ఓ యువకుడిని మొగల్‌పుర పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మొగల్‌పుర ఎస్ఐ వినోద్



తెలిపిన వివరాలు కథనం ప్రకారం.. పాతబస్తీ యా కుత్‌పుర మౌలాకా చిల్లా ప్రాంతానికి చెందిన మహ్మద్ వాజిద్ ఉద్దీన్ అలి యాస్ వాజిద్ (27) రాపిడో. బిబిబజార్ చౌరస్తాలో మహ్మద్ ఫహద్ నిర్వహిస్తున్న సబీలా పాన్ షాపులో వాజిద్ శనివారం ఉదయం మూడు సిగరెట్లు కొన్నాడు.సిగరెట్లకు 21 రూపాయలు చెల్లించవలసి ఉండగా 10 రూపాయలు మాత్రమే వాజివ్ ఇచ్చాడు.ఈ విషయంలో వాజిద్ పాన్ షాపు యజమాని మహ్మద్ ఫహద్‌ల మధ్య వివాదం జరిగింది.


కోపంలో వాజిద్ తన వద్ద ఉన్న కంట్రీమెడ్ తుపాకీని చూపించి డబ్బులు అడిగితే చంపుతానని బెదిరించాడు.కంట్రీమెడ్ తుపాకీని చూపించటంతో భయపడి పోయిన పాన్ షాప్ యజమాని మహ్మద్ ఫహద్ ఈ విషయమై మొగల్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు.పోలీసులు నింధితుడిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి కంట్రీమెడ్ తుపాకిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును మొగల్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చుక్క పడని బిందు సేద్యం

### కేంద్ర నిధులు వెనక్కి
### అమలు కాని రాయితీలు
### వాటా సొమ్ము విడుదల చేయని
### ఉద్యాన శాఖ

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** బిందు సేద్యానికి బడ్జెట్‌లో ప్రతీ ఏటా నిధులు కేటాయిస్తున్నా తమ వంతు వాటా సొమ్మును విడుదల చేయడంలో ఉద్యాన శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో కేంద్రం నుండి వచ్చే నిధులు వెనక్కి పోతున్నాయి. దీంతో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించాలనే లక్ష్యంతో చేపట్టిన బిందు సేద్యం రాష్ట్రంలో ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కి అన్న చందంగా అమలు జరుగుతోంది. గతంలో మంజూరైన బిందు సేద్యానికి సంబంధించి దాదాపు 330 కోట్ల రూపాయల మేర పెండింగ్‌లో ఉన్నట్లు కిందిస్థాయి అధికారులు చెబుతున్నారు. బిందు సేద్యం నిమిత్తం 2015-16లో 308 కోట్ల రూపాయలు, 2016-17లో 302.50 కోట్ల రూపాయలు, 2017-18లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో కలిపి 287.24 కోట్ల రూపాయలను కేటాయించారు. ఇక 2018-19 బడ్జెట్‌లో 127 కోట్ల రూపాయలు, 2020-21లో 600 కోట్ల రూపాయలతో బిందు సేద్యాన్ని అమలు చేయాలని నిర్ణయించినా అధికారుల తీరుతో అది కార్యరూపం దాల్చలేదు. బిందు సేద్యం ద్వారా ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన రైతులకు 100 శాతం రాయితీ, వెనుకబడిన తరగతులు, సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీ, ఇతర రైతులకు 80 శాతం రాయితీని అధికారులు ఇస్తున్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందుకు ఒక ఎకరానికి లక్ష రూపాయల మేర సబ్సిడీ వచ్చేది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ 10 జిల్లాల్లోకేవలం 12 లక్షల ఎకరాల విస్తీర్ణంలో బిందు సేద్యాన్ని సాగులోకి తీసుకొచ్చింది. గత మూడేళ్లుగా ప్రోత్సాహం లేక బిందు సేద్యం గణనీయంగా తగ్గిపోయింది. తెలంగాణలో గరిష్టంగా 12.5 ఎకరాలకు 6 లక్షల రూపాయల మేర సబ్సిడీ అందించాలని నిర్ణయించారు. దీని కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులకు తోడుగా నాబార్డ్ నుండి 874 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 1,092 కోట్ల రూపాయల వ్యయంతో బిందు సేద్యం పనులు చేయాలని అధికారులు నిర్ణయించినా అందుకు ఒక అధికారి మోకాలడ్డుతున్నట్లుఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నా అధికారులు తమ వంతు వాటా సొమ్మును విడుదల చెల్లించకపోవడంతో బిందు సేద్యానికితీవ్ర విఘాతం ఏర్పడి ఈ పథకం అమలు దాదాపు నిలిచిపోయింది. ఈ మూడు సంవత్సరాల్లో బిందు సేద్యానికిఇచ్చే సబ్సిడీని అధికారులు పూర్తిగా నిలిపివేశారు. రాష్ట్రంలోని 25 లక్షల ఎకరాలను బిందు, తుంపర సేద్యం కిందకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకోగా అది వాస్తవ రూపం దాల్చడం లేదనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

తెలంగాణ ఏర్పాటుకు ముందుకు 2003 నుండి 2013 వరకూ మొత్తం 23 జిల్లాల్లో 12 లక్షల ఎకరాల్లో 2,074 కోటన లరూపాయ ఖర్చుతో డ్రిప్, స్ప్రింక్లర్ విధానంలో సాగు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 6.6 లక్షల ఎకరాల్లో బిందు సేద్యం పద్దతిన సాగు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రం మొత్తం మీద 56 లక్షల మంది రైతులు ఉండగా, కేవలం 2.40 లక్షల మంది మాత్రమే బిందు సేద్యం కింద సాగు చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తదుపరి 2015-16లో 99,643 ఎకరాలు, 2016-17లో 1,54,956 ఎకరాలు, 2017-18లో 2,23,565 ఎకరాలకు బిందు సేద్యాన్ని విస్తరించారు. అయితే తదుపరి 2018 నుండి బిందు సేద్యం తెలంగాణలో చదికిలపడింది. రాష్ట్రంలో బిందు, తుంపర సేద్యానికి అధికారులు సబ్సిడీని పూర్తిగా నిలిపివేసినట్లురైతులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండితెంగాణకు 2019-20 సంవత్సరంలో 294.39 కోట్ల రూపాయలు, 2020-21లో 88 కోట్ల రూపాయలు, 2021-22 సంవత్సరంలో బడ్జెట్‌లో 75 కోట్ల రూపాయలను కేటాయించినా, రాష్ట్రం నుండితమ వాటా నిధులను అధికారులు విడుదల చేయకపోవడంతోకేంద్ర నిధులు వెనుక్కిపోయే పరిస్థితి నెలకొందని కింది స్థాయి అధికారులు పేర్కొంటున్నారు.





## టిఎస్ఐఐసితో ఐజిబిసి ఒప్పందం

### డీల్‌పై సంతకం చేసిన టిఎస్ఐఐసి ఎండి నర్సింహారెడ్డి

### 40 పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్(టిఎస్ఐఐసి), ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సి ల్(ఐజిబిసి)తో ఒప్పందం కుదుర్చుకున్నాయి. శనివారం హైటెక్‌సిటీలో జరిగిన కార్యక్రమంలో టిఎస్ఐఐసి ఎండి నర్సి ంహారెడ్డి ఒప్పందంపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రీన్ సిటీస్, గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో ముందుకుపోతున్నట్లు తెలిపారు. గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 కొత్త ఇండస్ట్రియల్ పార్కులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. గ్రీనరి కోసం 30శాతం స్థలాలను కేటాయిస్తున్నామన్నారు. ఐజిబిసి తరుపున గుర్‌మిత్ సిన్హా ఆరోరా, సిఐఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, ఐజిబిసి అడ్వయిజరీ కమిటీ చైర్మన్ సురేష్, చీఫ్ ఇంజనీర్ శ్యాంసుందర్‌లు పాల్గొన్నారు.

## రైతులను ముంచిన నకిలీలు

### పూత, కాత లేని మొక్కలు

### భారీగా నష్టపోయిన పత్తి రైతులు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో నకిలీ విత్తనాలు రైతులను నిండా ముంచాయి. మంచి విత్తనం చేతికొస్తే పంట దిగుబడి పెరుగుతుందన్న ఆశతో కొనుగోలు చేస్తే రైతులను కడగండ్ల పాలు చేసింది. చేను ఏపుగా పెరిగినా మొక్కలకు పూత, కాత లేకపోవడంతో భారీగా నష్టపోయినట్లు రైతాంగం కన్నీటి పర్యాంతమవుతున్నారు. ప్రధానంగా నకిలీ బారిన పడిన వాటిలో మహబూబ్‌నగర్, గద్వాల, ఖమ్మం, ఆదిలాబాద్, మహబూబాబాద్ తదితర జిల్లాకు చెందిన పత్తి రైతులు అధికంగా ఉన్నారు. సర్టిఫైడ్ విత్తనాలని చెప్పి కొందరు ఏజెంట్లు, కంపెనీల ప్రతినిధులు నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టినట్లు తెలిసింది. ఈ విత్తనాలను నాటిన తదుపరి చేలు ఏపుగా పెరిగాయి. అయితే అవి పూత పూయకపోగా, కొన్ని చోట్ల పూత పూసినా కాత రాకపోవడంతో ఏమి చేయలేక రైతులు ఎదిగిన చేనును పీకివేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత వానాకాలం సీజనులో గత ఏడాది కంటే ఎక్కువగా పత్తిని సాగు చేశారు. ప్రధానంగా రాష్ట్రంలోని గద్వాల, ఖమ్మం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట్, వరంగల్, జనగామ, కొత్తగూడెం, నారాయణ్‌పేట్, నాగర్‌కర్నూలు, నల్లగొండ, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో రైతులు భారీగా సీడ్, కమర్షియల్ పత్తి పంటలను సాగు చేస్తున్నారు. ఈ సీజనులో రాష్ట్రం మొత్తం మీద 50 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయగా, గత ఏడాది కంటే 3.30 లక్షల ఎకరాలు ఎక్కువ. ఇందులో ఎక్కువగా కమర్షియల్ పంటనే రైతులు సాగు చేశారు. దీన్ని అవకాశంగా చేసుకుని అధిక దిగుబడులను ఆశ చూపి అక్రమార్కులు నకిలీ విత్తనాలను అంటకట్టినట్లు చెబుతున్నారు. మంచి విత్తనం చేతికొస్తే పంట దిగుబడి పెరుగుతుందని ఆశపడి విత్తనాలు కొనుగోలు చేసి నాటితే ఇప్పుడు తమను నకిలీ పేరుతో కడగండ్ల పాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే నకిలీ విత్తనాలు నాటిన రైతులు పంట వచ్చే పరిస్థితి లేకపోవడంతో గద్వాల తదితర జిల్లాల్లో పత్తి చేలను పీకివేస్తున్నారు. ఈ జిల్లాలోని ఐజ మండలం సంకాపురం, ఈడుగోనిపల్లి గ్రామాల్లోని రైతులు దాదాపు 25 వేల ఎకరాల్లో పాలమూరు సీడ్స్ పీసీహెచ్66, బీటీ2 బంజన్ రకం పత్తి విత్తనాలను నాటారు.

ఈ విత్తనాలు నాటిన తదుపరి చేలు పచ్చగా, ఏపుగా పెరిగడంతో రైతులు పత్తిపై భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే పూత మాత్రం రాకపోవడం, అక్కడక్కడా వచ్చినా కాత లేకపోవడంతో ఖంగుతిన్నారు. పత్తి చెట్లకు పూత, కాత లేకపోవడంతో తాము మోసపోయామని రైతులు గ్రహించారు. అలాగే ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాలోని పలు ప్రాంతాల్లో కమర్షియల్ పత్తి విత్తనాలు నాటిన పలువురు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. పత్తి చేలు బాగా ఎదిగినా చూద్దామన్నా పూత కనపించకపోవడంతో అయోమయానికి గురవుతున్నారు. పత్తి చేలకు ఇప్పటికే సుమారు లక్ష రూపాయలకు పైగా అప్పు తెచ్చి పలువురు రైతులు పెట్టుబడి పెట్టారు. ఇప్పుడు కాత లేకపోవడంతో చేసిన అప్పును ఎలా తీర్చాలో అర్థం కాక మానశికంగా కుంగిపోతున్నారు. మరికొన్ని చోట్ల భారీ వర్షాలతో నల్లరేగడి వంటి కొన్ని నేలల్లో పత్తి రైతులకు నష్టం జరిగింది, కొన్ని పొలాల్లో పూత, కాత నిలువ్వ లేదని వాపోతున్నారు.

# హ్యాపీబర్త్‌డే టు పాన్ఇండియా స్టార్ 'డార్లింగ్'



**ఒకపుడు కృష్ణుడు, రాముడు అంటే ఎన్టీఆర్ గుర్తొచ్చేవారు,. తెరపై ఆయన ఆహార్యం అలాంటిది.. అలా ఆరడుగుల ఎత్తు , గంభీరమైన స్వరం, కండలు తిరిగిన దేహంతో అమరేంద్ర బాహుబలిలా ప్రభాస్ ఠీవీగా నడిచివస్తుంటే.. రాజంటే ఇలా ఉండలి అన్పిస్తుంది.. ప్రపంచ వ్యాప్తంగా 2000 కోట్ల కలెక్షన్లు, కోట్లాది హృదయాల్లో స్థానం సంపాదించుకున్న ఆ కటౌట్‌కి మైనపు ప్రతిమను బ్యాంకాక్‌లో మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ప్రతిష్టించారు కూడ..**

ఒకప్పటి తెలుగు సినిమా అంటే కమర్షియల్ చిత్రాలకు, అడపాదడపా వచ్చే ఫ్యామలీ చిత్రాలకుమాత్రమే జాతీయస్థాయిలో గుర్తింపు ఉండేది.. వంద కోట్ల రూపాయల వసూళ్ల కష్టంగా దాటే తెలుగు చిత్రాల పరిస్థితిని పూర్తిగా మార్చేస్తే నేటి తెలుగు దర్శకులు, ఈతరం నటులు అంతర్జాతీయ స్థాయిలో కలలు కనే ధైర్యం ఇచ్చింది ఒక చిత్రం. కెరీర్‌లో సక్సెస్‌తోఉన్న అతి ముఖ్మైన అయిదేళ్లను ఆచిత్రానికి అంకితం చేసి తెలుగుపరిశ్రమ గుర్తింపును బాక్సాఫీసు రూపు రేఖలను మార్చేసిన హీరో ప్రభాస్.. ఆయన నటించిన ఆ చిత్రమే 'బాహుబలి'. నిర్మాతగా ఉన్న తండ్రి సూర్యనారాయణరాజు హీరోగా చేసిన పెద్ద నాన్న కృష్ణంరాజు తర్వాత వారసుడిగా 'ఈశ్వర్' చిత్రంతో పరిశ్రమ లోకి అడుగుపెట్టి 'వర్షం,చత్రపతి, బిల్లా, డార్లింగ్, మిస్టర్ ఫర్ఫెక్ట్, మిర్చి, బాహుబలి ,సాహో వంటి భారీ విజయాలను సాధిస్తూ ప్రభాస్ 20 ఏళ్లలో ప్రతి చిత్రానికి చాలా కష్టపడుతూ, తనని తాను ఎప్పటికపుడు కొత్తగా మలచుకుంటూ ,రెబెల్‌స్టార్ నుంచి పాన్ ఇండియా స్టార్ స్థాయిని దాటి అంతర్జాతీయ అభిమానులను గెలుచు కున్నారు. అసలు ప్రభాస్ తేకపోతే బాహుబలి చిత్రమేలేదు. అంటూ దర్శకుడు రాజమౌళి స్వయం గా అన్నారంటే అతని డెడికేషన్ ఏస్థాయిలో ఉంటుందో అర్ధం చేసుకోవచ్చు... 20 ఏళ్లపాటు ప్రేక్షకుల హృదయాల్లో మకుటం లేని మహారాజులా ఎదుగుతూ, దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే స్థాయికి వచ్చినా కూడ ఏమాత్రం గర్వం లేకుం డా తన సహ నటులతో మిగతా బృందంతో ఆప్యాయంగా 'డార్లింగ్' అని పిలుస్తూ పిలిపించు కుంటూ ఉంటారు ప్రభాస్.. తన కెరీర్‌లో ఎలాంటి కాంట్రవర్సీ జోలికి పోకుం డా తనతో పనిచేసిన దిగ్గజ నిర్మాతలు, దర్శకులు మళ్లీ మళ్లీ తనతో పనిచే యాలనిపిస్తుంది అని చెబుతున్నా రంటే నటుడిగా తన వ్యక్తిత్వం ఎలాం టిదో అర్థమవు తుంది.. ప్రస్తు తం ప్రభాస్ చిత్రం కోసం టాలీవుడ్, బాలీవుడ్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎదురుచూ స్తున్నారు.నేషనల్ అవార్డు గెలుచుకున్న దర్శకుడు ఓంరౌత్ దర్శకత్వం లో రామాయణం ఆధారంగా దాదాపు 500 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం ఆదిపురుష్... వాల్మీకి రామాయణంలో రాముడు వర్ణనకి తగ్గట్టుగా ఉండే ఆహార్యం సహజంగానే ఉన్న ప్రభాస్ ఇందులో రాఘవ రాముడిగా కన్పించనుండగా,పూర్తి 3డి టెక్నాలజీతో రూ.250 కోట్ల విలువైన విజువల్స్ ఎఫెక్ట్స్‌తో ఈచిత్రం కన్పించనుంది. వైజయంతి మూవీస్ లాంటి ప్రఖ్యాత నిర్మాణ సంస్థలో దాదాపు 500 కోట్ల బడ్జెట్‌తో భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంగా తెరకెక్కతున్న ప్రాజెక్టు కె పై విపరీతమైన అంచనాలున్నాయి.. అమితాబ్ బచ్చన్, దీపికా పడుకొనే లాంటి పాన్ ఇండియన్ నటులు ఇందులో భాగమవు తుండగా, మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్‌తో ప్రభాస్ తోవడవ్వ టంతో ఈ చిత్రానికి ప్రపంచదేశాల్లో భారీ మార్కెట్ ఏర్పడింది.. ఇది కాక అర్జున్‌రెడ్డి దర్శకుడు సందీప్ రెడ్డి వంగతోనూ దర్శకుడు మారుతి తోకూడ భారీ చిత్రాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. గత 20 ఏళ్లుగా ప్రభాస్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు.. వరదలు సంభవించినపుడు , కోవిడ్ తరుణంలో నూ ఎన్నో భారీ విరాళాలు అందించారు. అలాగే 1650 ఎకరాల్లో ఖాజిపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూమిని దత్తత తీసుకోవటమే కాక అందులో తన తండ్రి పేరు మీద ఏకో పార్క్ అభివృద్ధికి కావాల్సి న ఎన్నో సౌకర్యాలు సమకూర్చారు. చాలా రెబల్ స్టార్‌గా మాత్రమే కాక మంచిమనసున్న మహారాజుగా అందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ప్రభాస్ మరెన్నో అద్భుత విజయాలు సాధించాలని అక్టోబర్23న పుట్టినరోజు సందర్భంగా అభిమానులు హార్థిక శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# సంక్రాంతికి 'వీరసింహారెడ్డి' విశ్వరూపం చూస్తారు: బాలకృష్ణ




నటసింహ నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ ఎన్‌బికె 107 కు పవర్‌ఫుల్ టైటిల్ ఖారారైంది.మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి వీరసింహారెడ్డి టైటిల్‌ను ఖారారు చేశారు..టైటిల్‌ను వేలాది మంది అభిమానుల సమక్షంలో భారీగా లాంచ్ చేశారు. కర్నూలు కొండారెడ్డి బురుజుపై 3డి టైటిల్ పోస్టర్‌ను లాంచ్‌చేశారు.. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి వీరసింహారెడ్డి యాప్ట్ టైటిల్ .. సింహాపేరుతో బాలకృష్ణ చేసిన మెజారిటీ సినిమాలు భారీ బ్లాక్ బస్టర్లుగా నిలిచాయి.. టైటిల్ పోస్టర్ కూడ చాలా ఇంపాక్ట్ ఫుల్‌గా ఉంది.. టైటిల్ పోస్టర్ బాలకృష్ణ ఫెరోషియస్‌గా కన్పించాయి.. పోస్టర్‌పై గర్జించే సింహం బాలకృష్ణ క్యారెక్టర్‌ని ప్రతిభింబిస్తుంది.. టైటిల్ పోస్టర్‌లో బాలకృష్ణ ప్రత్యేక రూపొందించిన ఆయుధంతోవేటకు సిద్ధమైన సింహాలా కన్పిస్తున్నారు.. పులిచెర్ల 4 కి.మీ మైల్‌స్టోన్ కన్పిస్తోంది. టైటిల్ పోస్టర్ సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పింది. ఇప్పటికే ఫస్టలుక్‌తోపాటు ఫస్ట్ హంట్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈచిత్రాన్ని 2023 సంక్రాంతికి విడుదల చేస్తున్నట్టు టైటిల్ పోస్టర్ ద్వారా నిర్మాతలు వెల్లడించారు. టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు గోపీచంద్ మలినేని మాటాడారు. బాలకృష్ణ అభిమానిగా, ఆయన సమర సింహారెడ్డి చూసిన అభిమానిగా తీసిన సినిమా ఇది అన్నారు.ఫ్యాన్స్ అందరూ పండుగ చేసుకునేలా ఉంటుందన్నారు. సమర సింహారెడ్డి ఎలాంటి వైబ్రేషన్స్ క్రియేట్ చేసిందో అలాంటి వైబ్రేషన్ వీరసింహారెడ్డి ఇస్తుందన్నారు.. అభిమానులు ఊహించినదానికంటే రెండింతలు ఎక్కువ ఉంటుందన్నారు. సంక్రాంతి మన వీరసింహారెడ్డి విజృంభించ బోతుంద న్నారు. బాలకృష్ణగారిని డైరెక్టు చేయటం నా అదృష్టం అన్నారు. థియే టర్లలో మోత మామూలుగా ఉండదన్నారు.. ఫ్యాన్స్‌లా నేను కూడ థియేటర్‌లో చూడాలని ఎదురుచూస్తున్నా అని అన్నారు. సినిమా షూటిం గ్ ఇంకా 20 రోజులు ఉందని, కానీ ఇపుడు రిలీజ్ చేసిన ఈసినిమా బ్లాన్ బస్టర్ అవుతుందన్నారు.. అంత స్టఫ్ ఉందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నా కలని సాకారం చేస్తూ ఎక్కడా రాజీపకుండా ఈసినిమాను నిర్మించారన్నారు. సాయిమాధవ్ బుర్రా గారి డైలాగుల్లో వీరసింహారెడ్డి విశ్వరూపం చూస్తారన్నారు.. తమన్ సంగీతం మామూలుగా ఉండద‌న్నారు. సాంగ్స్, డాన్స్‌లు అదిరిపోతాయన్నారు. మన బాలయ్యను ఎలా చూడాలని అనుకుంటామో అలా ఉంటుంద న్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, మంచి రోజు మంచి విష యం చెప్పాలని మంచి ప్లేస్ కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద టైటిల్ లాంచ్ చేస్తున్నామన్నారు. ఈ సినిమా సమరసింహారెడ్డి రోజుల్లోకి తీసుకెళుతుందన్నారు. మంచి పాట లు, ఫైట్లు, డ్యాన్సులు, డైలాగులు ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా అన్నారు. ఈసినిమా ఘనవిజయం సాధిస్తుందని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ, గన్‌షాట్‌గా చెబుతున్నాను.. సూపర్‌డూపర్ హిట్ కొడుతున్నామన్నారు. ప్రేక్షకులకు, అభిమానులకు కావాల్సి అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయన్నారు. తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకోబోతున్నామన్నారు. ఈ సినిమాను రాసే అవకాశం ఇచ్చిన బాలకృష్ణగారికి, గోపీచంద్ గారికి, నిర్మాతలకు కృతజ్ఞతలు అన్నారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచ్త్రిరంలో దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్, కీలకపాత్రలు పోషిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిసు_న్నారు.. స్టార్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందిస్తున్నారు.

# బిగ్గెస్ట్ ఛాలెంజ్‌తో తీసిన చిత్రమే 'ఊర్వశివో ..రాక్షసివో'

సూపర్‌హిట్ చిత్రాలనునిర్మించిన జిఎ2 పిక్చర్స్‌లో అల్లు శిరీష్ తాజా చిత్రం ఊర్వశివో .రాక్షసివో.. ఈచిత్రానికి రాకేష్ శశి దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో అల్లు శిరీష్ సరసన అనూ ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది. అనూప్ రూబెన్స్, అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. జిఏ2 పిక్చర్స్‌పై ధీరజ్ మొగిలినేని నిర్మించారు.. విజయ్ ఎం సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం నవంబర్ 4న విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ హైదరాబాద్‌లోని దస్‌బల్ల హోటల్‌లో మీడియాతో మాట్లాడారు.అల్లు అరవింద్ మాట్లాడూత, కోవిడ్ కారణ:గా ఈసినిమా కొన్ని ఇబ్బందులు పడ్డా ఫైనల్‌గా నవంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. ఇలాంటి మంచి కథను ఇచ్చిన భరధ్వాజ గారికి ధన్యవాదాలు అని అన్నారు. జూబ్లీహిల్స్ కుర్రాడిని మిడిల్ క్లాస్‌కు చూయించాలి.. అనేది బిగ్గెస్ట్ ఛాలెంజ్‌లో మిడిల్ క్లాస్ అబ్బాయిగా చక్కని బిహేవియర్‌తో పర్ఫెక్ట్‌గా యాక్ట్ చేయటం జరిగిందన్నారు. చూసినవారంతా బాగా ఎంజాయ్ చేస్తారన్నారు.. ఈనెల 30న ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందన్నారు. నిర్మాత భరద్వాజ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని దర్శకుడు చాలాబాగా తీశారన్నారు.. అల్లుశిరీష్, అనూ ఇమ్మాన్యుయేల్ సునీల్, వెన్నెల కిశోర్ ఈనలుగురు చాలా అద్భుతంగా నటించారన్నారు. చిత్ర దర్శకుడు రాకేష్ శశి మాట్లాడుతూ,ఈ అవకాశం ఇచ్చిన అల్లు అరవింద్‌గారికి ధన్యవాదాలు అని అన్నారు. ప్రస్తుతం యూత్ ఆలోచనలు ఎలా ఉంటున్నాయి. అన్న పాయింట్‌ను బేస్ చేసుకుని ఈసినిమాను తీయటం జరిగిందన్నారు. యువతకు ఈ పాయిట్ కనెక్ట్ అయ్యేలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీరో అల్లు శిరీష్, చిత్ర హీరోయిన్ అనూ ఇమ్మాన్యుయేల్, సంగీత దర్శకుడు అనూప్‌రూబెన్స్, చిత్ర సంగీత దర్శకుడు అచ్చు రాజమణి మాట్లాడారు.

# జ మ్యూజిక్ సిట్టింగ్స్‌లో.. 'ఎంగేజ్మెంట్'



విజువల్ ఎఫెక్ట్స్ , స్క్రిప్టు రైటింగ్‌లో విశేషమైన అనుభవం కలిగిన రాజు బొనగాని స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న న్యూ ఏజ్ లవ్‌స్టోరీ ఎంగేజ్మెంట్.. బొనగాని ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై హీరోహీరోయిన్లుగా కొత్తవారిని పరిచయం చేస్తూ తెలుగు, తమిళ,కన్నడ, హిందీ భాషల్లో తెరకెక్కనున్న ఈచిత్రం స్క్రిప్టు పనులు ముగించుకుని .ప్రీప్రొడక్షన్ వర్క్స్‌తోపాటు దిలీప్ బండారి సంగీత సారధ్యంలో మ్యూజిక్ సిట్టింగ్స్ జరుపుకుంటోంది.. డిసెంబర్‌లో సెట్స్‌కు వెళ్లనున్న ఈచిత్రానికి మన్నం వెంకట్ ఛాయా గ్రహణం అందిస్తున్నారు.. దర్శక, నిర్మాత రాజు బొనగాని మాట్లాడుతూ, పెళ్లిచూపులతో మొదలై.. ఎంగేజ్మెంట్ తో శుభం కార్డు పడే ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ ఎంటర్‌టైనర్ అన్నారు.. యూనివర్సల్ అప్పీల్ కలిగిన సబ్జెక్టు కాబట్టి తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో తెరకెక్కిస్తున్నామని తెలిపారు.. స్క్రిప్టు వర్క్ పూర్తిచేయటం జరిగిందని, కొత్తవారి కోసం ఆడిషన్స్ చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్‌లో సెట్స్‌కు వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు.

# సస్పెన్స్ డ్రామా.థ్రిల్లర్..హలో మీరా.



కథలో కొత్తదనం ఉంటే ఆ సినిమాను అందల మెక్కిస్తున్నారు.. అదేబాటలో ఓ ప్రయోగాత్మక చిత్రం హలో మీరా రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబతోంది.. దర్శకుడు కాకర్ల శ్రీని వాసు ప్రముఖ దర్శకులు బాపు గారితో పలు సినిమాలకు సహదర్శ కుడిగా పనిచేశారు. ఆసక్తికరమైన కథ, కథనంతో ప్రేక్షకులను థ్రిల్ చేసేలా సింగర్ క్యారెక్టర్‌లో ఓ వైవిధ్యమైన కథను రెడీ చేసిన డైరెక్టర్ కాకర్ల శ్రీనివాసు, ఈసినిమాను హలో మీరా.. అనే క్యాచీ టైటిల్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. విజయవాడ నుంచి హైదరా బాద్ ప్రయాణం ..ఆ ఒక్క రోజులో చోటుచేసుకునే పరిణామాలను ఎంతో ఆసక్తికరంగా ఈసినిమాలో చూపించబోతున్నారు. సింగల్ క్యారెక్టర్ తో డిఫరెంట్ ఎమోషన్స్ చూపిస్తూ ప్రేక్షకులను థ్రిల్ చేయటం అనే ఛాలెంజింగ్ సబ్జెక్టుతో ఈ హలో మీరా సినిమానునిర్మిస్తున్నారు. ప్రస్తు తం ఈచిత్రంపోస్ట్‌ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. అతి త్వరలో ఈ డిఫరెంట్ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. లూమియర్ సినిమా బ్యానర్‌పై జీవన్ కాకర్ల సమర్పణలో ఈ హలో మీరా అనే ప్రయోగాత్మక చిత్రాన్ని నిర్మిస్తు న్నారు.. మీరాగా గార్గేయ యల్లా ప్రగడ నటించారు. డాక్టర్ లక్ష్మణరావు దిక్కల, వరప్రసాద రావు దుంపల, పద్మ కాకర్ల నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఎస్.చిన్న సంగీతం అందిస్తున్నారు. సస్పెన్స్ డ్రామాథ్రిల్లర్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.


# బొమ్మ బ్లాక్‌బస్టర్... ట్రైలర్

విజయీభవ ఆర్ట్స్ పతాకంపై నందు విజయ్‌కృష్ణ హీరోగా, యాంకర్‌గా రెండు తెలుగు రాష్ట్రాల్లో స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న రష్మిగౌతమ్ హీరోయిన్‌గా రాజ్ విరాజ్‌ను దర్శకుడిగా పరిచయంచేస్తూ వస్తున్న చిత్రం బొమ్మ బ్లాక్‌బస్టర్.. ప్రవీణ్ పగడాల , బోసుబాబు నిడుమోలు, ఆనంద్‌రెడ్డి మద్ది, మనోహర్‌రెడ్డి యెడ నిర్మిస్తున్నారు.. ఇప్పటి వరకు విడుదలైన ఈసినిమా పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకని విడుదలకు



సిద్ధమైన సందర్భంగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశ్వారు.. ప్రముఖ దర్శకుడు మారుతి, డిజె టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరంయూనిట్ మీడియాతో మాట్లాడింది.. ముఖ్యఅతిథి మారుతి మాట్లాడుతూ, ఈసినిమా చూశానని చాలా బాగుందన్నారు. ప్రేక్షకులు మాత్రం కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారన్నారు. దీంతో విరాట్‌ను పిలిచి నెక్ట్స్ మా బ్యానర్‌లో చేయమని చెప్పానని అన్నారు. ట్రైలర్‌కు ఏమాత్రం తగ్గకుండా సినిమా ప్రామిసింగ్‌గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత ఎస్‌కెఎన్, హీరో సిద్ధు జొన్నలగడ్డ, చిత్ర నిర్మాతలు, హీరో నందు, హీరోయిన్ రష్మిక గౌతమ్, చిత్ర దర్శకుడు రాజ్ కిరీటి, సంగీత దర్శకుడు ప్రశాంత్ ఆర్.విహారి తదితరులు మాట్లాడారు.

# 'నిన్నే చూస్తు' అందరికీ నచ్చుతుంది: సుమన్



వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో శ్రీకాంత్ గుర్రం, బుజ్జి (హేమలతారెడ్డి) హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం నిన్నే చూస్తు.. కే.గోవర్ధనరావు దర్శకత్వం వహిస్తున్నారు. పోతిరెడ్డి హేమలతారెడ్డి నిర్మించారు.. రమణ్ రాథోడ్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన పాటలు ఆకట్టుకున్నాయి.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 27న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. సీనియర్ నటులు సుమన్, ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడుబసిరెడ్డి, నిర్మాత రామ సత్యనారాయణ తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. సుమన్ మాట్లా డుతూ, మంచి అవుట్‌పుట్ వచ్చేలా ఈచిత్రాన్ని మేకర్స్ నిర్మించారని, ఈచిత్రం అందరినీ నచ్చుతుం దన్నారు. ఈచిత్రం పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర హీరోయిన్, నిర్మాత హేమలతరెడ్డి మాట్లాడుతూ, మా సినిమాను సపోర్ట్‌చేయటానికి వచ్చిన పెద్దలందరికీ థాంక్స్ అన్నారు. కుటుంబంలో ఎన్ని సమస్యలున్నా ప్రేమ ఎపుడూ ఓడిపోకూడదు అనే అలోచనతో పెద్దలకు ప్రేమికులకు అర్ధమయే రీతిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు.

# కేడీ-ది డెవిల్ టైటిల్ టీజర్ లాంచ్

ప్రస్తుతం దేశంలో కన్నడ ఇండస్ట్రీ, కన్నడ సినిమాలకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. కేజీఎఫ్, చార్లీ 777, విక్రాంత్ రోణ, కాంతారా సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ దేశం మొత్తాన్ని ఆశ్చర్య పరుస్తోంది. దాదాపు ఈ ఐదు చిత్రా లతో 1851 కోట్లు కలెక్షన్లు సాధించి దేశంలోనే నెంబర్ వన్ ఇండస్ట్రీగా కన్నడ పరిశ్రమ నిలిచింది. కేవీఎన్ ప్రొడక్షన్ సంస్థ ప్రస్తుతం బ్యాక్‌టు బ్యాక్ హిట్లతో ఆడియెన్స్‌ను మెప్పి స్తోంది. ప్రస్తుతం నాలుగో సినిమాకు సంబంధించిన ఈ వెంట్‌ను బెంగ ళూరు లో ఘనంగా నిర్వహించింది. దేశంలో తొలిసారిగా ఇలా ఓ సినిమా ఈవెంట్‌ను నిర్వహించారు.. టాలీవుడ్, శాండల్‌వుడ్ కు చెందిన సినీ ప్రముఖులు హాజరైన ఈ ఈవెంట్‌ను




బెంగళూరులోని ఓరియన్ మాల్‌లో నిర్వహించారు. బాలీవుడ్‌స్టార్ హీరో సంజయ్ దత్, కన్నడ స్టార్ హీరో ధృవ్ సర్జా, డైరెక్టర్ షో మ్యాన్ ప్రేమ్స్, నిర్మాత కేవీఎస్ , బిజినెస్ హెడ్ సుప్రిత్, కన్నడ నటి రక్షిత, మ్యూజిక్ డైరెక్టర్ అరుజన్ జన్యా తదతరులు పాల్గొన్నారు. కన్నడ, హిందీ, తెలుగు, తమళ, మలయాళ సూపర్‌స్టార్‌ల వాయిస్ ఓవర్లతో ఈ టైటిల్ టీజర్ ఉండటం విశేషం.. కన్నడలో డైరెక్టర్ ప్రేమ్, హిందీలో సంజయ్ దత్, తమిళంలో విజయ్ సేతుపతి, మలయాళంలో మోహన్‌లాల్ వాయిస్‌ఓవర్ అందించారు. టైటిల్ టీజర్ చూస్తుంటే మరోసారి కన్నడ నుంచి మంచి పాన్‌ఇండియా మూవీ గా రాబోతున్నట్టు అన్పిస్తోంది. విజువల్స్, మ్యూజిక్ అన్నీ కూడ ఎంతో అద్భుతంగా ఉన్నాయి.. డైరెక్టర్ ప్రేమ్ మాట్లాడుతూ, ఎక్కడైతే మంచి ఉంటుందో .అక్కడే చెడు ఉంటుంది..ఉదాహరణకు రాముడు ఉన్నచోటే రావణుడు ఉన్నా డు. ఇదే ఈసినిమా లైన్ అన్నారు. ఈసినిమా ఏమీ పూర్తిగా యాక్షన్ చిత్రం కాదని, ఇందులో రొమాంటిక్ లైన్‌తోపాటు, సందేశం కూడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో హీో ధృవ్ సర్జా , సంజయ్ దత్, నటి దర్శకుడు ప్రేమ్ భార్య రక్షిత, కేవీఎస్ ప్రొడక్షన్ బిజినెస్ హెడ్ సుప్రీత్ మాట్లాడారు. తెలుగులో ఈచిత్రాన్ని వారాహి చలన చిత్రం బ్యానర్‌పై సాయి కొర్రపాటి రిలీజ్ చేస్తున్నారు.. కేడీ టైటిల్ టీజర్‌లో మరో కొత్త ప్రపంచాన్ని చూపించారు.. యాక్షన్ ప్రిన్స్ ధృవ్ సర్జా ను క్రూరుడైన కాళీ పాత్రలో చూపించారు.. ఈపాత్రకు సంబం ధించిన లుక్‌ను కూడ చూపించారు. టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.

# గ్లామరే ముఖ్యం



ఉత్తరాది ముద్దుగుమ్మ నిధి అగర్వాల్...

ఇస్మార్ట్‌శంకర్ మూవీతో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ భామ జయం రవి, శింబు వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి పేరు తెచ్చుకుంది.. తమిళంలో ఎక్కడ అభిమానులను సంపాదించుకుంది.. కాగా తాజా ఇంటర్వ్యూలో ఆమె కెరీర్‌పై స్పందించారు.. కేవలం టాలెంట్ ఉంటేనే చాన్సులు వస్తాయంటే ఒప్పుకోనని తెలిపింది.. గ్లామర్ మాత్రమే ఇక్కడ ప్రధానమని, స్కిన్‌షో చేస్తేనే ఇక్కడ అవకాశాలు వస్తాయని పేర్కొంది.. తనలాంటి వారు రెమ్యూనరేషన్ విషయంలో పెద్దగా డిమాండ్ చేయరని, అందుకే పెద్ద సినిమాల్లో కూడ ఆఫర్లు వస్తున్నాయని పేర్కొన్నారరు. సినిమాలో 20 శాతం మాత్రమే నటనకు, 80శాతం అందానికి ప్రాధాన్యత ఉంటుందని అమ్మడు చెప్పింది.



# భూమిలో కలిసిపోయే పూలను..

ఇంట్లో శుభకార్యం అంటే వేదికని ఎంత అట్టహాసంగా అలంకరించాలా అని ఆలోచిస్తాం. ఇక ఆ తర్వాత ఎదురయ్యేయ వ్యర్థాల గురించి మనం పట్టించుకోం. కానీ అవి పర్యావరణానికి ఎంతో హాని చేస్తాయి. మూగజీవాల ఉసురు తీసుకుంటాయి. ఆ సమస్య రాకుండా భూమిలో కలిసిపోయే పూలను తయారుచేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు మేరీడిసౌజా..

ఐదేళ్ల క్రితం.. ఓ సారి రోడ్డు పక్కన ఒక ఆవు బాధతో విలవిల్లాడుతోంది. ఏంటా అని ఆరాతీస్తే.. రోడ్డు పక్కన పారేసిన పూల దండల్ని ఆ ఆవు తినడం వల్ల అందులోని ఇనుప వైర్లు దాని గొంతులో చిక్కుకున్నాయని చెప్పారు. మనం అలా పారేయకుండా ఉంటే పాపం.. ఆ ఆవుకి ఈ బాధ ఉండేది కాదు కదా' అని అంటారు కర్ణాటకలోని శివమొగ్గలో ఉంటున్న 58 ఏళ్ల మేరీ డిసౌజా. ఆ ప్రాంతంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 29 ఏళ్లుగా క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్నారామె. పిల్లలకు రకరకాల బొమ్మల తయారీ నేర్పే ఆమెకి వ్యర్థాలు మిగల్చని అలంకరణ పూలని తయారుచేస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. ఇందుకోసం ఆమె మిగిలిపోయిన వస్త్రాలు, కాగితాలని వాడి అకంకరణ పూలని తయారుచేయాలని అనుకున్నారు. ఇవి భూమిలోనూ వేగంగా కలిసిపోతాయి. మళ్లీమళ్లీ వాడుకోవచ్చు అంటారామె. అనడమే కాదు అందమైన పూలని తయారుచేసి వాటిని ఉచితంగా అందరికీ అందిస్తున్నారు కూడా. చుట్టుపక్కల టైలర్ల నుంచి సేకరించిన వస్త్రాల రద్దు, ప్రింటింగ్ ప్రెస్‌ల నుంచి తీసుకున్న వృథా కాగితమే తాను తయారుచేసే ఉత్పత్తులకు ముడిసరకంటుంది మేరీ. 'పర్యావరణ పరిరక్షణ చేస్తూ, రీయూజబుల్ మెటీరియల్‌తో తయారుచేసే పూలను అలంకరణకు భాగం చేయడం కోసం చాలా ప్రయోగాలు చేశా. ఇందుకు మా అబ్బాయి వివాహ వేడుకే వేదిక అయ్యింది. వివాహ వేదికని పాత చీరలు, వృథా వస్త్రంతో అందంగా అలంకరించా. బంధువులు, ఆహ్వానితులందరూ బాగున్నాయంటూ ప్రశంసించారు. అలా చుట్టుపక్కలవారికి వీటి గురించి తెలిసి వారి కార్యక్రమాలకూ అడగడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో వేదికల అలంకరణ చేయడానికి అడిగి మరీ అనుమతి తీసుకొని ఈ ఉత్పత్తులని ఉచితంగా అందిస్తున్నా. గతంలో ఏదైనా ఒక వేడుక లేదా కార్యక్రమం జరిగిన తర్వాత ఆ సమీపంలో అలంకరణకు సంబంధించిన వ్యర్థాలన్నీ పడేసేవారు. ఇప్పుడు ఇక్కడ ఆ వ్యర్థాలు తగ్గాయి' అని చెబుతున్న మేరీ ఈ కళను అందరికీ నేర్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అక్కడ విద్యార్థులకు ఉచితంగా శిక్షణనిస్తోంది. ❑

# ధన త్రయోదశి విశిష్టత



ధన త్రయోదశి రోజున బంగారం, వెండి లేదా విలువైన వస్తువులను కొనుగోలు చేయాలనే విషయంలో మనలో చాలా మందికి తెలుసు ఎందుకంటే ధన్వంతరికి, కుభేరుడికి ఈ రోజు చాలా ఇష్టమైన రోజు, అందుకే వీరిద్దరికీ ధంతేరాస్ రోజున ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పవిత్రమైన రోజున బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులు కొనుగోలు చేయడం వల్ల తమ సంపద పెరుగుతుందని, లక్ష్మీదేవి తమ ఇంట్లో నివాసం ఉంటుందని చాలా మంది నమ్ముతారు. ఇదిలా ఉండగా.. ఇప్పటితరం వారిలో చాలా మందికి ధన్వంతరి గురించి తెలియదు. ఈ సందర్భంగా ధన్వంతరి ఎవరు? తనను ధన త్రయోదశి రోజునే ఎందుకు ఆరాధించాలి. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్నప్పుడు త్రయోదశి రోజున విష్ణువు ధన్వంతరి అవతారంలో అమృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టిరోజుగా భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందర్భంగా తనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈశాన్య దిశలో ధన్వంతరి విగ్రహం ఉంచి ప్రార్థిస్తే దీర్ఘాయువు లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. ధన త్రయోదశి రోజున ఈ ఆలయాలను దర్శించుకుంటే మీ ఆరోగ్యం, ఆదాయమూ రెండింతలు పెరుగుతాయట. సాగర మథనానికి సంబంధించిన ప్రస్తావతనలు భాగవత పురాణం, మహాభారతం, విష్ణుపురాణం, అగ్ని పురాణాల వంటి ప్రాచీన గ్రంథాల్లో సంబంధించిన కథలు మనకు కనిపిస్తాయి. మరో కథనం ప్రకారం, కాశీకి చెందిన ధన్వ అనే రాజు నిత్యం దేవతలను ఆరాధించేవాడు. అందుకు తనకు ధన్వంతరి అనే పుత్రుడు పుడతాడని వరం ఇచ్చారని బ్రహ్మ పురాణంలో ప్రస్తావించబడింది. సాగర మథనంలో కనిపించిన ధన్వంతరి రెండో జన్మగా చెబుతారు. ధన్వంతరిని విష్ణువు అవతారంగా భావిస్తారు. ధన్వంతరి ఆలయం గుజరాత్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో మాత్రమే ఉంది. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని జర్మనీ, అమెరికా, రష్యా, బ్రిటన్ వంటి దేశాల్లో కూడా ధన్వంతరికి ప్రత్యేక పూజలు. చేస్తారు. ఈ ధన త్రయోదశి రోజు కలిగినంతలోనే భక్తి శ్రద్ధలతో ఇంట్లో ఉన్న నగలను అమ్మవారికి అలంకరించి సాయంకాలం గుమ్మానికి ముగ్గువేసి అలంకరించుకుని దీపారాధన చేయడమే ఈ పండగ ప్రత్యేకత. ముత్తైదువలకు తన ఐదోతనం బలపడి కుటుంబానికి మేలు జరుగుతుంది. నేటి నుంచి కార్తీక పౌర్ణమి దాటే మరకు సాయం సమయంలో ప్రతీ రోజు గుమ్మం దగ్గర దీపారాధన చేయాలి. సాంప్రదాయాన్ని అనుసరించిన వారికి మేలు జరుగుతుంది. ❑





# పర్యావరణ హితంగా ..

దీపావళికి కేవలం పర్యావరణానికి హాని చేయని ఉత్పత్తులచే ఉపయోగించాలని ప్రజలంతా నియమం పెట్టుకోవాల్సి అవసరం ఉంది. తక్కువ కాలుష్యంతో దీపాల పండుగను పర్యావరణ అనుకూల మైనరోజుగా మార్చడానికి కొన్ని మార్గాలు...



**నూనె దీపాలు, ఎల్ఇడి లైట్లు వాడాలి :** పండుగ రోజు దీపాలంకరణకు పర్యావరణ సహిత ఉత్పత్తులనే వాడండి. మట్టి ప్రమిదల్లో నూనె పోసీ దీపాలను వెలిగించండి. అవసరమైతే మట్టితో ప్రమిదలను తయారు చేయమని పిల్లలను ప్రోత్సహించండి. వారి సృజనాత్మకతకు పదును పెట్టండి. ఇలా చేయడం వల్ల ఇంటిల్లిపాదీ పండుగ పనుల్లో భాగమైన అనుభూతి కలుగుతుంది. అవసరమైతే నూనెకు సువాసనలు వెదజల్లే ఫ్లేవర్లను కలపండి. అలంకరణకు ఎల్ఇడి లైట్లు వాడటం మంచిది. వీటిని మళ్లీ ఇతర సందర్భాల్లో వాడుకోవచ్చు. ఇతర లైట్లతో పోలిస్తే ఇవి తక్కువ వద్యుత్‌ను వినియోగిస్తాయి. వీటన్నింటి వల్ల కాలుష్యం తీవ్రత తగ్గుతుంది.


**ఇలాంటి ముగ్గులు వేయండి...** రంగురంగుల ముగ్గులు, డిజైన్లు లేకుంటే దీపావళి అసంపూర్తిగానే ఉంటుంది. ఈ అలంకరణల కోసం కృత్రిమ, హానికరమైన రంగులను ఉపయోగించకూడదు

**సేంద్రీయ బహుమతులు ..** దీపావళి సందర్భంగా స్నేహితులు, కుటుంబ సభ్యులకు సేంద్రీయ పదార్థాలతో చేసిన బహుమతులు ఇవ్వండి. స్థానికంగా తయారుచేసి కుకీలు, చేతి వృత్తుల వారు తయారు చేసే వస్తువులు.. వంటివి బహుమతులుగా ఇవ్వవచ్చు.

**ఇంట్లోనే స్వీట్లు ...** దీపావళి అంటేనే తీపి ఉత్పత్తులు పండుగ అని చెబుతారు. పండుగ రోజు ప్రజలంతా స్వీట్లను పంచుకుంటారు. పండుగ కోసం బయటి నుంచి స్వీట్లు కొనడానికి బదులుగా ఇంట్లోనే సొంతంగా తయారు చేసుకోవడం మంచిది. కృత్రిమ రంగులు, అనవసర ఫ్లేవర్లు లేకుండా రుచిని పెంచే వివిధ రకాల తీపి పదార్థాలను ఇంట్లోనే సిద్ధం చేసుకొని, అనారోగ్యాలకు దూరంగా ఉండండి.

**పర్యావరణ అనుకూల అలంకరణలు ..** సహజంగా లభించే అందమైన పూలు, మొక్కలు, బంకమట్టి వస్తువులు, వెదురుతో తయారు చేసి అలంకరణ ఉత్పత్తులు.. వంటి వాటితో ఇంటిని అలంకరించండి. ప్లాస్టిక్, పర్యావరణానికి హాని చేసే ఇతర ఉత్పత్తులకు దూరంగా ఉండండి. పాత చీరలు, దుప్పట్లతో రంగురంగుల వాల్ డ్రాప్స్, కర్టెన్లను తయారు చేయవచ్చు. లాంతర్లు, ఇతర డిజైన్ల కోసం రంగులు వేసిన వార్తాపత్రికలు, కలర్ పేపర్లను ఉపయోగించండి. మీ ఇంటిని అలంకరించడానికి పునర్వినియోగానికి పనికొచ్చే వస్తువులను ఎంచుకోండి. ఈ చర్యలను పాటించడం వల్ల కాలుష్యాన్ని తగ్గించేందుకు, పర్యావరణ పరిరక్షనకు మీ వంతు కృషి చేయవచ్చు. ❑





# వన్నెలద్దుకున్న దీపం !

గోరంత దీపమే అయినా ఇంటిని, మనసుని వెలుగుతో నింపేస్తుంది కదా! మరి అలాంటి దీపం సాదాసీదాగా ఉంటే ఏం బాగుంటుంది? మీ సృజనాత్మకతను రంగరించి, దానికి కాసిన్ని వన్నెలద్దండి. అంత సమయం లేదనుకుంటే మార్కెట్లో ఉన్న ఈ వన్నెల దీపాలని ఓ సారి చూడండి. సృజనాత్మకత ఉట్టి పడుతున్న వీటిని తెచ్చి ఇంటి అందాన్ని దీదీప్యమానం చేయండి.




















# ప్రభువు కోసమే పనిచేయాలి..

'యోసేపు వారిని చూచి-భావములు చెప్పుట దేవుని అధీనమే గదా' (ఆది 40:8), 'యోసేపు-అది నావలన కాదు, దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తరమిచ్చునని ఫరోతో చెప్పెను' (ఆది 41:16), 'ఇతర మనుష్యులకందరికంటె నాకు విశేష జ్ఞానముండుటవలన ఈ మర్మము నాకు బయలుపరచబడలేదు' (దాని 2:30). యోసేపుకు, దానియేలుకు దేవుడి మర్మాలను, కలల భావాలను తెలిపే జ్ఞానాన్ని, వరాన్ని దేవుడు అనుగ్రహించాడు. కానీ దీనివల్ల వీరిద్దరు అతిశయించలేదు, గర్వించనూ లేదు. తమకున్న జ్ఞానాన్నిబట్టి, వరాన్ని బట్టి ప్రజల్ని తక్కువగా చూడలేదు. దేవుడి మహిమను దొంగలించనూలేదు. ఆ వరాన్ని బట్టి దేవుడిని మరింతగా ఘనపరిచారు. దేవుడికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచారు. అందుకే వీరిద్దరిని దేవుడు అమితంగా హెచ్చించాడు. అవును దేవుడు ప్రతివారికీ కొన్ని ప్రత్యేకతలు, బహుమానాలను ఇస్తాడు. కొందరికి వాక్యాన్ని చక్కగా బోధించేవరం, స్వస్థపరిచేవరం, దర్శనాలు కలగడం, ఇతరులకు చక్కగా సువార్తను బోధించడం, మందిరంలో దేవుడి పనిని చక్కగా చేసేవారు, సంగీతవాయిద్యాలను వాయించేవారు, చక్కగా పాటలు పాడేవారు ఇలాంటి వరాలను ప్రభువు కృపను బట్టి పొందివుంటారు. ఏవైనా అవన్నీ దేవుడి మహిమకోసమే వినియోగించాలి. మనమందరం దేవుడి శరీరంలో భాగస్తులమే. ఆయన ఆధిపత్యం కింద ఆయన మహిమ కోసమే పనిచేయాలి. అప్పుడే దేవుడికి ఘనత మనకు దీవెన, సంఘాలకు క్షేమకరంగా ఉంటుంది.



చాలామంది ఆరంభంలో ఎంతో దీనత్వంతో దేవుడి పరచర్యను చేస్తారు. కాస్త పేరు, ఘనత వచ్చేసరికి ఇదంతా తమ వల్లే కలిగిందని, ఉప్పొంగిపోతూ దేవుడికి ఇవ్వాల్సిన ఘనత విషయంలో బలహీనులైపోతున్నారు. దేవుడు ఇచ్చిన తలాంతులను దేవుడి మహిమకోసమే వినియోగించాలి. అది మనకెంతో క్షేమకరం కూడా..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# పిల్లలతో కబుర్లు చెబుతున్నారా ?

ఒకప్పుడు పిల్లలకి తినిపించాలన్నా, నిద్ర పుచ్చాలన్నా, అలక తీర్చాలన్నా అమ్మలు బయటకు తీసే అస్త్రమిదే. ఇంకా.. అమ్మమ్మ, తాతయ్యలుంటే వాళ్లతో బోలెడు కబుర్లు చెప్పేస్తుంటారు. ఇవన్నీ ఒకప్పటివని తీసి పారేయకండి. వాళ్ల మానసిక పరిణతిపై ప్రభావం చూపే గొప్ప మార్గాలంటున్నారు నిపుణులు.

చిన్నారుల్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే వాళ్లకి ఊహ తెలిసిన ప్పటి నుంచి చక్కటి నీతి కథలు చెబుతుండాలి. అవి ఆలోచింప జేయడంతోపాటు ఆచరించాలన్న ప్రేరణనూ కలిగిస్తాయి. ◗ స్కూల్లో ఎవరు నీ స్నేహితులు? ఏ టీచర్ అంటే ఇష్టం? ఎందుకిష్టం? ఫలానా కథ/సినిమా ఎందుకు నచ్చింది - ఇలా సిసింద్రీల ఆసక్లుఉ, అభిరుచులు గురించిన ప్రశ్నలు అడగాలి.



ఇది వాళ్లలో ఉత్సాహాన్ని నింపడంతోపాటు లోతుగా ఆలోచించే తీరును అలవాటు చేస్తుంది.

◗ కొత్త విషయాలను విన్నప్పుడు చిన్ని బుర్రల్లో సందేహాలు సహజమే! అలాంటప్పుడు విసుక్కోకుండా జవాబులు చెప్పండి. అప్పుడే వాళ్ల ఊహాశక్తి విస్తృతమవుతుంది. ప్రశ్నించే తీరూ అలవాటవుతుంది. పిల్లలకు ఊహాశక్తి ఎక్కువ. వాళ్లు చంద్రమండలంలో స్కిప్పింగ్ ఆడగలరు. పాతాళంలో హెలికాప్టర్ నడపగలరు. మీతో పంచుకుంటుంటే వినండి. చిన్నచూపు చూడకండి. దేన్నైనా పంచుకునే మనస్తత్వం అలవాటయ్యేది ఇక్కడే. ◗ పిల్లల ముందు బంధుమిత్రులను విమర్శించడం, చులకన చేయడం వద్దు. వాళ్లూ అదే తీరు అలవాటు చేసుకుంటారు. చిన్న చిన్న సమస్యలు చెప్పి.. అయితే ఏం చేస్తావని అడగండి. వాళ్ల మేధస్సు, ఆలోచనా పరిధి పెరుగుతాయి. ❑

# తేనె మిఠాయి



**కావలసిన పదార్థాలు:** బియ్యం- కప్పు, మినపప్పు-పావుకప్పు బేకింగ్‌సోడా- పావుటీస్పూను, ఆరెంజ్ రెడ ఫుడ్‌కలర్- పావు టీస్పూను, పంచదార- పావుటీస్పూను, నూనె-వేయించడానికి సరిపడా,పంచదార లేదా కొబ్బరితురుము- పావుకప్పు

**తయారుచేసే విధానం:** బియ్యం, పప్పు కడిగి మూడునాలుగు గంటల నానబెట్టాలి. నీళ్లు వంపేసి మరీ మెత్తగా కాకుండా రుబ్బాలి. అందులోనే బేకింగ్ సోడా, ఫుడ్ కలర్ వేసి కలపాలి. ఓ గిన్నెలో పంచదార వేసి, నీళ్లు పోసి మరిగిం చాలి. సిమ్‌లో పదిమినిషాలు ఉంచి, నిమ్మరసం కలిపి దించాలి. మరో స్టవ్‌మీద బాణలి పెట్టి నూనెపోసి వరిగాక పిండి ముద్దని చిన్న ఉండల్లా చేసి బూరెల మాదిరిగానే వేయించి తీసి పాకంలో వేసి పది నిమిషాలు ఉంచి పంచదార లేదా కొబ్బరితురుమలో దొర్లించి తీయాలి. ❑

**చెలి చిట్కా**

పాలతొరక దళసరిగా కట్టాలనుకుంటే.. చిల్లుల పళ్లెం పాలగిన్నెపై వేస్తే.. సరిపోతుంది. తోడు పెట్టడానికీ బాగుంటుంది. ❑

# పాక్‌తో పోరుకు టీమిండియా రెడీ

## ఆ నలుగురే జట్టులో కీలకం



**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో ఏజట్టు ఆడనట్లుగా సిరీస్‌లతో టీమిండియా బిజీగా గడిపింది. తుదిజట్టుపై పట్టుసాధించేందుకు అనేక మంది ప్లేయర్లను కూడా టీమిండియా ఆడించింది. చివరికి టి20 ప్రపంచకప్‌జట్టుపై ఒక అంచనాకు వచ్చింది. ఆస్ట్రేలియాలో జరిగే టి20 ప్రపంచకప్ కోసం ద్రావిడ్ పర్యవేక్షణలోని టీమిండియా ఈ ఏడాది తొలినాళ్లనుంచే సిద్ధం అవుతోంది. రవీంద్ర జడేజా, బుమ్రాలు గాయాలతో మెగా టోర్నీకి దూరంకావడం కొంత ఇబ్బందిపెట్టినా రిజర్వు బెంచ్ బలంగా ఉండటంతో ఆసమస్య పెద్దదికాకుండా నియంత్రించింది. జడేజాస్థానంలో అక్షర్ పటేల్ జట్టులోకి రాగా బుమ్రా స్థానంలో మహ్మద్ షమీ టి20 ప్రపంచకప్‌లోకి వచ్చాడు.

ఇక తన తొలిపోరును భారత్ ఆదివారం పాకిస్థాన్‌తో తలపడుతోంది. గత ఏడాది టి20లో పాక్‌చేతిలో ఓడిన భారత్‌ప్రతీకారంతో రగలిపోతోంది. అయితే టీమ్‌లో నలుగురు ప్లేయర్లు కీలకం కానున్నారు. మొదట సూర్యకుమార్‌యాదవ్ ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. మిడిల్ ఓవర్స్‌లో 200కిపైగాస్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్‌చేయడం సూర్య స్పెషాలిటీ. టి20 ప్రపంచకప్‌లో సూర్య కుమార్‌పాత్ర చాలా ఎక్కువ ఉంటుంది. సూర్య తర్వాత దినేశ్‌కార్తీక్ టి20 ప్రపంచకప్‌లో ముఖ్య పాత్రపోషించే అవకాశం ఉంది. ఫినిషర్‌రోల్‌తో పాటు వికెట్‌కీపర్‌గా కార్తీక్ తుదిజట్టులో ఆడటం ఖాయం చివరిలో తక్కువ బంతుల్లో కీలకమైన పరుగులను రాబట్టడంలో దినేశ్‌కార్తీక్ సక్సెస్ అవుతున్నాడు. ఆతడి అనుభవంకూడా జట్టుకు అక్కరకు వస్తోంది.

జడేజా గాయంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన అక్షర్‌పటేల్ ఆస్ట్రేలియాతోజరిగిన టి20 సిరీస్‌తో తనను తాను నిరూపించుకున్నాడు. ఆతడి బంతులను ఎదుర్కొనడం రైట్ హ్యాండర్స్‌కు సవాల్‌గా మారింది. టర్న్ విత్‌ఔట్ టర్న్‌తో బౌలింగ్ చేయడంలో అక్షర్‌దిట్ట. పవర్‌ప్లేతో పాటు డెత్ ఓవర్లలో కూడా బౌలింగ్‌చేయడం అక్షర్‌ప్రత్యేకత.

ఇక బుమ్రా లేకపోవడంతో జట్టులోకి వచ్చిన మహ్మదషమీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. టి20 ప్రపంచకప్‌కి భారత్ జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్ కీపర్‌గా ఉంటాడు. దినేశ్‌కార్తీక్ రెండో కీపర్‌గా ఉంటే హార్ధిక్ పాండ్య, రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్రచాహల్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్ కుమార్, హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్, మహ్మద్ షమీలు జట్టుసభ్యులుగా ఉంటారు. భారత కాలమానంప్రకారం మధ్యాహ్నం 1.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించి టీమిండియా బ్యాటింగ్ బలంగా ఉంటే పాకిస్థాన్ బౌలింగ్ భయపెట్టేదిగా ఉంది. గాయంతో ఆసియాకప్‌కు దూరం అయిన షాహీన్ అఫ్రిది కోలుకుని మళ్లీ జట్టులోకి వచ్చాడు. పాకిస్థాన్ పేస్ త్రయం షాహీన్ అఫ్రిది, నసీంషా, హారిస్ రవూఫ్‌లు టీమిండియా బ్యాటింగ్‌కు సవాల్‌గా మారతారని అంచనా. కొత్త బంతితో అఫ్రిది నసీంలు చెలరేగే అవకాశం ఉంది. మిడిల్ ఓవర్లతోపాటు డెత్ ఓవర్లలో రవూఫ్ కీలకం అవుతున్నాడు. వీరిని ఎదుర్కొంటే టీమిండియా భారీ స్కోరు నమోదు చేయడం ఖాయం.

# అఫ్ఘాన్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

## ఐదు వికెట్ల తేడాతో అఫ్ఘాన్ ఓటమి



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో భాగంగా పెర్త్‌లోజరిగిన సూపర్12 మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్‌గెలిచిన ఇంగ్లండ్ పీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘన్ ఆటగాళ్లు ఇంగ్లీష్ బౌలర్లను ఎదుర్కొ నడంలో ఇబ్బందిపడ్డారు. దీనితో 19.4 ఓవర్లలో 112పరుగులకు ఆఫ్ఘన్ ఆలౌట్ అయింది. ఓపెనర్లు హజ్రతుల్లా జజాయ్, రహ్మానుల్లా గుర్బాజ్ తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. హజ్రతుల్లా జజాయ్ ఏడు పరుగులుచేయగా ఆతడిని స్టోక్స్ ఔట్‌చేసాడు. పది పరుగులుచేసిన రహ్మానుల్లా గుర్బాజ్ మార్క్‌వుడ్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. తర్వాత వచ్చిన ఇబ్రహీం జద్రాన్, ఉస్మాన్‌ఘనీ జట్టును ఆదుకునే యత్నంచేసారు. 32 బంతుల్లో ఒకసిక్స్ మూడుఫోర్లతో 32పరుగులుచేసిన జద్రాన్ సామ్‌కరన్‌బౌలింగ్‌లో మొయిన్ ఆలికి క్యాచౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన నజీబుల్లా జద్రాన్ 13పరుగులకే వెనుదిరిగాడు. కెప్టెన్ మహ్మద్‌నబీ కేవలం మూడుపరుగులేచేసి నిరాశపరిచాడు. ఉస్మాన్‌ఘనీ, అజ్మతుల్లా ఒమర్జాయ్‌తోకలిసి ఇన్నింగ్స్ చక్కబెట్టే ప్రయత్నంచేసాడు. వేగంగా ఆడేక్రమంలో ఒమర్జాయ్ ఎనిమిద ఇపరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన రషీద్‌ఖాన్‌డక్‌ఔట్ అయ్యాడు. ముజీబ్ ఉర్ రెహమాన్‌కూడా డకౌట్ కావడంతో ఉస్మాన్‌ఘనీ మాత్రం కొనసాగాడు. 29 బంతుల్లో 30 పరుగులుచేసి సామ్‌కరన్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. తర్వాతవచ్చిన ఫారూకీ సామక్‌రన్‌కు బౌలింగ్‌లోనే క్యాచౌట్ అయ్యాడు. 113 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 18.1 ఓవర్లలో లక్ష్యం ఛేదించింది. ఓపెనర్లు జోస్ బట్లర్ 18 పరుగులుచేసి ఔట్ కాగా మరో ఓపెనర్ హెల్స్19 పరుగులకు పెవిలియన్‌చేరాడు. డేవిడ్‌మలాన్ 18 పరుగులుచేయగా బెన్‌స్టోక్స్ రెండు పరుగులకే పెవిలియన్‌చేరాడు. బ్రూక్‌కూడా రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. లివింగ్‌స్టోన్ మొయిన్ ఆలీతోకలిసి జట్టుకు విజయం అందించాడు.

# డెన్మార్క్ ఓపెన్‌లో ముగిసిన భారత్ పోరు



**ఓడెన్స్(డెన్మార్క్):** డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ పోరు ముగిసింది. పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో కామన్‌వెల్త్‌గేమ్స్ స్వర్ణపతక విజేత లక్ష్యసేన్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరవోకా చేతిలో 17:21, 12:21 తేడాతో వరుససెట్లతో ఓటమి పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో చిరాగ్ శెట్టి సాత్విక్ సాయిరాజ్ రాంకీరెడ్డిజోడీ డిఫెండింగ్ వరల్డ్ ఛాంపియన్స్ మలేషియాకు చెందినారోన్ చియా సోవేయ్‌ఇక్ చేతిలో 16:21, 19:21 తేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించారు.వీరి ఓటమితో ఈటోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. టోర్నీలో భారత షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, సైనా నెహ్వాల్‌ప్రిలిమినరీ దశలో ఓటమి పాలయ్యారు.



# ఆసీస్‌కు కివీస్ షాక్

## 89 పరుగుల తేడాతో ఆసీస్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాక్ షాక్ తగిలింది. సూపర్12 తొలిమ్యాచ్ ఓటమి షాక్ ఇచ్చింది. అన్నివిభాగాల్లో రాణించిన న్యూజిలాండ్ 89 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన కివీస్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేయగా లక్ష్యఛేదనలో ఆసీస్ 17.1 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. గ్లెన్ మాక్స్‌వెల్ 28 టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ప్యాట్ కమిన్స్ 21, ఆరోన్‌ఫించ్‌మూడు, మిచెల్‌మార్ష్ 13, టిమ్‌డేవిడ్ 11, డేవిడ్ వార్నర్ ఐదు, మార్కస్ స్టొయినిస్ ఏడు, మిచెల్‌స్టార్క్ నాలుగుపరుగులుచేసారు. కివీస్‌బౌలర్లలో టిమ్‌సౌథీ మూడు, మిచెల్‌సాంట్నర్ మూడు,ట్రెంట్ బౌల్ట్ రెండు, ఐష్ సోధి, లాకీ ఫెర్గుసన్‌లు చెరో వికెట్‌తీసారు. ఈ విజయంతో కివీస్‌గ్రూప్‌వన్‌లో రెండు పాయింట్లతోమంచి నెట్ రన్‌రేట్‌సాధించింది. ఈమ్యాచ్‌లో కివీస్ బౌలర్లు చెలరేగిపోయారు. ఓపెనర్ ఫిన్ అలెన్ 16 బంతుల్లో ఐదుఫోర్లు మూడు సిక్స్‌లతో 42 పరుగులుచేసాడు. అలెన్ ఔట్ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ విలియమ్సన్ 23తోకలిసి డేవిడ్‌కాన్వే 92 పరుగులుచేసారు. వీరిద్దరూ కలిసి 69 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అయితే విలియమ్సన్‌తోపాటు గ్లెన్‌ఫిలిప్స్ 12 ఔట్ కావడంతో పరుగులవేగం తగ్గిందని భావించినా ఆల్‌రౌండర్ నీషమ్ 26 పరుగులకే నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో రెండు సిక్స్‌లు దూకుడుగా బ్యాటింగ్‌చేసాడు. దీనితో జట్టుస్కోరు 200 మార్క్‌ను తాకింది. ఆసీస్‌బౌలర్లలో హేజిల్‌వుడ్‌రెండు, జంపా ఒక వికెట్‌తీసారు.

# టిమ్‌సౌథీ అరుదైన రికార్డు



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ అరుదైన రికార్డుసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా సౌథీ రికార్డుసాధించాడు. మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ వికెట్‌తీసి సౌథీ ఈ ఘనత నమోదుచేసాడు. ఇప్పటివరకూ 101 మ్యాచ్‌లు ఆడి 123 వికెట్లు తీసాడు. అంతకులముందు టి20ల్లో బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ పేరిట ఉంది. షకీబ్ ఇప్పటివరకూ 104 మ్యాచ్‌ల్లో 122 వికెట్లు తీసాడు. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన కివీస్ 201 పరుగులుచేసింది. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 201 పరుగులుచేసింది. ఓపెనర్ డేవిడ్‌కాన్వే 92 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఫిన్ అలెన్ 16 బంతుల్లో ఐదుఫోర్లు మూడుసిక్స్‌లుసాధించాడు. న్యూజిలాండ్‌నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేసింది. తర్వాత ఆసీస్‌పై టిమ్‌సౌథీ సాధించిన వికెట్లు ఆసీస్ బ్యాటర్లకు దడపుట్టించాయనడంలో సందేహంలేదు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.